తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఒంగోలు,

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-3-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 40 పేజీలు: 12 వెల: 6.50





13-3pg2exHMNWJQE.qxd:13-3pg2exHMNWJQE.qxd 01/01/01 10:00 AM Page 1





బుధవారం మారిషస్‌లోని పోర్ట్ లూయిస్‌లో నేషనల్ డే వేడుకల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

# పోలవరానికి భారీ సాయం

>> కోట్లు అడ్వాన్స్ నిధులే. అందులో 75 నిధులు ఖర్చుచేసి ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే మరో విడత అడ్వాన్స్ నిధులు ఇస్తామని ప్రకటించింది. ఇందుకు తగ్గట్టుగా రాష్ట్ర ప్రభుత్వం పోలవరం పనులు, పునరావాసం బిల్లులు చెల్లించి, ధ్రువీకరణ పత్రాలు సమర్పించడంతో రూ. 2,700 కోట్లు అడ్వాన్స్ ఇచ్చేందుకు ఫైలు ముందుకు కదిలింది. పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో ఈసారి రూ. 5 వేల 936 కోట్ల కేటాయించారు. అదే సమయంలో పోలవరం ప్రాజెక్టు అథారిటీకి మరో రూ.54 కోట్ల కేటాయింపులు చేశారు. పోలవరం సవరించిన అంచనాలు రూ. 30,436.95 కోట్లకు ఆమోదం తెలిపారు. పోలవరం బ్యాలన్స్ గ్రాంట్ రూ.12,157.53 కోట్ల ఒ్రదం తెలిపింది. వీటితో పాటు ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని నిధులను కేటాయించారు. పోలవరంలో డయాఫ్రం వాల్ నిర్మాణంలో సవాల్‌గా ఉన్న బంకమన్ను ప్రాంతంలో నిర్మాణానికి ఆఫ్రి కంపెనీ ప్రత్యేక డిజైన్‌ను సిద్ధం చేసింది. అందుకు అనుగుణంగా డయాఫ్రం వాల్ పనులను 2025 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని భావిస్తున్నారు. వాల్ నిర్మాణం సగం పూర్తయ్యాక ప్రధాన డ్యాం నిర్మాణమూ ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

మరోవైపు వరదల సమయంలో ఇబ్బందులు లేకుండా పనులు కొనసాగించేలా సిద్ధమవడం, దాదాపు 500 మీటర్ల మేర బంకమన్ను ఉన్న ప్రాంతంలో నిర్మాణం అనేవి డయాఫ్రం వాల్ నిర్మాణంలో ప్రధాన సవాళ్లు. వీటిని అధిగమిస్తే ఈ నిర్మాణం త్వరగా పూర్తయినట్లేనని ఇంజినీర్లు పేర్కొంటున్నారు. పోలవరం తాజా డిపిఆర్‌ను ఆమోదిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయాలని గడువు విధించింది. తప్పనిసరైతే మరో ఏడాది వెసులుబాటు ఇచ్చింది.

ఈ గడువులోపు పూర్తయితేనే కేంద్ర సాయం అందుతుందనేది ప్రధాన షరతు. మూడు సంవత్సరాల్లో పోలవరం ప్రధాన డ్యాం నిర్మాణం పూర్తి చేసి, రెండు కాలువల ద్వారా నీళ్లివ్వాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం.డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని మూడు షెడ్యూళ్లుగా విభజించుకున్నారు. రాత్రింబవళ్లు పని చేస్తూ 2026 మార్చి నాటికి పూర్తయ్యేలా దీనికి రూపకల్పన చేశారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేయాలనే పట్టుదలతో బృంద సభ్యులు ఉన్నారు.

ఇది సాధ్యం కావాలంటే క్లే కోర్‌లో నిర్మాణం కీలకం. ఇక్కడ కొన్ని బంకమట్టి పొరలు, ఇసుక పొరలు ఇక్కడ ఉండటంతో నిర్మాణం చాలా సంక్లిష్టం కానుంది. అందుకు మట్టి నమూనాలు తీసి ఆరు రకాలుగా పరీక్షలు నిర్వహించారు. ఫలితాలను అమెరికాలోని నిపుణులకు పంపారు.

పూర్తిగా వైబ్రో కాంపాక్షన్‌తో మట్టిలో సాంద్రత పెంచే పనులు చేయకుండానే ఆ రీచ్‌లో డయాఫ్రం వాల్ నిర్మించేందుకు ఒక ప్రత్యేక డిజైన్‌ను ఆఫ్రి సంస్థ సిద్ధం చేసింది. ఆ వివరాలను విదేశీ నిపుణులకు పంపారు. మొదట ఈ డిజైన్‌తో డయాఫ్రం వాల్ పూర్తి చేసి, ప్రధాన డ్యాం నిర్మాణంలోపు వైబ్రో కాంపాక్షన్ చేయవచ్చనేది ఒక ఆలోచన. దీన్ని విదేశీ నిపుణులు, కేంద్ర జలసంఘం ఆమోదిస్తే నిర్మాణం మరింత సులభమవుతుంది.

# పునఃప్రారంభానికి రానున్న ప్రధాని!

>> ఈనెల 12 నుంచి 15 లోపు పనులు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతి పునర్నిర్మాణంలో భాగంగా రుణం కోసం ప్రపంచబ్యాంకు, ఏడీబీ, హడ్కోలతో ఒప్పందం చేసుకుంది.

తద్వారా దశలవారీగా రూ.31,000ల కోట్లు రానున్నాయి. నిలిచిపోయిన పనులకు ఈ ఏడాది జనవరిలో సిఆర్‌డిఎ టెండర్ల ప్రక్రియ ప్రారంభించాయి. ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ వల్ల వీటి ఖరారు ఆలస్యమైంది. ఎన్నికల కోడ్ తొలిగిపోవడంతో టెండర్ల ప్రక్రియ వేగవంతం చేసింది. ఇందులో భాగంగా కాంట్రాక్టర్లను ఫిక్స్ చేశారు. భవనాల డిజైన్లలో మార్పులు ఉండవని తెలిసింది.

అమరావతిలో 90 పనులు చేయాలని నిర్ణయించింది. వీటిలో రూ.48,000ల కోట్లతో 73 పనులకు పరిపాలనా ఆమోదం తెలిపింది. వీటిలో రూ.40,000 కోట్ల విలువైన 62 పనులకు టెండర్లు పిలిచింది. ఫైనాన్షియల్ బిడ్ల పరిశీలన అనంతరం ఏజెన్సీలను ఫైనల్ చేశారు. వీటికి సోమవారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగే సిఆర్‌డిఎ అథారిటీ సమావేశంలో ఆమోదం తెలపనున్నారు. తర్వాత కాంట్రాక్టర్లతో ఒప్పందం చేసుకుంటారు. అమరావతికి వడ్డాణంలా భాసిల్లే ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఒఆర్‌ఆర్ వెళ్లే ఐదు జిల్లాల్లో భూసేకరణకు ప్రభుత్వం అధికారులను నియమించింది. 23 మండలాలు, 121 గ్రామాల మీదుగా 189.9 కిలోమీటర్ల మేర ఈ రింగ్‌రోడ్డు నిర్మాణం కానుంది.23 మండలాలు, 121 గ్రామాల మీదుగా: రాష్ట్రంలో మధ్య కోస్తా ప్రాంత సమగ్ర అభివృద్ధికి దోహదం చేసే అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం దిశగా కీలక ముందడుగు పడింది. ఒఆర్‌ఆర్ భూసేకరణ అధికారులుగా ఐదు జిల్లాలకు ఐదుగురు సంయుక్త కలెక్టర్లను ప్రభుత్వం నియమించింది. ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, గుంటూరు, ఏలూరు జిల్లాల్లోని 23 మండలాలు, 121 గ్రామాల మీదుగా అమరావతి ఒఆర్‌ఆర్ వెళుతోంది. దీని మొత్తం పొడవు 189.9 కిలోమీటర్లు ఉంటుంది. ప్రస్తుతం ఉన్న కోల్‌కతా చెన్నై జాతీయ రహదారి నుంచి ఒఆర్‌ఆర్‌కి దక్షిణం, తూర్పు దిశల మధ్యలో రెండు అనుసంధాన రహదారులను నిర్మించనున్నారు.

# చెవిరెడ్డికి పోలీసు నోటీసులు

>> రెడ్డి పోటీ చేశారు. అయితే ఎన్నికల సమయంలో యర్రగొండపాలెం నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని యర్రగొండపాలెంలో మూడు కేసులు, దోర్నాల, పెద్దారవీడులో ఒక్కొక్క కేసు నమోదైంది. ఐదు కేసులపై యర్రగొండపాలెం పోలీసులు బుధవారం ఒంగోలు వైఎస్సార్సీ కార్యాలయంలో చెవిరెడ్డికి నోటీసులుఇచ్చారు. పోలీసులు ఐదు కేసుల్లో యర్రగొండపాలెం ఆర్వో శ్రీలేఖను బెదిరించిన కేసు కూడా ఉంది. 2024 ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ అప్పట్లోనే చెవిరెడ్డిపై కేసులు నమోదు అయ్యాయి. అందులో యర్రగొండపాలెంలో నమోదైన మూడు కేసుల్లో ఆర్వో శ్రీలేఖను తమకు అనుకూలంగా పని చేయడం లేదంటూ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి బెదిరించిన కేసు కూడా ఉంది. దీంతో పాటు దోర్నాల, పెద్దారవీడులో కూడా ఎన్నికల నియమావళిని వైఎస్సార్సీ నేత ఉల్లంఘించి ఎన్నికల ప్రచారం నిర్వహించారని అప్పట్లోనే కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులకు సంబంధించి విచారణకు హాజరు కావాలని యర్రగొండపాలెం పోలీసులు చెవిరెడ్డికి నోటీసులు అందజేశారు.

**కేసులపై పోరాడుతూనే ఉంటా: మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి**

యర్రగొండపాలెం పోలీసులు ఇచ్చిన నోటీసులపై మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్పందించారు. ప్రభుత్వం కేసులు పెట్టి అణిచివేయాలని చూస్తోందని ఆయన ధ్వజమెత్తారు. జగన్ పక్షాన పోరాడితే తనపై 88 కేసులు పెట్టాని ఆరోపించారు. యర్రగొండపాలెంలో ఐదు కేసులు పెట్టి ఇప్పుడు నోటీసులు ఇచ్చారని అన్నారు. మా పార్టీ పోరాటాలు, ఉద్యమాలతో పుట్టిందని, 55 కేసులు పెట్టినా పోరాడుతూనే ఉంటానని చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వైఎస్సార్సీకి చెందిన పలువురు నేతలు కేసులు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. అయితే వారి జాబితాలోకి తాజాగా చెవిరెడ్డి చేరారు.

# తలసేమియా నిరోధానికి చర్యలు

>> ఖాళీలు వున్నాయన్నారు. ఈ తేడాలను సరిచేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 138 పోస్టుల భర్తీకి ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేశామని మంత్రి వెల్లడించారు. ఆయుర్వేద వైద్య విభాగంలో 72 మంది వైద్యాధికారుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయగా దానికి 62 మంది ఇప్పటికే ఎంపికయ్యారని, వారు త్వరలోనే విధుల్లో చేరనున్నారని చెప్పారు. హోమియో విభాగంలో 53 పోస్టులకు 52 మంది ఎంపికయ్యారని, యునాని విభాగంలో 26 పోస్టులకు గాను 15 మంది ఎంపికయ్యారని వివరించారు. ఈ విధంగా ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేసి ఈ వైద్య విభాగాన్ని మరింత పటిష్టం చేసేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఆయుష్ విభాగానికి గత ఐదేళ్ళ కాలంలో కేంద్రం నుండి స్టేట్ యానువల్ యాక్షన్ ప్లాన్ కింద రాష్ట్రానికి అందిన నిధులు కేవలం రు.71 కోట్లు మాత్రమేనని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన మూడు నెలల్లోనే రూ.28 కోట్లు శాప్ కింద కేంద్రం నుంచి తీసుకొచ్చిందన్నారు.



బుధవారం చండీఘర్‌లోని పంజాబ్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# జూన్ చివరిలోగా 3 లక్షల ఇళ్లు

>> ణానికి కేటాయించిన నిధులను కూడా గత ప్రభుత్వం అస్తవ్యస్త విధానాలతో వేరే పథకాలకు మళ్లించడంతో రాష్ట్రంలో గృహ నిర్మాణ పథకాలు పూర్తిగా కుంటు పడ్డాయని మంత్రి పార్థసారధి స్పష్టం చేశారు. అయితే గతంలో తమ పభుత్వం అందించిన అదనపు సాయాన్ని తిరిగి పునరుద్ధరిస్తూ ఈ నెల 10 వ తేదీన ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందన్నారు. ఈ ఉత్తర్వుల మేరకు ఎస్సీ, బీసీ లబ్దిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్దిదారులకు రూ.75 వేలు మరియు పివిటీజీలకు రూ.1.00 లక్షల అదనపు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. పిఎమ్ఏవై (అర్బన్) బిఎల్సీ 1.0, పిఎమ్ఏవై (గ్రామీణ్) 1.0 మరియు పి.ఎం.జన్మన్ పథకాల క్రింద ఇప్పటికే గృహాలను మంజూరు చేయబడిన దాదాపు 5,98,710 లబ్దిదారులకు ఈ అదనపు ఆర్థిక సహాయం వర్తిస్తుందన్నారు. వీరిలో 1,57,383 మంది ఎస్సీలు, 45,766 మంది ఎస్టీలు, 3,73,204 మంది బీసీలు మరియు 22,357 శిజుగిబి లబ్దిదారులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ విధంగా గృహ లబ్దిదారులకు అదనపు సాయం అందజేయడం వల్ల ప్రభుత్వంపై దాదాపు రూ.3,219.75 కోట్ల అదనపు భారం పడుతుందని, అయినప్పటికీ పేదవాళ్లకు సాయం చేయాలనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన వివరించారు.ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి 1.25 లక్షల గృహ నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 7.25 లక్షల గృహ నిర్మాణాలను మార్చి 2026 లోగా పూర్తి చేసే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు వీటిలో 5.00 లక్షల గృహాలను ఈ ఏడాది జూన్ లోపు పూర్తి చేయనున్నామని, మిగిలిన గృహాలను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయనున్నామన్నారు. అదే విధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0 పథకం అమలు గడువు ముగిసిపోవడంతో, ఆ గడువును పొడించాలని తమ ప్రభుత్వం చేసిన కృషి సఫలీకృతం అయిందని, వచ్చే ఏడాది మార్చి వరకూ కేంద్ర ప్రభుత్వం ఈ గడువును పొడిగించిందని ఆయన తెలిపారు. ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకుని, త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్దిదారులకు ఆయన సూచించారు..

# కాల్పుల విరమణకు జెలెన్‌స్కీ అంగీకారం

**జెడా, మార్చి 12:** ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కాల్పుల విరమణకు అంగీకరించినట్లు సమాచారం. అమెరికాచేసిన ప్రతిపాదనకు ఆయన ఆమోదం తెలిపారు. తక్షణమే 30 రోజులపాటు కాల్పుల విరమణ పాటించాలని అమెరికా తన ప్రతిపాదన తెరపైకి తెచ్చింది. సౌదీ అరేబియాలోని జెడ్డాలో అమెరికాప్రతినిదులతో ఉక్రెయిన్‌బృందం జరిపిన చర్చల్లో ఈ ఒప్పందం కుదిరింది. రెండుదేశాల సీనియర్ అధికారల భేటీ తర్వాత ఈప్రకటన విడుదయలింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని రష్యాకు చేరవేస్తామని అమెరికా తెలిపింది. ఉక్రెయిన్‌పై విధించిన ఆంక్షలను ఎత్తివేయనున్నట్లు అమెరికా వెల్లడించింది. ఇంటెలిజెన్స్ షేరింగ్, సెక్యూరిటీ సహకారం ఇవ్వనున్నట్లు తెలిపింది. శాంతి దిశగా అడుగులు వేసేందుకు రెండుదేశాలకు చెందిన ప్రతినిదులు మళ్లీ చర్యలుచేపట్టనున్నారు. చర్చల ప్రక్రియలో రష్యా ప్రమేయాన్ని అమెరికా ఆశిస్తున్నది. అలాగే ఆ ప్రక్రియలో యూరోపియన్‌దేశాలు ఉండాలని ఉక్రెయిన్‌కోరుతున్నది. అమెరికా విదేశాంగమంత్రి మార్కోరుబియో, నేషనల్ సెక్యూరిటీ అడ్వయిజర్ మైక్ వాల్జ్, ఉక్రెయిన్ అధికారులతో జరిగిన భేటీలో పాల్గొన్నారు. ఉక్రెయిన్‌బృందంలో జెలెన్‌స్కీ చీఫ్‌ఆఫ్‌స్టాఫ్‌గా ఉన్న ఆండ్రీ యెర్మాక్, విదేశాంగమంత్రి ఆండ్రీ సైబిహా, రక్షణమంత్రి రెస్తెం ఉమెరోవ్ తదితరులు ఉన్నారు. సౌదీ విదేశాంగమంత్రి ఫైసల్ బిన్ ఫర్హాన్ అల్‌సౌద్‌కూడా మీటింగ్‌లో పాల్గొన్నారు. ఉక్రెయిన్‌తో తాత్కాలిక కాల్పుల విరమణకు రష్యా అంగీకరిస్తుందన్న అభిప్రాయాన్ని అమెరికా మంత్రి మార్కో రుబియో పేర్కొన్నారు.

# శ్రీవారి 'అన్న ప్రసాదా'నికి విరాళాల వెల్లువ

>>ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు ప్రారంభించారు. ఆ సమయంలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న భక్తులకు మాత్రమే టోకెన్ విధానంలో అన్నదానం చేయడం అమలుచేశారు. రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల సంఖ్య, రద్దీని దృష్టిలో ఉంచుకుని టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు విరాళాలిచ్చే దాతలు కూడా ముందుకు వచ్చారు. ఇప్పుడు ఏకంగా 2,200కోట్ల రూపాయలు విరాళాలు ఉండటం ప్రత్యేకత. 2014వ సంవత్సరంలో ఎస్వీ అన్నప్రసాదంట్రస్ట్‌గా పేరుమార్చారు. నాలుగుదశాబ్ధాల క్రిందట 2వేలమందితో మొదలైన అన్నదానం ప్రస్తుతం లక్షమందికిపైగానే రోజువారీగా భక్తులు స్వీకరిస్తున్నారు. తిరుమలలో ప్రస్తుతం భక్తులకు ఒక్కరోజు అన్నప్రసాదం వితరణ చేయడానికి 44లక్షలరూపాయలు వ్యయం అవుతోంది. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం,రాత్రి భోజనం అదనంగా మసాలవడ కూడా భక్తులకు వడ్డిస్తున్నారు. ఇలా ఒక్కరోజు అన్నదానానికి 44లక్షలు రూపాయలు విరాళాలిచ్చిన దాతలు 249మంది ఉండగా వారిలో రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మనవడు నారా దేవాన్ష్ ఒకరు. తిరుమలలో అన్నప్రసాదం భవనంలో ఏర్పాటుచేసిన కియోస్క్ యంత్రాల ద్వారా సామాన్యభక్తుడు రూపాయి నుండి 99,999 రూపాయలు వరకు డిజిటల్ విధానంలో అన్నదానంకు విరాళాలిచ్చే సదుపాయం కలిగింది. దీనివల్ల గత ఆరునెలల కాలంలో దాతలు తమకు తోచినంత విరాళాలిచ్చినట్లు అధికారుల సమాచారం.

**రుచికరమైన అన్నప్రసాదం:**

తిరుమలకు వచ్చిన భక్తులు ఉన్నతవర్గం ఉండి సామాన్యభక్తుడు కూడా ఇప్పుడు అన్నప్రసాదభవనంకు చేరుకుని నాణ్యమైన, రుచికరమైన అన్నప్రసాదం స్వీకరిస్తున్నారు. ఇందుకుగానురోజుకు 44లక్షల రూపాయలు వ్యయం అవుతుండగా ఉదయం అల్పాహారం కోసం 10లక్షలు, మధ్యాహ్నం, రాత్రి భోజనాలకు 34లక్షలు (17లక్షలు ఒక్కోపూటకు) అవుతుంది. భోజనప్రియుడు, కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు తిరుమలలో ఆకలితీరుస్తున్న తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో అన్నప్రసాద వితరణ కోసం భక్తులు ప్రతి ఒక్కరూ తమవంతుగా పాలుపంచుకుని తోచినంత విరాళాలివ్వచ్చు. ఇందుగాను టిటిడి అధికారులు కూడా సులభంగా విరాళాలిచ్చేందుకు కియోస్క్‌లు ఏర్పాటు చేశారు. విరాళంఅందించే దాత పేర్లు కూడా వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో ప్రదర్శిస్తారు. రోజుకు విరాళాలిచ్చిన దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించే అవకాశం కూడా కల్పించింది. గత ఎనిమిదినెలలుగా అన్నప్రసాదాల నాణ్యత పెరగడం, నాణ్యమైన ముడిసరుకులు వినియోగించడం, వంటశాలలో పరికరాలు మార్పుచేయడంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వయంగా చొరవతీసుకోవడం మరీ ప్రత్యేకత.

**మసాలవడలు అదనం వడ్డింపు:**

1985వ సంవత్సరం నుండి తిరుమలలో అమలవుతున్న ఉచిత అన్నప్రసాదంలో ఇదివరకు అన్నం, సాంబారు, రసం, మజ్జిగ, చక్కెరపొంగలి మాత్రమే భక్తులకు వడ్డించేవారు. గత ఎనిమిదినెలలుగా ఇదే మెనూతోనే భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారు. తాజాగా గత వారం రోజులుగా తిరుమలలో భక్తులకు అన్నప్రసాదం భవనంలో రోజుకు 35వేల మసాల వడలు రుచిగా తయారుచేసి వడ్డిస్తున్నారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు అన్నదానభవనంకు వచ్చిన భక్తులకు ఈ మసాల వడలు కూడా అన్నప్రసాదంతో రుచిగా వడ్డిస్తున్నారు. భక్తులు దీన్ని ఎంతో ఆనందంగా స్వీకరిస్తున్నారు. అన్నప్రసాదం ట్రస్ట్‌కు 2,200కోట్లు రూపాయలు విరాళాలు చేరడంతో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి హర్షం వ్యక్తం చేశారు. భగవంతుని సన్నిధిలో భక్తులకు ఆకలి తెలియకుండా వడ్డిస్తున్న అన్నప్రసాదాలకు దాతలు ఇస్తున్న సహకారం అభినందనీయంగా మారింది.

## వారం - వర్జ్యం

తేది : 13-03-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల చతుర్దశి ఉ.10.37
పుబ్బ పూర్తి
వర్జ్యం మ.12.49-2.34
దు.ఉ.10.26-11.14, 2) మ.3.13-4.01
శుభసమయం : ఉ.7.50-8.30,
సా.3.50-4.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**వృషభం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

**మిథునం:**అనుకోని ఖర్చులు ఎదురై చికాకులు పెడతాయి. విలువైన వస్తువులు, ఆభరణాలు జాగ్రత్త.

**కర్కాటకం :** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు ఎదురై అధిగమిస్తారు.

**సింహం:**ఆర్థిక ఇబ్బందులు ఎదురైన సమర్థవంతంగా ఎదురుకొంటారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కన్య :** పూర్వపు మిత్రులనుక లిసి కష్టసుఖాలను పంచుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**తుల :**దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**వృశ్చికం:**వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. వస్తువులు, వస్త్రాలుల కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** మిత్రుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**మకరం:** సన్నిహితులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. ముఖ్యమైన పనులలో జాప్యం జరుగుతుంది.

**మీనం:**ఆధ్యాత్మిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. బంధువుల నుండి విలువైన సమాచారం అందుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కాల్పుల కలకలం!

>> చారు. వివరాలిలా వున్నాయి. చిత్తూరు గాంధీరోడ్డులో పుష్ప షాపింగ్ కిడ్స్ వరల్డ్ యాజమాని చంద్రశేఖర్ అతని కుటుంబసభ్యులతో నివాసం వుంటున్నాడు. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజాము ఆరు మంది వ్యక్తులు చంద్రశేఖర్ ఇంటి పరిసరాల్లోకి వెళ్లి అతనిని తుపాకీతో బెదిరించి గాయపరిచారు. చంద్రశేఖర్ అగంతకుల నుండి తప్పించుకుని అక్కడి నుండి రక్తంతో తడిసిన శరీరంతో మిద్దెపైకి వచ్చి రక్షించాలని అరిచాడు. అప్పటికే చంద్రశేఖర్ తనపై ఎవరో దాడి చేస్తున్నారని టుటౌన్ పోలీసులకు సమాచారం అందించాడు. ఎప్పుడైతే చంద్రశేఖర్ బయటికి వచ్చి తనను చంపుతున్నారని అరిచాడో అప్పుడు అక్కడ టీ షాపులో టీ తాగడానికి వచ్చిన యువకులు ఒక్కసారిగా చంద్రశేఖర్ ఇంటి వైపుకు దూసుకెళ్లారు. అప్పటికే అప్రమత్తం అయిన అగంతకులు అక్కడి నుండి పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే స్థానికులు గోడ దూకి ఒక వ్యక్తిని పట్టుకోగా మరో ముగ్గురు వ్యక్తులను పట్టుకుని చితకబాది వారి నుండి రెండు తుపాకీలను స్వాధీనం చేసుకున్నారు. తుపాకులతో వచ్చి కాల్పులు జరుపడానికి ప్రయత్నిస్తున్నారనే కోణంలో పోలీసులు అప్రమత్తం అయి హుటాహుటిన సంఘటనా స్థలం చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అప్పటికే స్థానికులు పట్టుకున్న నలుగురు అగంతకులను పట్టుకొని విచారించడానికి పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లిపోయారు.

గాంధీరోడ్డులో ఐడిబిఐ బ్యాంకు వుండటంతో బ్యాంకులో దోపిడికి తుపాకిలతో దుండగులు వచ్చారని భావించిన పోలీసులు ఆక్టోపస్‌ను రప్పించడానికి సిద్ధం అయ్యారు. అయితే పరిస్థితి అదుపులోకి వస్తుండటంతో ఇదంతా స్థానికంగా వున్న ఆర్థిక లావాదేవిలతో జరిగిన ఘటనలుగా పోలీసులు భావిస్తున్నారు. పుష్ప షాపింగ్ కిడ్స్ వరల్డ్ యాజమాని చంద్రశేఖర్, గిరింపేట ఎస్ఎల్‌వి ఫర్నిచర్ యాజమాని సుబ్రమణ్యంకు మధ్య ఆర్థిక లావాదేవిలు వుండేవి. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో చంద్రశేఖర్ డబ్బులు బాగా ఆర్జించడం, సుబ్రమణ్యం పెట్టుబడిగా పెట్టిన డబ్బులను సైతం సంపాదించకుండా తీవ్రంగా నష్టపోయాడు. ఈ క్రమంలో చంద్రశేఖర్‌ను ఎలాగైనా బెదిరించి అతని నుండి భారీ మొత్తంలో డబ్బులు దోచుకోవాలని పక్కాగా ప్రణాళిక రచించిన సుబ్రమణ్యం ఆరు మందితో కలిసి పథకం రచించి బుధవారం అమలు చేశాడు. అయితే పథకం విఫలం కావడంతో తుపాకులతో బెదిరించడానికి వెళ్లిన అగంతకులు పోలీసులకు పట్టుబడ్డారు. సంఘటనా స్థలంను ఎస్పీ మణికంఠ చందోలు పరిశీలించారు. డిఎస్పీ సాయినాథ్, చిత్తూరు టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్యలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జగన్‌కు, పార్టీకి దూరమయ్యా!

>> నని విజయ సాయిరెడ్డి తెలిపారు. అనేక పదవులు ఇచ్చినా అవమానాలు తట్టుకోలేక పోయానన్నారు. తాను ప్రలోభాలకు లొంగిపోయానని, విశ్వసనీయత కోల్పోయానని జగన్ అన్నారన్నారు. అయితే తాను ప్రలోభాలకు లొంగిపోలేదని, జగన్‌లోనే మార్పు వచ్చిందన్నారు. ఒకప్పుడు నాయకుడు అంటే భక్తి ఉండేది కానీ ఇప్పుడు దేవుడు మీద మాత్రమే భక్తి ఉందని తెలిపారు. కేవీ రావు తనపై దురుద్దేశ్యంతోనే కంప్లైంట్ ఇచ్చారని విజయసాయిరెడ్డి అన్నారు. రాజకీయ కుట్రలో భాగంగా ఇదంతా చేశారన్నారు. కేవీ రావు తెలుసా అని సిఐడి అధికారులు అడిగారని, సామాజిక, ఆర్థిక అంశాల్లో తనకు కేవీ రావుకు అస్సలు పరిచయమే లేదని సమాధానం ఇచ్చానన్నారు. అరబిందో నుంచి వాటాల బదిలీపై ప్రశ్నించారని తెలిపారు. తన కుమార్తెను వారి ఇంటికి పంపించానే తప్ప, నాకు అరబిందో వాళ్లకు ఆర్థిక సంబంధాలు లేవని స్పష్టం చేశానన్నారు. విక్రాంత్‌రెడ్డి తెలుసు అని మాత్రమే చెప్పానని, లావాదేవీలు అన్ని విక్రాంత్ రెడ్డి చేశాడా అని తనను ప్రశ్నించారని చెప్పారు. తన మీద ఎందుకు కేసు పెట్టారో కామన్ ఫ్రెండ్స్ ద్వారా కేవీ రావును అడిగించానని, ఒక అధికారి ఆదేశాల మేరకు తన పేరు చెప్పినట్లు కేవీ రావు చెప్పారని వెల్లడించారు.

**విజయసాయిరెడ్డి విచారించిన సిఐడి**

కాకినాడ పోర్ట్ వాటాల బదలాయింపు కేసులో విజయసాయి రెడ్డిని విజయవాడలో సిఐడి అధికారులు విచారించారు. విచారణ అనంతరం మాట్లాడిన విజయసాయిరెడ్డి కేవీ రావు దురుద్దేశ్యంతో తనపై కంప్లైంట్ ఇచ్చారని అన్నారు. రాజకీయ కుట్రలో భాగంగా ఇదంతా చేశారన్నారు. వైవీ సుబ్బారెడ్డికి కామన్ మిత్రులని, తాను కేవీ రావుకి పరిచయం చేయాల్సిన అవసరం లేదని చెప్పారు. సుబ్బారెడ్డి అమెరికా వెళ్లిన ప్రతిసారీ కేవీ రావు ఆతిథ్యం ఇస్తాడని, ఆది నుంచి అంతం వరకు విక్రాంత్ రెడ్డి కలిసి చేసారు అని కేవీ రావు చెప్పారన్నారు. శ్రీధరన్ సంతానం బాంబే కంపెనీ ఎవ్వరో కూడా నాకు తెలీదని, ఐఏఎస్ ధనుంజయ రెడ్డి నాకు ఏమి తెలీదు అని చెప్పారని వెల్లడించారు.

# మహిళా భద్రతకు పెద్దపీట

>> ప్రకటించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.అయిదు సంవత్సరాలు అమరావతి మహిళలు ఎంత వీరోచితంగా పోరాడారన్నారు. వారు చేసిన తప్పేంటి అని అన్నారు. అమరావతి రాజధాని కోసం 29 వేల మంది రైతులు 30 వేల ఎకరాల భూమి రాజధాని కట్టుకోవడానికి ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చారన్నారు. వాలంట్రీగా వచ్చి భూములు ఇచ్చారని.. డెవలెప్మెంట్ చేశాక తిరిగి ప్లాట్‌లు ఇస్తామన్నామని తెలిపారు. ఎక్కడా జరగని ఇలాంటి గొప్ప ప్రయోగం చేస్తే మూడు రాజధానులు అని మూడు ముక్కలు ఆట ఆడారని మండిపడ్డారు. ఇదే అసెంబ్లీలో సమావేశాలు పెట్టి ఈ అసెంబ్లీకి భూమి ఇచ్చిన వ్యక్తులను హింసించారన్నారు. ఇదెక్కడి న్యాయం వాళ్ల భూమి మీద మనం కుర్చున్నామని.. వాళ్ల భూమి మీద మనం పరిపాలిస్తున్నామన్నారు. అయిదే సంవత్సరాలు వారు వీర వనితల్లా పోరాడారని కొనియాడారు. వారి ఇళ్లపై, బాత్ రూంలపై డ్రోన్‌లు ఎగరేస్తే అప్పటి పాలకులను ఏమనాలంటూ ఫైర్ అయ్యారు. అమరావతి చరిత్రలో వారి త్యాగం నిలిచిపోతుందని సిఎం చంద్రబాబు వెల్లడించారు.

మహిళా విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చామన్నారు. 1986లో మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇచ్చారన్నారు. తల్లికి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి నిన్నటి వరకూ ఇదే సభలో ముఖ్యమంత్రిగా ఉన్నారని మాజీ సిఎం జగన్‌ను ఉద్దేశించి సిఎం విమర్శలు గుప్పించారు. జననాల రేటు తగ్గడం వల్ల నియోజకవర్గాల పునర్విభజనపైనా ప్రభావం పడుతురదని అనేక మంది వక్తలు అభిప్రాయపడ్డారు. ఉత్తర భారతదేశంలో జనాభా పెరగుతుండడం, దక్షణాదిలో తగ్గుతుండడం వల్ల సీట్లపై కూడా ప్రభావం పడుతురదన్న భావాన్ని వారు వ్యక్తం చేశారు.

రాపిడోతో కుదుర్చుకున్న ఒప్పందంతో ఆన్‌బోర్డింగ్ ఛార్జీలు, నెలవారీ చార్జీలను మూడు నెలల పాటు మాఫీ చేస్తుంది. దీని ద్వారా ర్యాపిడీలో ఉన్న మహిళలకు సుమారు రూ.30 వేల వరకు లబ్ధిపొందుతారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 1,000 ఎలక్ట్రిక్ వాహనాను మహిళా రైడర్లకు అందించారు. ఇందులో 760 ఈబైక్‌లు, 240 ఈఆటోలు ఉన్నాయి. నేచర్ అరకు కాఫీతో ఒప్పందం చేసుకున్నారు. గ్లోబల్ మార్కెట్‌లో అరకు కాఫీ ఉత్పత్తులు పెంచేందుకు, గ్రామీణ ప్రాంతాలకు అరకు కాఫీ విస్తరించేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తారు. తొలి విడతలో 100 అరకు కాఫీ అవుట్‌లెట్లు ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలోని 55,607 మంది అంగన్వాడీ వర్కర్లకు, 48,909 మంది హెల్పర్లకు మేలు చేకూర్చేలా మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి గ్రాట్యూటీ అమలును ప్రకటించారు. దీని ద్వారా ఒక్కో అండన్వాడీ వర్కర్ రూ.1.79 లక్షల నుంచి రూ.2.32 లక్షల వరకు, హెల్పర్లకు రూ.1.09 లక్షల నుంచి రూ.1.41 లక్షల వరకు లబ్ధికలుగుతుంది. దీని అమలుకు ప్రభుత్వంపై ఏటా రూ.17.73 కోట్ల భారం పడుతుంది. ఆశా వర్కర్లు ఎప్పటి నుంచో కోరుతున్న గ్రాట్యూటీని సిఎం ఈ సందర్భంగా అమలు చేశారు. 2024 జూన్ నుంచి ఇప్పటి వరకు రిటైర్డ్ అయిన, మరణించిన ఆశా వర్కర్లకు గ్రాట్యూటీ అమలవుతుంది. గతేడాది జూన్ నుంచి అమలు చేసే గ్రాట్యూటీకి గాను రూ.1.90 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. పిఎం విశ్వకర్మ పథకం ద్వారా 1000 మంది మహిళలకు ప్రభుత్వం రూ.1 లక్ష వరకు రుణం మంజూరు చేసింది. సెర్ప్, మెప్మా, ఎంఎస్ఎంఈ విభాగంలో అవకాశాలు, స్వయంఉపాధి, ఆర్థిక వెసులుబాటు కల్పించి లక్ష మంది మహిళా ఎంట్రప్రెన్యూర్‌లను తీర్చిద్దే తీర్చిదిద్దేందుకు నడుంబిగించింది. మెప్మాలో 30 వేల మంది, 10 వేల మంది మహిళలను రాపిడో, 4 వేల మంది స్వయం ఉపాధి పథకాల్లో, 4 వేల మందిని కేంద్ర ప్రాయోజిత పథకాల్లో, 4 వేల మందిని పర్యాటక అనుబంధ రంగాల్లో, 4 వేల మంది తృప్తి హోటల్స్ స్థాపన, 2 వేల మంది స్మార్ట్ స్ట్రీట్స్ వెండింగ్ జోన్‌లో, మరో 2 వేల మందికి టిడ్కో జీవనాధారం కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. వ్యవసాయాధిరిత, మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్స్, సర్వీస్ సెక్టార్, వ్యాపారాల్లో మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఒకపప్రణాళిక సిద్ధం చేసింది.

మహిళా సాధికారిత వచ్చినప్పుడే సుస్థిరాభివృద్ధి సాధ్యమవుతుందని సిఎం స్పష్టం చేశారు. జెండర్ ఈక్వాలిటీతో ఆర్థికంగా, సామాజికంగా సమానత్వం రావాల్సిందే అన్నారు. ఇప్పటికీ మహిళ పట్ల సమాజంలో వివక్ష చూపిస్తూనే ఉన్నామని చెప్పారు. మహిళలకు సాధికారిత టిడిపితోనే ప్రారంభమైంది. మహిళలకు ఆస్తిలో సమానహక్కు అని 2005 చట్టం చేశారని, తల్లికి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి శాసనసభలో ఉండి ముఖ్యమంత్రిగా పని చేసారని తెలిపారు.

సాహితి గతి వారంతర్జాల పై విలెస్స్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఒంగోలు, : fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-3-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 40 పేజీలు: 12 వెల: 6.50

కాల్పుల విరమణకు జెలెన్స్కీ అంగీకారం 2లో

రెండు ప్రైవేటు బస్సులు ఢీ ఒకరు మృతి 9లో

# మహిళా భద్రతకు పెద్దపీట

- విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో వారికి 33% రిజర్వేషన్లు ఇచ్చాం
- ఎస్సీ, ఎస్టీ మహిళలకు రూ. 300 కోట్ల వడ్డీలేని రుణాలిస్తున్నాం
- విజన్ మేనేజ్‌మెంట్ యూనిట్ ద్వారా డ్వాక్రా మహిళలకు సాధికారత
- అసెంబ్లీలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, మార్చి12, ప్రభాతవార్తప్రతినిధి:** హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ అన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తేల్చిచెప్పారు.నియోజకవర్గాల్లో విజన్ మేనేజ్‌మెంట్ యూనిట్ ద్వారా డ్వాక్రా సంఘాల్లోని మహిళలు పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. మహిళల భద్రతకు, గౌరవానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మహిళలను అగౌరవ పరిచినా, సామాజిక మాధ్యమాల్లో వేధించినా ప్రపంచంలో ఎక్కడున్నా పట్టుకొచ్చి శిక్షిస్తామని తేల్చిచెప్పారు. సాధికారిత దిశగా డ్వాక్రా సంఘాలను నడపాలని భావిస్తున్నామన్న చంద్రబాబు రూ.4,217 కోట్ల స్త్రీనిధి రుణాలు మంజూరు చేశామని వివరించారు. ఎస్సీ, ఎస్టీ మహిళలకు రూ.300 కోట్లమేర వడ్డీ లేని రుణం కూడా ఇచ్చామని తెలిపారు. రాష్ట్రంలో డ్వాక్రా సంఘాల ద్వారా వచ్చేయేడాది 65 వేల కోట్ల రూపాయల మేర రుణాలు ఇవ్వటమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు చంద్రబాబు స్పష్టం చేశారు. ర్యాపిడో సంస్థ ద్వారా మహిళలకూ ఉపాధి కల్పించేందుకు ఒప్పందం చేసుకున్నట్లు సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శాసనసభలో మహిళా సాధికారితపై చంద్రబాబు మాట్లాడారు. 25 వేల మందికి శిక్షణ ఇప్పించేందుకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థతోనూ ఒప్పందం కుదిరిందన్నారు. 42మంది ఆశావర్కర్లకు గ్రాట్యుటీ పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మహిళా విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చామన్నారు. 1995లో మహిళా ఎంపవర్‌మెంట్ కోసం ఆలోచిస్తూ డ్వాక్రా ఉమెన్ ద్వారా ఎంపవర్ చేయాలని నిర్ణయించామన్నారు. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని తెలిపారు. సూర్యకుమారి ఐఎఎస్... ఆమె 1996లో గ్రూప్ వన్ ఆఫీసర్‌గా సెలెక్ట్ అయ్యి ఈరోజు మహిళా శిశు సంక్షేమ శాఖా సెక్రెటరీగా పనిచేస్తున్నారన్నారు. ఆరోజు బెనిఫిషరీ ఈరోజు వారి కోసం పాలసీలు రూపొందిస్తున్నారని.. ఇది సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. పుట్టిన అమ్మాయి భారంకాదు ఇంటికి మహలక్ష్మి అన్నామని... వారిపేరుతో రూ.5వేలు డిపాజిట్ చేయించామని తెలిపారు. మగపిల్లలు,ఆడపిల్లలకు తేడాలేదని ఆడపిల్లలకు సైకిళ్లు కొనిచ్చినట్లు చెప్పారు. స్పీకర్‌గా ప్రతిభా భారతికి అవకాశం ఇచ్చామన్నారు. 8 శాతంతో ప్రారంభమైన రాజకీయ రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో 33 శాతం అయ్యిందన్నారు. ఆడవాళ్లు మగవాళ్లకంటే తెలివైన వారని.. ఈ విషయం చాట్ జీపీటీని అడిగినా చెపుతుందన్నారు. అమెరికా లాంటి దేశంలో కూడా మహిళల్లో సమానత్వం లేదన్నారు. ఆర్టీసీలో ఆడ


బుధవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

కండెక్టర్‌లు చాలా బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. 65 లక్షల గ్యాస్ కనెక్షన్‌లు ఆడబిడ్డలకు ఇప్పించామన్నారు.
దీపం 2కింద మూడు సిలెండర్‌లు ఇస్తున్నామని.. డ్వాక్రా సంఘాలులేని ఊరూలేదు, ఇల్లు లేదన్నారు. 50లక్షలఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తామని మహిళల అండ ఉందనే >>2

## అమరావతి పనుల పునఃప్రారంభానికి
# రానున్న ప్రధాని!

### త్వరలోనే ముహూర్తం ఖరారు
### 189.9 కి.మీ రింగ్‌రోడ్డు తలమానికం

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభం కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరగనుంది. వచ్చేనెలలో అట్టహాసంగా ప్రారంభించేందుకు రాష్ట్రప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దానికి ప్రధానిని ఆహ్వానించగా ఆయన అంగీకారం తెలిపినట్టు సమాచారం. తేదీ ఇంకా ఖరారు కావాల్సి ఉంది. రాజధాని పనుల పునఃప్రారంభానికి అతి త్వరలోనే ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ వస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా వెల్లడించారు.2015 అక్టోబర్‌లో విజయదశమి నాడు రాజధాని పనులకు ప్రధాని మోడీ చేతుల మీదుగానే ఘనంగా శంకుస్థాపన జరిగింది. రాజధాని నిర్మాణం వేగంగా జరుగుతున్న తరుణంలో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం అమరావతిపై కక్షగట్టి, ఎక్కడి పనులు అక్కడే నిలిపేసింది. మూడు రాజధానుల ప్రతిపాదనను తెరపైకి తెచ్చి, అమరావతి రైతుల ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలని చూసింది. అమరావతి రైతుల ఉద్యమానికి టిడిపి, జనసేనతో పాటు బిజెపి కూడా అండగా నిలిచింది. రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రాజధాని పనుల్ని పట్టాలెక్కించేందుకు చర్యలు చేపట్టింది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కూడా రాజధానికి పూర్తిస్థాయిలో అండగా నిలిచింది. కేంద్రం చొరవ వల్లే రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు రూ.15000 కోట్ల రుణాన్ని అత్యంత వేగంగా మంజూరు చేశాయి. హడ్కో కూడా రూ. 11,000 కోట్లు ఇచ్చేందుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతికి మంచి రోజులొచ్చాయి. గత ఐదేళ్లుగా నిలిచిన నిర్మాణ పనులు తిరిగి ప్రారంభం కాబోతున్నాయి. దీనికి ఒకటి, రెండు రోజుల్లో ముహూర్తం ఫిక్స్ చేయనున్నారు. >>2

## తలసేమియా నిరోధానికి చర్యలు
### - మంత్రి సత్యకుమార్

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** తలసేమియా వ్యాధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ తెలిపారు.అసెంబ్లీ క్వశ్చన్ అవర్‌లో తలసేమియాపై చర్చజరిగింది. తలసేమియా బాధితులకు ఆర్థిక సాయంపై సభ్యులు ప్రశ్నలు అడిగారు. తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆర్థికంగా అదుకోవాలని విశాఖపట్నం ఉత్తర బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుఅన్నారు. తలసేమియా వ్యాధి గురించి మంత్రి సత్య కుమార్ సమాధానం చెప్పారు.తలసేమియా బాధితులకు అన్ని విధాలా న్యాయం చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా పెన్షన్ సౌకర్యం కల్పించడంపై మరింత దృష్టి పెడతామని తెలిపారు. ఆయుష్ విభాగంలో రాష్ట్ర వ్యాప్తంగా 327 వైద్యాధికారుల పోస్టులు వుంటే అందులో 67 ఖాళీగా వున్నాయని చెప్పారు. హోమియో వైద్య విధానంలో 190 పోస్టులు వుంటే అందులో 62 ఖాళీగా వున్నాయని చెప్పారు. యునాని విభాగంలో 73 పోస్టులకు 32 ఖాళీలు వున్నాయన్నారు. పారామెడికల్ సిబ్బంది విషయంలో 323 పోస్టులు మంజూరు కాగా 272 పోస్టులు ఖాళీగా వున్నాయని వివరిం చారు. మొత్తంగా 1087 పోస్టులు మంజూరు కాగా 458 (దాదాపు 40 శాతం మేర) >>2



# పోలవరానికి భారీ సాయం

### రూ. 2,705 కోట్లు ఇచ్చేందుకు కేంద్రం అంగీకారం
### ఈ ఆర్థికవత్సరంలోనే రూ. 5512 కోట్లు మంజూరు
### డయాఫ్రంవాల్ డిసెంబరు లోగా పూర్తి

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ. 2,705 కోట్లు ఇచ్చేందుకు కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖలు అంగీకరించాయి. ఈ ఆర్థిక సంవత్సరంలోనే మొత్తం రూ.5,512 కోట్లు కేంద్రం ఇచ్చింది. ఇంత పెద్ద మొత్తంలో నిధులివ్వడం ఇదే తొలిసారని అధికారులు చెబుతున్నారు.
పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం సుమారుగా మరో 2,705 కోట్ల రూపాయల అడ్వాన్స్ విడుదల చేసేందుకు పచ్చజెండా ఊపింది. త్వరలోనే ఆ నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి, అక్కడి నుంచి సింగిల్ నోడల్ ఖాతాకు చేరనున్నాయి. తాజాగా ఇచ్చిన ఈ అడ్వాన్స్‌తో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం పోలవరానికి 5,512 కోట్ల రూపాయలు ఇచ్చినట్లయింది. పోలవరం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాక 2014 నుంచి ఇప్పటివరకు ఏ ఆర్థిక సంవత్సరంలోనూ ఇంతమొత్తంలో కేంద్రం నిధులు ఇవ్వలేదు. పైగా గతంలో మొదట రాష్ట్రప్రభుత్వం ఖర్చు చేస్తే ఆనక కేంద్రం రీయింబర్స్ చేసేది. అలాంటిది ఇప్పుడు ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 5 వేల కోట్లకుపైగా అడ్వాన్ ఇచ్చింది. రెండోవిడత రూ.2,705 కోట్ల అడ్వాన్‌తో కేంద్రజలశక్తి శాఖ వరకు ఫైలు నడిచినా ఆ తర్వాత ఆర్థిక శాఖలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. రూ.1,300 కోట్లే ఇచ్చేలా ఉత్తర్వులు సిద్ధమయ్యాయి. తిరిగి ఫైలు కేంద్ర జలశక్తికి చేరింది.
రాష్ట్ర పెద్దలు కేంద్రంతో సంప్రదింపులు జరిపిన తర్వాత మళ్లీ ఆఫైలులో మార్పు వచ్చాయి. రూ.2,705 కోట్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈవారంలోనే నిధులు రాష్ట్రానికి రానున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం బడ్జెట్లో కేటాయించిన నిధులన్నీ వచ్చినట్లే. వచ్చే ఆర్థిక సంవత్సరానికి కేంద్రం రూ.5,936 కోట్లు బడ్జెట్లో కేటాయించింది. పాత నిధులు పూర్తిగా, ఇప్పుడు ఇచ్చిన నిధుల్లో 75 ఖర్చుచేసి ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే ఏప్రిల్ తర్వాత మళ్లీ కొత్త నిధులు తీసుకోవచ్చు. ప్రస్తుత నిధులతో 6 నెలల పాటు పోలవరం పనులకు ఎలాంటి డోకా ఉండబోదని అధికారులు చెబుతున్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడగానే 12,157 కోట్లు పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్స్ ఇచ్చేందుకు మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. తర్వాత రూ.2,807 కోట్లు ఇచ్చింది. ఇందులో పాత బిల్లుల రీయింబర్స్‌మెంట్ కొంత అయితే రూ.2,348 >>2

## జూన్ చివరిలోగా 3 లక్షల ఇళ్లు

**విజయవాడ,మార్చి 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే జూన్ నెలాఖరులోగా 3 లక్షల గృహాల నిర్మాణాలను పూర్తి చేసి ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి వెల్లడించారు. ఈ మేరకు బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ 201924 మధ్య కాలంలో రాష్ట్రానికి మొత్తం 18.04 లక్షల గృహాలు మంజూరైతే గతప్రభుత్వం కేవలం 5.87 లక్షల గృహాలను మాత్రమే పూర్తి చేసి, 12.20 లక్షల గృహనిర్మాణాలను అసంపూర్తిగా విడిచిపెట్టేసిందని పేర్కొన్నారు.
అదే విధంగా 2014-19 మధ్య కాలంలో తమ ప్రభుత్వం ఎస్సీ గృహ నిర్మాణ లబ్దిదారులకు రూ.50,000, ఎస్టీలకు రూ.75,000 అదనపు ఆర్థిక సాయం అందించేదని, కానీ గత ప్రభుత్వం ఈ అదనపు సాయాన్ని రద్దుచేయడమేగాక యూనిట్ విలువను రూ.1.80 లక్షలకు తగ్గించేసిందన్నారు. ఈ మొత్తంలో కేవలం రూ.30,000 మాత్రమే గతప్రభుత్వం అందజేయడం జరిగిందనితెలిపారు. గృహ నిర్మా >>2

## ఆ ముగ్గురు ఐపిఎస్‌ల సస్పెన్షన్ పొడిగింపు
### - జత్వానీ కేసు

**విజయవాడ మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ముంబై నటి కాదంబరి జత్వానీ వేధింపుల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు ఐపిఎస్ అధికారుల సస్పెన్షన్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ సీతా రామాంజనేయులు, విజయవాడ మాజీ సిపి కాంతి రానా టాటా, ఐపిఎస్ అధికారి విశాల్ గున్నీ సస్పెన్షన్‌ను మరో ఆరు నెలల పాటు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది సర్కార్. అయితే 2025 సెప్టెంబర్ 25 వరకూ వారి సస్పెన్షన్ పొడిగిస్తున్నట్టు ఉత్తర్వులో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పేర్కొంది. రివ్యూ కమిటీ సిఫార్సుల అనంతరం ముగ్గురుఐపీఎస్ అధికారుల సస్పెన్షన్‌ను పొడిగిస్తున్నట్టుగా ఉత్తర్వుల్లో వెల్లడించింది. ఈఅధికారులు ముగ్గురు అఖిల భారత సర్వీసు నిబంధనల్ని ఉల్లంఘించారని వారిపై అభియోగాలు ఉన్నాయి.

## కోటరీ వల్లే జగన్‌కు, పార్టీకి
# దూరమయ్యా!

### వైఎస్సార్సీలో పదవులేకాదు.. అవమానాలూ ఎదుర్కొన్నా: మాజీ ఎంపి విజయసాయి



**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్‌కు ఎవరినైనా పరిచయం చేయాలనుకుంటే, ముందుగా కోటరీకి లాభం చేకూర్చాల్సి ఉంటుందని వైఎస్సార్సీ మాజీనేత,మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి అరోపించారు వైఎస్సార్సీపీకి రాజీనామా చేసిన తర్వాత తొలిసారి ఆ పార్టీ గురించి మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాకినాడ పోర్టు అక్రమాల కేసు విచారణలో భాగంగా విజయవాడలోని సిఐడి కార్యాలయానికి విజయసాయిరెడ్డి హాజరయ్యారు. విచారణ అనంతరం మాట్లాడిన విజయసాయి జగన్‌లో మార్పు వచ్చిందని అన్నారు. అందుకే మనసు విరిగిందన్నారు.చుట్టూ ఉన్నవాళ్ల మాటలు జగన్ వినడంవల్లే తాను పార్టీకి దూరమయ్యానని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. జగన్ మనసులో స్థానం లేదని తెలిశాక నా మనసు విరిగి పోయిందన్నారు. అందుకే పార్టీ నుంచి వెళ్లిపోతున్నానని జగన్‌కు చెప్పానన్నారు. జగన్‌కు భవిష్యత్ ఉండాలంటే కోటరీ నుంచి బయటపడాలని, నాయకుడు అనే వాడు చెప్పుడు మాటలు వినకూడదని, అలా వింటే నాయకుడు, పార్టీ, ప్రజలు నష్టపోతారని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. వైఎస్సార్సీలో తాను ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా >>2

# చిత్తూరులో కాల్పుల కలకలం!


సంఘటనా స్థలంలో అగంతకులను పట్టుకోవడానికి సిద్దమైన పోలీసులు

### గాంధీరోడ్డులోని ఐడిబిఐ బ్యాంకు ఆవరణలో ఆగంతకులు తుపాకులతో హల్‌చల్
### హత్య చేయడానికి పక్కా ప్లాన్‌తో వెళ్లి పట్టుబడ్డ నిందితులు
### దెబ్బలు తిన్న వ్యక్తి పోలీసులకు తెలియజేసిన సమాచారం
### అప్పటికే స్థానికులు చేరి నలుగురు నిందితులను చితకబాది పోలీసులకు అప్పగింత

**చిత్తూరు, మార్చి 12 ప్రభాతవార్త:** చిత్తూరు నగర ప్రజానీకం బుధవారం తెల్లవారు జాము ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. చిత్తూరు నగరంలోని గాంధీ రోడ్డులో ఐడిబిఐ బ్యాంకు ఆవరణలో అగంతకులు తుపాకులతో ఓ వ్యక్తిపై కాల్పులు జరిపారని విస్తృతంగా ప్రచారం జరుగడంతో చిత్తూరు ప్రజల నిద్రమత్తు ఒక్కసారిగా వదిలిపోయింది. గాంధీరోడ్డులోని ఐడిబిఐ బ్యాంకును దోపిడి చేయడానికి తుపాకులతో అగంతకులు వచ్చారని ఓ వైపు మరోవైపు ఐడిబిఐ బ్యాంకు భవనం వున్న ప్రాంతంలో ఓ వ్యక్తిని హత్య చేయడానికి సుపారీ తీసుకుని అగంతకులు వచ్చారని మరోవైపు విస్తృతంగా ప్రచారం జరుగడంతో చిత్తూరు నగరంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చ ప్రారంభమైంది. అయితే పక్కా ప్లాన్‌తో ఐడిబిఐ బ్యాంకు ఆవరణలో వున్న భవనంలోకి వెళ్లిన ఆరుగురు అగంతకుల ప్లాన్ విఫలం అయ్యింది. అగంతకులు హత్య చేయాలని భావించిన వ్యక్తి వారి నుండి తప్పించుకుని బయటికి వచ్చి కేకలు వేయడంతో స్థానికులు హుటాహుటిన వెళ్లి అగంతకులను పట్టుకోవడానికి ప్రయత్నించారు. ఈ విషయం టుటౌన్ పోలీసులకు సమాచారం అందడంతో హుటాహుటిన పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అగంతకుల వద్ద తుపాకీలు వుండటం, వారు భవనంలోపలే వుండటంతో వారిని పట్టుకోవడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించారు.
పోలీసులు, స్థానికులు కొంతమంది ధైర్యం చేసి అగంతకులు వున్న చోటుకు వెళ్లడంతో వారు అక్కడ కన్పించకపోవడంతో వారిని స్థానికులు వెతికి పట్టుకున్నారు. ఆరుమంది అగంతకులువుండగా వీరిలో నలుగురిని స్థానికులు పట్టుకున్నారు. మరో ఇద్దరు అగంతకులు అక్కడి నుండి తప్పించుకుని పారిపోయారు. అగంతకులను చితకబాదిన స్థానికులు వారి నుండి రెండు తుపాకీలు స్వాధీనంచేసుకుని ఆపైఅగంతకులు, తుపాకీలను పోలీసులకు అప్పగిం >>2

## కొడాలి నానికి హైకోర్టులో ఊరట

**విజయవాడ మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి కొడాలి నానికి హైకోర్టులో ఊరట లభించింది. విశాఖలో తనపై నమోదు అయిన కేసును క్వాష్ చేయాలని ఆయన పిటిషన్ వేయగా 35(3) కింద నోటీసులు ఇచ్చి వివరాలు తీసుకోవాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. అధికారంలో ఉన్నప్పుడు కొడాలి నాని మూడేళ్లపాటు చంద్రబాబు లోకేశ్‌లపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేశారని కిందటి ఏడాది నవంబర్‌లో విశాఖ మూడో పట్టణపోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు వచ్చింది. దీంతో ఆయనపై కేసు నమోదు అయ్యింది.

# శ్రీవారి 'అన్నప్రసాదా'నికి విరాళాల వెల్లువ



### దాతలనుంచి అందిన విరాళాలు రూ. 2,200 కోట్లు పైనే
### నాలుగు దశాబ్దాల క్రితం రెండు వేల మందితో మొదలైన అన్నదానం.. ఇప్పుడు రోజుకు లక్షమందిపైనే

**తిరుమల, మార్చి 12, ప్రభాతవార్త:** తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా,శుచిగా అందిస్తున్న ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు 2,200కోట్ల రూపాయలు విరాళాలు చేరాయి. ఇప్పటివరకు 9.7 లక్షలమంది దాతలు అన్నప్రసాదం కోసం పలు రకాలుగా విరాళాలందించారు. వీరిలో 139మంది దాతలు కోటి రూపాయలు, ఆపైన విరాళాలుగా ఇచ్చినదాతలు ఉండటం విశేషం. ఐదేళ్ల క్రిందట వరకు వెయ్యికోట్ల రూపాయలు విరాళాలు ఉన్న ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్ తాజాగా 2,200కోట్ల రూపాయలు మార్కును దాటింది. తిరుమల తిరుపతిదేవస్థానం నిర్వహిస్తున్న 14రకాల పథకాలు, ట్రస్ట్‌లలో అన్నప్రసాదం ట్రస్ట్‌కే అధికంగా విరాళాలు ఇవ్వడం విశేషం. 1985వ సంవత్సరంలో తిరుమలలో ఉచిత అన్నదానం పేరుతో పథకాన్ని అప్పటి >>2

## చెవిరెడ్డికి పోలీసు నోటీసులు
### ఎన్నికల నియమావళి ఉల్లంఘన కేసులు

**ఒంగోలు, ప్రభాతవార్త:** వైఎస్సార్సీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ నమోదైన ఐదు కేసులకు సంబంధించి చెవిరెడ్డికి నోటీసులు ఇచ్చారు. 2024 ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు నుంచి వైఎస్సార్సీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ >>2

వార్త

స్వల్ప విషయాలే మనల్ని చికాకుపరచి బాధ పెట్టేవి. ఏనుగుని తప్పించుకోగలం గాని దోమను ఏం చేయగలుగుతాం.

-హౌస్‌మాన్

# మార్కెట్ మాయాజాలం నుంచి బయటపడలేమా?

*రాష్ట్రంలో సాంకేతిక విప్లవం లేదు. ఇకపోతే మధ్య తరగతి కూడా జీవన సంక్షోభంలో వుంది. భారతదేశ వ్యాప్తంగా వున్న కార్పొరేట్ విధానాలే రెండు తెలుగు రాష్ట్రాల మీద బలంగా పడిందని విశ్లేషకులు ఇలా అంటున్నారు. దేశంలోని 70శాతం సంపద అంతా కార్పొరేట్ల చేతుల్లోనే ఉంది. దేశంలో ఆర్థిక అసమానతలు తగ్గాలంటే వ్యక్తిగత పన్నులకంటే కార్పొరేట్లు చెల్లించే పన్నులు అధికంగా ఉండాలి. కాని పన్నుల్లో కార్పొ రేట్ల భాగస్వామ్యం కేవలం 30శాతం మాత్రమే. మిగిలిన 70శాతం టాక్స్ సాధారణ, మధ్యతరగతి ప్రజల నుంచి వసూలు చేస్తున్నారు. వ్యక్తిగత పన్నుల వసూళ్లు 19 శాతం పెరిగితే కార్పొరేట్ పన్ను వసూళ్లు 7శాతమే పెరిగాయి. ఇందుకు కారణం ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలే.*



డా॥కత్తి పద్మారావు

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి 28.2.2025న అసెంబ్లీలో 3,22,359,33 కోట్లతో బృహత్తరమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో మూలధన వసూళ్లు 1,0438280 కాగా, రెవెన్యూ వసూళ్లు 2,17,976,53, రెవెన్యూ వ్యయం 2,516:5గానూ పెంచారు. రెవెన్యూ లోటును 33,185,97, ద్రవ్యలోటు 79,926,90గా ఇలా ప్రకటించారు. ఇకపోతే రాష్ట్రబడ్జెట్ రూ. 3లక్షలకోట్ల మార్కును దాటడం ఇదే మొదటిసారి. రూ.48,341 కోట్లతో వ్యవసాయ బడ్జెట్‌ను ఆ శాఖమంత్రి కె. అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టారు. సంక్షేమానికి, అభివృద్ధికి, హామీల అమలుకు సమప్రాధాన్యమిస్తూ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని చేరుకునేందుకు బడ్జెట్లో విస్తృత కసరత్తు చేశారు. వైకాపా ప్రభుత్వ అస్తవ్యస్థ ఆర్థిక విధానాల వల్ల ఏర్పడిన సవాళ్లు ఇబ్బందులు అడుగడుగునా అడ్డుతగులుతున్నా వాటిని అధిగమిస్తూ రాష్ట్ర పునర్నిర్మాణానికి బాటలువేశారు. ఈ కేటాయింపుల్లో బి.సీ.ల సంక్షేమానికి 23,260 కోట్లు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖకి 13862 కోట్లు. పాఠశాల విద్యకి 31,806 కోట్లు. ఇంధనశాఖకి 13,600 కోట్లు. వ్యవసాయానికి 11,636 కోట్లు. ఆరోగ్యానికి 19,265 కోట్లు. సాంఘిక సంక్షేమానికి 10,909 కోట్లు, రవాణా శాఖకి 8,785 కోట్లు. జల వనరులకు 18,020 కోట్లు. నిజానికి ఈ అంకెలు ప్రభుత్వం ప్రకటించినవి ఎక్కువగా గాలిలో మేడలు కడుతున్నాయి. ఈ బడ్జెట్లు కార్పొరేట్ సంస్కరణలకు మాత్రం పెద్దపీట వేశారు. కూటమి వచ్చింది లగాయత స్వర్ణాంధ్ర విజన్2047ను భుజానికెత్తుకుంది. మోడీ ప్రభుత్వ వికసిత భారత్‌కు ఇది నకలు. బిజెపి ప్రవచించే వికాసం అదానీ, అంబానీలకేనన్నది బహిరంగ రహస్యం. అదే బాటన నడుస్తామని కంకణం కట్టుకున్న చంద్రబాబు ప్రభుత్వంలో లాభపడేది కార్పొరేట్లేనని బడ్జెట్‌ను చూస్తే అర్థమవుతుంది. విజన్ 2047 సాధనకు ఎంచుకున్న పి4తో సహా విధానాలన్నీ ప్రైవేటు కార్పొరేట్ల మేలు కోసమేనని పంటల ధరల స్థిరీకరణ నిధి రూ.300కోట్లు మాత్రమే కేటాయించి, వయబిలిటీ గ్యాప్ ఫండ్కు బడ్జెట్లో ప్రభుత్వం 2 వేల కోట్లు ప్రతిపాదించడంతోనే తెలిసిపోతుంది. బడ్జెట్ అనగానే ప్రజలు ఎంతో ఆశిస్తారు. ముఖ్యంగా స్త్రీలు వారు ఆంధ్రదేశంలో ఉచిత బస్సు సౌకర్యం కోసం ఎదురు చూస్తున్నారు. అటు తెలంగాణలోను ఇటు కర్ణాటకలోను స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం వుంది. ఆంధ్రప్రదేశ్లో కూలీకెళ్ళే స్త్రీలు ఎంతోమంది ఆటోల్లో కుక్కబడి యాక్సిడెంట్స్ జరిగి మరణిస్తున్నారు. ఉచిత బస్సు సౌకర్యం వుంటే ఊర్లో పనుల్లేవు కాబట్టి వారు ఇతర ఊర్లు ఎక్కువ వెళుతున్నారు. ఇక తమ పిల్లల్ని చదివించుకోవటానికి తల్లి దీవెన మీద ఎక్కువగా ఆశ కలిగి చూస్తున్నారు. అటువైపు కూడా కేటాయింపులే కాని భరోసా కనబడలేదు. ప్రభుత్వం ఎక్కువగా ఈ బడ్జెట్‌ను పూర్తిచేయడానికి పన్నులు పెంచటం మీద ఆధారపడుతుంది. ప్రభుత్వ ఆస్తులు కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టడంలో ఎక్కువ ఆలోచిస్తుంది. ప్రజల్ని త్రాగుడులో ముంచి 27 వేల కోట్లు సంపాదిస్తున్నామని చెపుతున్నారు. దానివల్ల కుటుంబ వ్యవస్థ భగ్నమైవుంటుంది. నిజంగా గంజాయి హైస్కూల్ దశకు వెళ్లడం వేలమంది గంజాయికి బానిసలవడం సమాజాన్ని విస్మృగోలుపుతుంది. నిరుద్యోగ భృతి కోసం ఎదురు చూస్తున్నారు. స్త్రీలు భూమి కొనుగోలు పథకం కోసం ఎదురు చూస్తున్నారు. ఇదివరకు ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా భూమిని పంచారు. ఇప్పుడు బడ్జెట్లో ఆ కేటాయింపులే లేవు. ఇకపోతే ప్రభుత్వం 33,000 కోట్ల రెవెన్యూ లోటును 79000 కోట్ల ద్రవ్యలోటును పూడ్చుకోవడానికి రిజిస్ట్రేషన్స్ రేట్లు భారీగా పెంచేసారు. ఇకపోతే బడ్జెట్లో సామాజిక స్పృహ మానవతా స్ఫూర్తి, కరుణభావం, జీవన వ్యవస్థల అభివృద్ధిలకు సంబంధించిన ప్రణాళిక లేదు. స్త్రీల వ్యాపారాలు పెంచుకోవాలనే దృష్టితో తినుబండారాలు, వస్త్రాలు, వస్తువులు అమ్మేవారి సంఖ్య పెరిగింది. వారికి ఇదివరకు ఆసరా వుండేది, ఇప్పుడైతే ఏమీ లేవు, స్త్రీలుకేవలం నాట్లు, కోతలు, కలుపులు, మిరపకాయలు వలపటం, పత్తి తీయడం వంటి పనుల మీదే ఆధారపడి బ్రతుకుతున్నారు.



కుటీర పరిశ్రమలు లేక వస్తు సృష్టి ఆంధ్రదేశంలో తగ్గిపోయింది. పిల్లలు ఆడుకునే బొమ్మలు కూడా చైనావి కొనుక్కుంటున్నారు. రాష్ట్రంలో సాంకేతిక విప్లవం లేదు. ఇకపోతే మధ్య తరగతి కూడా జీవన సంక్షోభంలో వుంది. భారతదేశ వ్యాప్తంగా వున్న కార్పొరేట్ విధానాలే రెండు తెలుగు రాష్ట్రాల మీద బలంగా పడిందని విశ్లేషకులు ఇలా అంటున్నారు. దేశంలోని70శాతం సంపద అంతా కార్పొరేట్ల చేతుల్లోనే ఉంది. దేశంలో ఆర్థిక అసమానతలు తగ్గాలంటే వ్యక్తిగత పన్నులకంటే కార్పొరేట్లు చెల్లించే పన్నులు అధికంగా ఉండాలి. కాని పన్నుల్లో కార్పొరేట్ల భాగస్వామ్యం కేవలం 30శాతం మాత్రమే. మిగిలిన 70శాతం టాక్స్ సాధారణ, మధ్యతరగతి ప్రజల నుంచి వసూలు చేస్తున్నారు. వ్యక్తిగత పన్నుల వసూళ్లు 19 శాతం పెరిగితే కార్పొరేట్ పన్ను వసూళ్లు 7శాతమే పెరిగాయి. ఇందుకు కారణం ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అను కూల విధానాలే. ఉదాహరణకు 2019 సెప్టెంబర్‌లో కార్పొ రేట్ పన్నును 30శాతం నుంచి 22 శాతానికి తగ్గించారు. కార్పొరేట్లు తాము చట్టబద్ధంగా మినహాయింపు పొందిన పన్ను మొత్తాన్ని పెట్టుబడులు పెడతారని, ఉద్యోగాలు కల్పిస్తారని ప్రభుత్వం ఆశించింది. కాని అది జరగలేదు సరికదా వారు తమ ఖజానాలు నింపుకున్నారు. గత దశాబ్దంలో తీవ్రమైన ద్రవ్యోల్బణం రీత్యా మధ్యతరగతి ఆదాయాలు పెరగలేదు. చౌకబారుగా ప్రభుత్వ రంగ సంస్థలను వారికి అమ్మడమో, లీజుకు ఇవ్వడమో చేశారు. అధిక ధరలతో మధ్యతరగతి, సామాన్యులు పూర్తిగా ఆర్థికంగా దివాలా తీశారు. రూ.కోటి యాభై లక్షల కోట్లు విదేశీ పెట్టుబడులు మన దేశంనుంచి ఇటీవల ఉపసంహరించుకున్నారు. గడిచిన మూడు నెలల్లో రూ.70,000 కోట్ల విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ జరిగింది. బ్యాంకులకు లక్షల కోట్లు ఎగ్గొట్టిన కార్పొరేట్ సంపన్నులను ప్రభుత్వం ఏమీ చేయడం లేదనే ఒక అభిప్రాయం ప్రజలందరిలో నెలకొనిఉన్నది. ముఖ్యంగా వృత్తులు దెబ్బతిన్నాయి. గేదెలు మేపుకుందామంటే ఎక్కడ పచ్చిక బీళ్లు లేవు. క్షీరవిప్లవం బాగా దెబ్బతింది. స్మశానం స్థలం లేక పూడ్చిన వారిమీదే మళ్లీ పూడుస్తున్నారు. బి.సి.ల్లో చాలా కులాల్లో ఆడపిల్లల్ని ఎక్కువగా చదివించలేక బాల్య వివాహాలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్లో తెలుగుభాషకు 10 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇంతవరకు తెలుగు అకాడమికి, సొంత ప్రెస్ లేదు, సొంత ప్రింటింగ్ లేదు. తెలుగు భాషాభివృద్ధికి కేటాయింపులు లేవు. కూరగాయలు పండించటానికి స్థలం లేక మురుగుకాలవల్లో పండిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా ఉపాధి హామీ పథకాన్ని నిర్లక్ష్యం చేశారు. దానివల్ల గ్రామాల్లో పనిలేక గ్రామాలకు గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. కర్నూలు జిల్లా అయితే 50శాతం ప్రజలు వలసబాట పట్టారు. భారతదేశంలోనే అనేక నదులు కూడా మూఢాచారాల వలన మురికి కూపాలు అవుతున్నాయి. కొన్ని నదుల్లోని నీళ్ళు స్నానానికే పనికిరాని పరిస్థితికి వచ్చాయి. నిజానికి ప్రకృతి వైపరీత్యం పర్యావరణ విధ్వంసం దళితుల్లో, గిరిజనుల్లో జీవన సంక్షోభానికి కారణమవుతుందని సామాజిక విశ్లేషకులు ఇలా చెపుతున్నారు. మన దేశంలో సంభవిస్తోన్న పర్యావరణ దుర్వినియోగం, ధ్వంసాన్ని అర్థం చేసుకునేందుకు నాలుగు కీలక అంశాలున్నాయి. మొదటిది పర్యావరణ వినాశనాలలో వేటికీ వాతావరణ మార్పుతో సంబంధం లేదు. అసంబద్ధంగా రూపొందించి, అమలు పరుస్తున్న ఆర్థికవిధానాల ఫలితాలే ఆ విధ్వంసాలు. అనియంత్రిత మైనింగ్ కార్యకలాపాలు, విచక్షణారహితంగా పర్యాటక కేంద్రాల పెరుగుదల, అధ్వాన్న రహదారులు తరచు కొండచరియలు విరిగి పడడానికి కారణమవుతున్నాయి. మూడోది కాలుష్యం, పర్యావరణ ధ్వంసం కారణంగా కష్టనష్టాలను ప్రధానంగా ఎదుర్కొంటున్నది పేద ప్రజలే. మొత్తం ప్రజానీకం శ్రేయస్సుకు, వ్యక్తి శ్రేయస్సుకు పార్లమెంటరీ ప్రభుత్వమే ఉత్తమమైనదని ప్రణాళిక ప్రతిపాదించింది. పాలకులకు అంబేద్కర్ పాలనా సూత్రాలే పునర్జీవన సూత్రాలు ఆ మార్గంలో నడుద్దాం. ●

# చట్టంతోనైనా ఆట కట్టేనా!

'నా నాటికి తీసికట్టు నాగం భొట్లు' అన్న చందాన దేశంలోబహుళ అంతస్తుల లిఫ్ట్‌లలో చిక్కుకుని మృతిచెందిన సంఘటనలు పెరుగుతున్నాయి. ప్రధానంగా ముంబయి,హైదరాబాద్, కలకత్తా, ఢిల్లీ, థానే, పూనే వంటి మహానగరాల్లో లిఫ్టులు కూలిన ప్రమాదాల్లో చనిపోయిన ఉదంతాలు నమోదయ్యాయి. బోరుబావిలో పడిపోయిన పసివాడిని బయటికి తీయడం ఎంత కష్టమో, ఎలివేటర్ల మధ్యలో చిక్కుకుని విలవిలలాడుతున్న వారిని ప్రాణాలతో గట్టెంకించడమూ అంతేకష్టం. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన రెండు దుర్ఘటనలోనూ ఎలివేటర్ల మధ్య కూరుకుపోయిన వారి ప్రాణాలను కూడా కాపాడలేకపోయిన వ్యవస్థ మనది. ఈ ప్రమాదాల స్థాయి అలాంటిది. స్థూలంగా లిఫ్ట్‌లలో పనితీరు, నాణ్యత లేమి, నాసిరకం భాగాల వినియోగం వంటి అంశాలను ప్రధాన కారణంగా చెప్పుకుంటున్నా మానవ తప్పిదాల స్థాయి కూడా అంతే స్థాయిలో గమనించవచ్చు. తాజాగా సోమవారం రాత్రి తెలంగాణలోని సిరిసిల్ల కొత్త బస్టాండ్ వద్ద అపార్ట్మెంట్ లిఫ్ట్ డోర్ లాగానే ఓపెన్ కావడంతో మూడో అంతస్తులో ఉన్న గంగారం లిఫ్ట్ వచ్చింది అని భావించి అందులో ఎక్కడంతో 3వ అంతస్తు నుంచి గ్రౌండ్‌ఫ్లోర్‌కి పడిపోయారు. చికిత్సకు స్పందించలేదు. ఇంతకుముందు ఆరేళ్ల బాలుడు ఎలివేటర్ షాఫ్ట్‌కు గోడకూ మధ్య ఇరుక్కుపోయి మరణించాడు. ఈ రెండు సందర్భాల్లోనూ ప్రమాదం జరిగిన తీరు హృదయ విదారకం. రెండు రోజుల క్రితం ఒక స్కూలు లిఫ్టులో 13మంది ఎక్కగా బరువు ఎక్కువై వైర్ తెగి లిఫ్ట్ కిందకు పడిపోయి అందులో ఆరుగురికి గాయాలు తగిలాయి. తరచూ జరుగుతున్న లిఫ్ట్ ప్రమాదాలు నిర్వహణ లోపాల వల్లనే అని తెలిసినా వాటిపై ఏ ప్రభుత్వ శాఖా పర్యవేక్షణ చేయలేకపోతోంది. తెలంగాణ ఎలివేటర్స్, ఎస్కలేటర్స్ అసోసియేషన్ లెక్కల ప్రకారం ప్రస్తుతమున్న లిఫ్టులలో 20 శాతం మాత్రమే బిఐఎస్ ప్రమాణాలను పాటించి నిర్మితమైనవని చెప్పాలి. తెలుగు రాష్ట్రాల్లోనూ లిఫ్ట్‌ల విషయంలో ప్రత్యేక అధ్యయనం చేయాల్సిన ఆవశ్యకత ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంధన శాఖ ప్రతిపాదించిన ముసాయిదా చట్టం చట్టరూపం కాలేదు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ లిఫ్ట్‌ఆక్ట్ 2015 రూపొందించు కున్నా ఆ చట్టం అటకెక్కింది. ఎవరికీ దానిపై స్పష్టత లేదు. ఇప్పుడు తాజాగా జరుగుతున్న లిఫ్ట్‌ల ప్రమాదాలను, కారణాలను అధ్యయనం చేసిన తర్వాత ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు, ఎస్కలేటర్ల బిల్లు 2025ను అందుబాటులోకి తేవాలని ఆ ప్రభుత్వం యోచిస్తోంది. లిఫ్టు, ఎస్కలేటర్లతో కొన్ని సందర్భాల్లో ఎదురవుతున్న అనర్థాలను దృష్టిలో ఉంచుకుని వృద్ధులు, మహిళలు, దివ్యాంగులతో పాటు ప్రజలకు మరింత భద్రత కల్పించేలా నిబంధనలు అమలు చేయాలనే యోచనలో ఉంది. విస్తరిస్తున్న పట్టణీకరణతోపాటు వేగంగా నిర్మాణమవుతున్న బహుళ అంతస్తుల భవనాలు, ఆస్పత్రులు, వ్యాపార సముదాయాలు, హోటళ్లు, షాపింగ్ మాల్స్‌ను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు, ఎస్కలేటర్ల బిల్లు 2025ను రూపొందించారు. కొత్త బిల్లు చట్ట రూపం దాల్చితే లిఫ్టులు, ఎస్కలేటర్ల ప్రమాదాలను చాలా వరకు కట్టడి చేయవచ్చు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఎస్కలేటర్ల బిల్లును 2024లోనే తీసుకొచ్చింది. దానిని అనుసరించి వారు లేరు. పైగా అవేవీ అరుదైన ఘటనలుగా ప్రభుత్వాలు కొట్టిపడేయడం వల్లనే, ఇలాంటి ప్రమాదాలను అరికట్టలేకపోతున్నారు. ఇలాంటి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నగరాల్లో వాటివల్ల సంబంధించి అవగాహన చట్టాలున్నా వాటిని పట్టించుకునేవారు లేరు. అమలు జరిపే వారులేరు. తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్, హర్యానా, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో లిఫ్టులు రక్షణకు సంబంధించి ప్రత్యేక చట్టాలున్నాయి. దేశంలోని 15 రాష్ట్రాల్లో లిఫ్టులు, ఎస్కలేటర్ల చట్టాన్ని ఇప్పటికే అమలు చేస్తున్నారు. అలా అని ఆయా రాష్ట్రాల్లో ఎలివేటర్‌కు సంబంధించిన ప్రమాదాలు నిలిచిపోయాయని చెప్పలేం. తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో అమల్లో ఉన్న చట్టాన్ని పూర్తిస్థాయిలో అధ్యయనం చేసిన తరువాతే ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు బిల్లు 2025ను రూపొందించి చట్టసభల్లో ప్రవేశపెట్టినట్లు సంబంధిత మంత్రి చెప్పారు. విస్తృత ప్రజా ప్రయోజనాలతో పాటు అతి ముఖ్యమైన పౌరుల భద్రత దృష్ట్యా బిల్లును చట్ట రూపంలోకి తీసుకొచ్చి అమలు చేయడానికి సిద్ధపడుతోంది. అమలులో విధి విధానాలను స్పష్టంగా పేర్కొంటే తప్ప అధికారులు ముందుకు అడుగు వేయలేరు. ముంబైలో 2023లో జరిగిన లిఫ్ట్ ప్రమాదం తర్వాత ఇకపై ప్రతి 20 ఏళ్లకు ఎలివేటర్లు సమూలంగా మార్పించాలని బిఐఎస్ ప్రమాణాలు కలిగిన లిఫ్ట్‌లనే ఏర్పాటు చేసుకునేటట్లు భవన, అపార్టుమెంటుల యాజమాన్యాన్ని ఆదేశించాలని నిర్ణయించింది. కానీ మూడు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసినవి కూడా ఇంకా మనుగడలోనే ఉన్నాయి. అందుకే దుర్ఘటన జరిగాక కానీ ప్రభుత్వాలు మేల్కొన్న లేకపోతున్నాయి. అసలు సమస్య ఇక్కడే వస్తోంది. తెలంగాణ ప్రధాన పట్టణాలలో అంతకంతకూ బహుళ అంతస్తుల భవనాలు పెరిగిపోతున్న నేపథ్యంలో తప్పనిసరిగా ఎలివేటర్‌ల భద్రత, నిర్వహణకు సంబంధించి అనుమతులు, అజమాయిషీ వంటి అన్ని అంశాలపై సమగ్ర చట్టం తేవాల్సిన అవసరముంది.

సంబంధి కాకపోయినప్పటికీ ఎవరు మిత్ర భావంతో మసలుతున్నాడో అతడే బంధువు. అతడే మిత్రుడు. అతడే గతి, అతడే ఆశ్రయం.



గోల్డ్‌స్మిత్

అంధుని చేతికి ఆసరాగా ఊతకర్ర ఎంత అవసరమో ఆపదలో ఉన్న వారికి ధైర్యం అంత అవసరం.



రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



## చెక్ డ్యాంల మరమ్మతులు చేపట్టాలి!

గతవైకాపా పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెక్ డ్యాంలు ఎటువంటి మరమ్మత్తులకు నోచుకోక పూర్తిగా శిథిలం అయిపోయాయి. ఫలితంగా భూగర్భజలాలు అడుగంటిపోయాయి. ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో చెక్ డ్యాంలు శిథిలమై, నీటి నిల్వ సామర్థ్యాన్ని పూర్తిగా కోల్పోవడంతో వన్య ప్రాణులు జనావాస ప్రాంతాల్లోకి చొచ్చుకురావడం చూస్తున్నాం! రాష్ట్రప్రభుత్వం తక్షణం ఉపాధిహామీ పథకం నిధులతో చెక్ డ్యాంల పునరుద్ధరణ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ క్రింద దాదాపు ఏడు వందల అరవై కోట్లరూపాయలు ఖర్చుపెట్టకుంటే ఈ మాసాంతానికి మురిగిపోయే పరిస్థితి ఉంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దీనిపై తక్షణం దృష్టిపెట్టాలి. ఈ నిధులను చెక్‌డ్యామ్‌ల మరమ్మత్తులకు, నిర్మాణానికి వినియోగించితే ఎన్నో విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

## జమిలి ఎన్నికలు?

**నేడు** జాతీయ స్థాయిలో జమిలి ఎన్నికలు అంశంపై చర్చలు జరుగుతున్నాయి. ఎన్నికల సంస్కరణలను చేపట్టడం చేత కాని పాలకులు, జమిలిగురించి దూకుడుగా ముందుకుపోవాలనిచెప్పటంసరికాదు. 75సంవత్సరాలుగా ప్రజాస్వామ్యం అమలు ఆటుపోట్లకు గురవుతున్నది. అవినీతి వంద శాతం ప్రబలిన దశను సరిచేయలేని అసమర్థత అన్ని పార్టీల్లోనూ నెలకొంది. న్యాయవ్యవస్థ కోట్లకేసులను పరిష్కరించలేకపోయింది. రక్షణ వ్యవస్థ ప్రజలను, సరిహద్దులను రక్షించలేని స్థితిలోఉంది. సత్వరసమస్యలు రైతుకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు చేయడం,ఎన్నికల సంస్కరణలు, న్యాయ వ్యవస్థ ప్రక్షాళనలు మాత్రమే. జమిలి ఎన్నికలు కాదు.

-డా॥రావెళ్ల వెంకట రామారావు, ఖమ్మం

## సురక్షితమైన నీటిని అందించాలి

**పేద** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు పౌష్టికాహారమైన భోజనాన్నిఅందించాలనేలక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టారు. అలాగే విద్యార్థులకు సురక్షిత తాగునీరు అందజేసేందుకు నాడునేడు పథకంకింద శుద్ధజలం ప్లాంట్లు ఏర్పాటుచేశారు. అవి మరమ్మతులకు గురవుతున్నాయి.

-సి. చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు జిల్లా

## అర్బన్ నక్సలైట్ల ప్రవేశం

**అడవుల్లో** సంచరించే నక్సలైట్లు అంతరించి పోతుంటే జనారణ్యాలలో వారు అవతరిస్తున్నారని సాక్షాత్తూ ప్రధాన మంత్రి మోడి గారే ఈ మధ్య రహస్యాన్ని బయట పెట్టారు. వీరిని అర్బన్ నక్సలైట్లని నామకరణం కూడా చేసేసారు. వీరిపాత్ర ఎంతో ప్రజలకు కూడా తెలియ పరిస్తే బాగుంటుది. ప్రజలకు జ్ఞానోదయం కూడా కలుగుతుంది. ఈతరహా నక్సలైట్లు ప్రజలను ప్రభుత్వం మీదకు చీటికిమాటికి వెళ్లగొట్టి అరాచకం సృష్టించేటట్టు చేయాలా? వీరికి తుపాకులు, ఇతర మారణాయుధాలు సరఫరా చేస్తారా. జీవితాలు దుర్భరంగా గడుస్తున్నాయి. రోజంతా వళ్లు హూనం చేసుకుంటే తప్ప రోజు గడవడం లేదు. రోజూ వార్తలను వినేవారికి, చదివేవారికి ఈ కొత్త తత్వం బోధపడటం లేదు. ప్రశాంత జీవితం గడుపుదామనే వారి అంతరంగాల్లోకి అనవసరపు కామెంట్లు చేయవద్దు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## అభివృద్ధి ప్రణాళిక అవసరం

కేంద్రం డీలిమిటేషన్ మీద చాలా తొందరలో అడుగులు తడబడకూడదు. అయితే ఒకే ప్రాంతానికి సంబంధించిన అభివృద్ధి కాముక ప్రణాళిక అమలుచేయాలి అని కేంద్రం ఉవ్విళ్లూరుతున్నట్టు ఉంది. ఇది దేశ సమగ్రాభివృద్ధికి ఎంతమాత్రం శ్రేయస్కరం కాదు. జానాభా అనేది దేశానికి అవసరమే కానీ అదే సర్వస్వంకాదు. మరోవైపు ఆ జానాభాను ఉపయోగించి సాధించిన సామాజిక ఆర్థిక అభివృద్ధిని కూడా గణించాలి. ఎక్కువ మంది ఎంపీలు ఉన్నప్పటికీ ఉత్తరప్రదేశ్, బీహార్‌లాంటి రాష్ట్రాలు అనుసరించిన ప్రణాళికల తప్పులు తడక వల్ల అభివృద్ధిని సాధించలేకపోయాయి. అది ఆరాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన ఫలితం అయితే జానాభా ఆధారంగా మాత్రమే చేస్తే రాజకీయ అసమానతలకు దారితీసే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

## చీటింగ్ కేసులు

గ్రామాలలో రోజురోజుకు అమాయక ప్రజలను మోసం చేసే నాయకులను పోలీసులుగుర్తించి తగిన కఠినమైనశిక్షలు విధించాలి. ఉద్యోగాలు ఇప్పిస్తామని అప్పుగా తీసుకున్న డబ్బులను తిరిగి ఇవ్వడంలో చాలామంది ఇబ్బందులకు గురి చేస్తున్నారు. బాధలుపెడుతున్నారు. బాండ్ పేపర్లురాసి ఇచ్చి కూడా మోసం చేస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తేపట్టించుకోవడం లేదు. వీరిపై పోలీసు శాఖ తగిన చర్యలు తీసుకోవాలి.

-రాపాక, రవీందర్,జనగాం

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విద్యారంగాన్ని గాడిలో పెట్టలేరా?

చిట్టెడ్డి కృష్ణారెడ్డి

తెలంగాణ పోరాటం ఉధృతంగా కొనసాగినప్పటినుంచి, నేటి వరకు విద్యారంగం అనేక సమస్యల సుడిగుండంలో చిక్కుకొని, ఉపాధి అవకాశాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. 2014 నుంచి2024 వరకు రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 7 శాతం నుంచి 8 శాతం మధ్యలో మాత్రమే నిధుల కేటాయింపు జరుగుతుంది. ఉచిత అల్పాహారం (23లక్షల విద్యార్థులకు),మధ్యాహ్న భోజన పథకాలు, ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన, మౌలిక సదుపాయాల కోసం కొంత ప్రయత్నం ప్రతి సంవత్సరం జరుగుతున్నప్పటికీ కూడా, విద్యారంగంలో గుణాత్మకమైన మార్పు నేటికీ కనిపించడం లేదు. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాలవరకు తీవ్రమైన అధ్యాపకుల కొరతతో విద్యావ్యవస్థ పూర్తిగా గాడి తప్పిపోయింది. 2665 పాఠశాలలను అభివృద్ధి చేయడానికిగాను 7289.54 కోట్లు నిధులు కేటాయింపు జరిగివిద్యుత్, త్రాగునీరు మరుగుదొడ్లు లాంటివైన కొంత పురోగతి సాధించినా, వాటిని పూర్తిగా పరిష్కరించలేదు. గత రెండు దశాబ్దాలుగా రకరకాల కారణాలు, సమస్యలతో విద్యారంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయకపోవడంతో విద్యార్థులభవిష్యత్తు చీకటిమయం అయిపోతుంది. విశ్వవిద్యాలయాలలో అధ్యాపకుల నియామకాల కోసం ఉమ్మడి బోర్డును ప్రకటించి ఖాళీలను భర్తీ చేస్తామని గత ప్రభుత్వం ప్రకటించి, దానిని పూర్తి చేయక వెళ్లిపోయింది. నేటి అధికారులున్న ప్రభుత్వం ఆ దిశగానే ఆలోచనలు చేస్తున్నట్టు అనిపించినా, ఆచరణలో ఆమడ దూరంలో ఉండటం విచారకరం. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024 సెప్టెంబర్‌లో తెలంగాణ విద్యా కమిషన్ రెండేళ్ల కాలానికి ఏర్పాటు చేయడం జరిగింది. విద్యారంగం లో సంస్కరణలు మౌలిక సదుపాయాల అభివృద్ధికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా కమి షన్ పనిచేస్తుందని పేర్కొన్నప్పటికీ, నేటికీ ఆ కమిషన్కు అవసరమైన ఆర్థిక వెసులుబాటు కానీ, పూర్తిస్థాయి అధికా రులు కానీ లేకపోవడంతో ఆశించిన



మేరకు పురోగతి సాధించలేదు. తెలంగాణ రాష్ట్రఅభివృద్ధిలో మానవ వనరులపాత్ర చాలా కీలకమైనది. రాబోతున్న ఆర్థిక సంవత్సర బడ్జెట్లో విద్యా కమిషన్‌కి భారీగా నిధులు సమకూర్చి, అధ్యాపకుల నియామకాల బాధ్యతను కూడా విద్యాకమిషన్‌కి అప్పగించి, గుణాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టవలసిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలు కనీసం కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్రీయ విద్యాలయాలు (కె.వి), నవోదయ పాఠశాలలతో పోటీపడే విధంగా సమూల మార్పులు చేయవలసిన అవసరంఉంది. అదే విధంగా కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఐఐటీలు, ఐఏఎం సెంట్రల్ యూనివర్సిటీలతో పోటీపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలలో సరికొత్త కోర్సులతో పాటు, ఖాళీగా ఉన్న అధ్యాపకుల ఉపాధ్యాయేతర సిబ్బందిని తక్షణంపూర్తి చేయాల్సిన బాధ్యత ఉంది. దాదాపుగా రెండు సంవత్సరాలుగా కనీస నిధులకు నోచుకోని ఈ రంగానికి, పెద్ద ఎత్తున నిధులను సమకూర్చి రాష్ట్రయువత భవిష్యత్తును కాపాడడమే కాకుండా, ఆర్థిక అభివృద్ధిలో దేశంలోనే ముందు వరుసలో ఉండడానికి కృషి చేయాలి. కాబట్టి ఇప్పటికే డిగ్రీలు పొందినటువంటి విద్యార్థులకు నైపుణ్యాలను పెంపొందించడం కోసం స్కిల్ యూనివర్సిటీకి నిధులతోపాటు అవసరమైన సిబ్బందిని ఏర్పాటుచేసి శిక్షణ కార్యక్రమాలను వేగంగా అమలు చేయాల్సిన తక్షణ అవసరం కూడాఉంది. హైదరాబాదు నగరంలో అమీర్పేట్‌కి అమీర్పేట్ యూనివర్సిటీగా పేరు ఉంది. ఎందుకంటే అక్కడ ఎంతోమంది సాఫ్ట్‌వేరు కోర్సులను మార్కెట్ కనుగుణంగా నేర్చుకొని దేశంలోనే కాదు వివిధ దేశాల్లో ఉపాధి పొందడం జరిగింది. అక్కడికెళ్లి హాస్టల్లో ఉండి, కోచింగ్ ఫీజుకట్టలేని పేద మధ్యతరగతి ప్రజలందరికీ కూడా స్కిల్ యూనివర్సిటీ ప్రత్యామ్నాయంగా ఎదిగి, నిరుద్యోగ యువకులందరికికూడా మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించాల్సినటువంటి బాధ్యత ఈ ప్రభుత్వం పైనఉంది. కాబట్టి రాబోయే బడ్జెట్లో నైనా విద్యారంగానికి 15శాతం నిధులనుకేటాయించి, విద్యా కమిషన్లను మరింత బలోపేతం చేసి, విద్యావ్యవస్థను గాడిలో పెట్టాల్సిన గురుతర బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ●

# పరువు హత్యల కట్టడికి సంస్కరణలు అవసరం

కిరణ్ ఫిషర్

ప్రపంచ దేశాలలో మన భారత దేశం విభిన్నంగా ఉంటుంది. ఇక్కడ వివిధ రకాల కులాలు, మతాలు, వర్ణాలు ఉంటాయి. అయితే భారత దేశంలో అనాదిగా ఒక పెద్ద కులం ఇంకో కులాన్ని తక్కువగా చూడటం మనం చూస్తుంటాము, అది అందరికీ తెలిసిన విషయమే! అయితే గత ఆరేళ్ల క్రితం పరువు హత్యపేరుతో ప్రణయ్ అనే అబ్బాయి ఒక ఎక్కువ కులం అమ్మాయిని పెళ్లి చేసుకున్న కారణంగా అమ్మాయి వాళ్ల తండ్రి జీర్ణించుకోలేకపోయాడు, సూపరి ఇచ్చి మరీ వేరే రాష్ట్రం నుంచి మనుషులను తీసుకువచ్చి చంపించాడు. ఈ నెల10 తారీఖున నల్గొండ జిల్లా కోర్టు వాళ్లకు శిక్షలు విధించడం జరిగింది. ఈ తీర్పులో బాధితులకు న్యాయం జరిగినట్టే అని సమాజం భావిస్తుంది! అసలు శిక్షలు విధిస్తే న్యాయం అందుతుందా! సమాజంలో దీని ద్వారా మార్పు వస్తుందా! పరువు హత్య సమాజంలో సామాజిక రుగ్మతగా చెప్పవచ్చు. ఇది ఒక కుటుంబంలో వ్యక్తి, ఆ కుటుంబ సభ్యులకు మచ్చ తెచ్చిన, పరువు పోగొట్టిన వాళ్ల బంధువులు గాని, కుటుంబ సభ్యులు కానివారిని చంపిచడం కానీ చంపడం కానీ చేసినట్లయితే అది పరువు హత్యగా చెప్పవచ్చు. ఇది ఎన్నో ఏళ్లుగా మన దేశంలో కొనసాగుతుంది. ఇది సామాజిక, మత, కుల, వారి కుటుంబ పరువులపై ఆధారపడి ఉన్నది, నేటికీ హత్యలు జరుగుతూనే ఉన్నాయి. పరువు హత్యలు ముఖ్యంగా కులాంతర పెళ్లిళ్లు, అక్రమ సంబంధాలు వంటి వల్లనే జరుగుతున్నాయి. దేశంలో నేషనల్ క్రైమ్ బ్యూరో డేటా ప్రకారం 2019 - 2020లో 25 హత్యలు, 2021 లో 33 హత్యలు నమోదు అయ్యాయి. ఇంకా వెలుగులోకి రానివి చాలనేఉన్నాయి. వాస్తవానికి పరువు హత్యలు జరగడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. అందులో ఒకటి కుల వ్యసం. మన దేశంలో ఎన్నో కులాలు దొంతరులుగా ఉన్నాయి. ఒక కులం ఇంకో కులానికి చెందినవారితో పెళ్లిళ్లు చేయరు. వారి వారి కులాలలో మాత్రమే పెళ్లిళ్లు చేసుకోవడం జరుగుతుంది. అయితే మారుతున్న కాలానికి ఎంతో మంది కులాంతర వివాహాలు చేసుకుంటున్నారు. దాని ద్వారా కూడా హత్యలు జరుగుతూనే ఉన్నాయి. నిజానికి నేటికీ అమ్మాయిల ఒప్పందం లేకుండా ఆమె హక్కును లెక్క చేయకుండా వాళ్ల కుటుంబ సభ్యుల పరువుపైనే ఇంకా పెళ్లిళ్లుజరుగుతున్నాయి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. నిజానికి కొన్ని డామినెంట్ కులాలు కింది కులాల వాళ్ళు పెద్ద కులం వాళ్ళని పెళ్లి చేసుకుంటే అది జీర్ణించుకోలేక కొన్ని రకాల నేరాలు చేయ



డం మనం చూస్తున్నాము. అందులో చంపే వరకు అయిన వెనుకకు వెళ్లే ప్రసక్తే లేకుండా ఉంటారు. అంటే వాళ్ళ కుల నియమాలకు భంగం వాటిల్లటం ద్వారా ఇలా జరుగుతున్నాయి. ఉదాహరణకు నార్త్ ఇండియాలో జరిగే "కాప్ పంచాయతీ"లుగా చెప్పవచ్చు. సోషల్ స్టేటస్ కూడా ఒక కారణంగా ఉంది. పరువు హత్యను మర్డర్‌గా పరిగణించడం జరుగుతుంది. సెక్షన్ 299, 304 ఇండియన్ పీనల్ కోడ్ (ఇప్పుడు బిఎన్ఎస్ సెక్షన్ 100, 101,103,104,106) వివరించడం జరుగుతుంది. ఐపిసి 307 కూడా అటెంప్ట్ మర్డర్ కూడా 10 ఏళ్ల వరకు శిక్ష విధించడం జరుగుతున్నది. ఐపీసీ 34,35 కూడా వివరించడం జరిగింది. అయితే లా కమిషను 242 (2012) రిపోర్ట్ కూడా పూర్తిగా చెప్పింది. లతా సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ 2006 కేసులోపరువు హత్యలపై సుప్రీం కోర్టు పూర్తి స్థాయిలో ఖండించింది. కులాంతర వివాహం చేసుకున్నవారికి పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలి అని, పెళ్లి చేసుకున్న వాళ్లను ఇబ్బందులకు గురి చేస్తే తీవ్రమైన శిక్షలు ఉంటాయని చెప్పింది. మరో కేసులోకూడా స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ వర్సెస్ కృష్ణ మాస్టర్ కేసు 2010లో కూడా పరువు హత్యలు చేసిన వారికి జీవిత ఖైదు విధించడం జరిగింది. శక్తి వాహిని కేసు 2018లో సుప్రీం కోర్టు తేల్చి చెప్పేసింది పరువు హత్యలు ప్రాథమిక హక్కులను భంగం కలిగిస్తుందని, వీటిపై బలమైన శిక్షలుఅమలు చేయాలని చెప్పింది. ఇందుకు ముందుగా సమాజంమారాలి. కులం, మతం, ప్రాంతం, లింగం, అసమానతలపై ఇతరులను దూషించడం వంటివి చేయకూడదు. సమాజంలో రోజురోజు మారుతున్న కాలానికి ఇంకా కులం ఆచారం పరువు వంటివి పట్టుకొని వేలాడొద్దు. చట్టం ముందు అందరూ సమానులే అనే భావన రావాలి. మనిషికి విలువ ఉండాలి. పరువు హత్యల వల్ల రెండు కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఉంటాయి. దాని ద్వారా కుటుంబ సభ్యులు ఎంతో మానసిక వేదనకు గురి అవుతారు. సమాజంలో సామాజిక మార్పు అవసరం. అదేవిధంగా చట్టాలు కూడా బలంగా చేయాలి. శిక్షలు వెంటనే విధించాలి. ముందస్తుగా కులాంతర వివాహం చేసుకున్న వారికి రక్షణ ప్రభుత్వం కల్పించాలి. జీవించే హక్కుకు భంగం కలగకుండా చూడాలి. గొప్పగొప్ప వాళ్లు పరువు హత్యలకు పాల్పడితే రాజకీయంగా వారిని పోటీచేసే అర్హత నుండి తీసేయాలి. కులం ఆధారంగా ఉన్నచట్టాలను ఇంకా కఠినతరం చేయాలి. చట్టాలను కూడా నిర్వీర్యం చేయకుండా,దానిని మంచికేవాడాలి. ప్రత్యేక వివాహ చట్టం 1954 రిజిస్ట్రేషన్ కూడా ఒక నెల నుండి ఒక వారానికి తగ్గించేవిధంగా సంస్కరణచేయాలి. అదేవిధంగా పెళ్లిచేసుకున్న వారికి పోలీస్ ప్రొటెక్షన్ కల్పించాలి. అటు ప్రభుత్వం ఇటు సమాజం పరువు హత్యను ఖండించాలి. మెరుగైన సమాజం కోసం వెతకాలి! ●

## వాణిజ్య రంగాల రక్షణకు చట్టం గురించి ప్రస్తావించిన ఎంపి మాగుంట



**ఒంగోలు టౌన్, మార్చి 12, ప్రభాతవార్త**
దేశంలో వాణిజ్య రంగాల రక్షణకు చట్టం అవసరం, ఏర్పాటుపై అధ్యయనం, అభ్యంతరాలు గురించి పార్లమెంట్ సమావేశాలలో ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి ప్రస్తావించారు. ఇందుకు కేంద్ర వాణిజ్య రంగ సహాయ మంత్రి జితిన్ ప్రసాద సమాధానం ఇస్తూ- న్యాయ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు లా కమీషన్ ఆఫ్ ఇండియా సర్వే చేసిందని, గత ఏడాది ట్రేడ్ సీక్రెట్స్ అండ్ ఎకనామిక్ ఎస్పి యానెజ్ నివేదికను రూపొందించి చట్టం ఏర్పాటుకు సిఫార్సు చేసిందన్నారు.

## ఇన్ఫోసిస్ కోహార్ట్-3కి క్విస్ విద్యార్థులు



**ఒంగోలు టౌన్, మార్చి 12, ప్రభాతవార్త**
ఇన్ఫోసిస్ ప్రగతి పాథ్ టు ఫ్యూచర్ కోహార్ట్-3 క్విస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు హాజరయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన శిక్షణా కార్యక్రమంలో క్విస్ సిఎస్ఇ మూడవ సంవత్సరం విద్యార్థులు కావ్య, వైష్ణవి, ప్రణవి, మన్విత, ప్రణీత, సుప్రియ పాల్గొన్నారు. ఆన్‌లైన్ ద్వారా రెండున్నర నెలలు టాస్క్‌లు, అసైన్‌మెంట్‌లు ఇచ్చి సకాలంలో పూర్తి చేసిన వారికి వారం రోజుల పాటు క్యాంపస్‌లో ఇంటర్వ్యూ స్కిల్స్, స్పాట్, రీడింగ్ కౌచ్ అంశాలు బోధించారు. శిక్షణ పొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతరావు, హెచ్‌ఓడి డాక్టర్ బుజ్జిబాబు అభినందించారు.

## జిల్లా సమాఖ్య అధ్యక్షురాలుగా గడ్డం కవిత ఏకగ్రీవంగా ఎన్నిక



**ఒంగోలు, ప్రభాతవార్త**
టంగుటూరు మండలం మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గడ్డం కవిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒంగోలు లోని టిటిడిసి కార్యాలయంలో బుధవారం జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ఎన్నిక జరిగింది. 38 మండలంలోని మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆఫీస్ బేరర్స్ ఎన్నికల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చిరుతోటి నరసింహారావు, ఎన్నికల అధికారిగా రాచర్ల ఎపియం రమేష్ బాబు, లీగల్ కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య ఎన్నికల ప్రక్రియ జరిపించారు. అంతక ముందు జిల్లా సమాఖ్య మహాసభ జరిగింది. ఈ సభకు మాజీ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు గోవిందమ్మ అధ్యక్షతన జరిగింది. అనంతరం నూతన కమిటీని ఘనంగా శాలువాతో సన్మానం చేయడం జరిగింది.

## టెన్త్ విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



**ఒంగోలు, ప్రభాతవార్త**
స్థానిక సంతపేటలోని డిఆర్ఆర్ఎంఎం హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అదే పాఠశాలలో చదువుకున్న 1984-85 టెన్త్ క్లాస్ బ్యాచ్ విద్యార్థులు పరీక్షా సామాగ్రిని, విద్యార్థిని విద్యార్థులకు గ్రూప్ ఫోటో ఫ్రేములు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షునిగా పాఠశాల హెడ్మాస్టర్ వెంకట్రావు, ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ నాయకులు ఈపూరు శివప్రసాద్, ఊతకోలు శ్రీనివాసరావు, సాంబయ్య, శేఖరు, శేషగిరి, రత్న వర కుమార్, మాగులూరి సుధాకర్, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు. హెడ్మాస్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము 84-85 బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా సామగ్రిని ఇతర మెటీరియల్ను అందజేశారు. చదువుకున్న పాఠశాలకు ఇటువంటి సేవలందిస్తున్న పూర్వ విద్యార్థులను అభినందిస్తున్నానన్నారు. పూర్వ విద్యార్థి శివప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరము మా క్లాస్మేట్స్ అందరి సహకారంతో 2012 నుంచి ఇప్పటివరకు నిర్విఘ్నంగా చేస్తూ ఉన్నామన్నారు. మా బ్యాచ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ ఉంటాము అని ఊతకోలు శ్రీనివాసరావు అన్నారు. విద్యార్థిని విద్యార్థులు కూడా పరీక్షా సామాగ్రిని అందుకొని పెద్దలు ఇచ్చినటువంటి ఆశీర్వాదం తీసుకొని ఆనందంగా ఉన్నారు. వచ్చిన పెద్దలు ఉపాధ్యాయులు అందరూ కూడా విద్యార్థిని విద్యార్థులు మంచి మార్కులతో పరీక్ష అందు విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో చావలి రమణయ్య, సురేష్, రాజ్యలక్ష్మి, శ్రీను, రమేష్ ఇతర ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

## బాలలీల వృద్ధాశ్రమం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న శిద్దా సుధీర్



**ఒంగోలు, ప్రభాతవార్త**
వాసవి సత్ర సముదాయాల ఆధ్వర్యంలో ఒంగోలులో నూతనంగా నిర్మిస్తున్న వాసవి సేవా సమితి బాలలీల వృద్ధాశ్రమం, అతిథి గృహం శంకుస్థాపన కార్యక్రమంలో యువనేత శిద్దాసుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా: ఎస్పీ ఏఆర్ దామోదర్



**కొత్తపట్నం. మార్చి 12. ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా పరిధిలో లా ఆర్డర్, నేరాలు ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ మరియు ఇతర పోలీసింగ్ అవసరాల కొరకు ఒంగోలు చెందిన ఒక్కంటి నవీన్ రుద్ర, బిందు హేచరీ, ఈతముక్కల అనే వ్యక్తి బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీకి అత్యాధునిక సాంకేతికత కూడిన డ్రోన్ కెమెరాలను అందచేశారు. జిల్లా పోలీస్‌శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు ఒక డ్రోన్ లను బహుకరించడం అభినందనీయమన్నారు. డ్రోన్ ను కొత్తపట్నం స్టేషన్ కు జిల్లా ఎస్పీ అందచేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీని వినియోగించి, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు, ప్రతీ పోలీసుస్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగు, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ఏరియాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు/నిశిత ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిపిల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుందని, ముఖ్య కూడళ్ళలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు డ్రోన్స్ వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, కొత్తపట్నం ఎస్సై సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- పాల్గొన్న జడ్పీచైర్మన్ బూచేపల్లి, పలువురు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు**



**ఒంగోలు, ప్రభాతవార్త**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైఎస్సార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఒంగోలులోని వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి పార్టీ జెండాను పలువురు వైసీపీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రకాశం జిల్లా జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, ఒంగోలు పార్లమెంటు ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే



చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ మంత్రులు, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. తొలుత కేక్ కట్ చేసిన శివప్రసాద్‌రెడ్డి జడ్పీచైర్మన్ వెంకాయమ్మకు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో పలువురు వైసీపీ నాయకులకు పెట్టారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఆవిర్భావ దినోత్సవం రోజే యువత పోరు పెట్టడం ఎంతో మంచిదన్నారు. చంద్రబాబు నిరంకుశ పాలనలో విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని అన్నారు. పీజీ రియింబర్స్ వల్ల ఇంజనీరింగ్, మెడికల్, ఎంబీబీఎస్ సీట్లకు విద్యార్థులు దూరమవుతున్నారు. విద్యార్థులకు అందజేయాల్సిన బకాయిలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

## ప్రసన్నాంజనేయస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి గొట్టిపాటి



**అద్దంకి, మార్చి 12, ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి 70వ వార్షిక తిరునాళ్ళ మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమైయింది. స్వామివారికి రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ పట్టు వస్త్రాలను సమర్పించారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌కు సహాయ కమీషనర్ మదమంచి తిమ్మనాయుడు ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ నుండి స్వామివారికి పట్టు వస్త్రాలను మంత్రి సమర్పించారు. అనంతరం నిర్వహించిన పూజలలో మంత్రి పాల్గొనగా వేదపండితులు ఆశీర్వచనాలతో కూడిన తీర్థ ప్రసాదాలను ఆయనకు అందజేశారు. అనంతరం మంత్రి గొట్టిపాటి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఆయన వెంట మేదరమెట్ల శంకరారెడ్డితోపాటు, స్థానిక నాయకులు పలువురు అధికారులు వున్నారు.



# దద్దరిల్లిన ఒంగోలు

**- వైసీపీ యువత పోరు ఘన విజయం**
**- యువత, విద్యార్థులు, నేతల నినాదాలతో మార్మోగిన నగరం**
**- వేలాదిగా తరలివచ్చిన యువత, విద్యార్థులు, తల్లిదండ్రులు**




**ఒంగోలు, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఫీజురియింబర్స్ మెంట్, నిరుద్యోగ భృతి, మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణపై కూటమి ప్రభుత్వం చేసిన అన్యాయాలపై ప్రకాశం జిల్లాలో వైసీపీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన యువత పోరు కార్యక్రమం విజయవంతమైంది. నెల్లూరు బస్టాండ్‌లోని టీవీఆర్ స్కూల్ వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరిన వైసీపీ నాయకులు, యువత, విద్యార్థులు నినాదాలతో దద్దరిల్లింది. ఈ ర్యాలీలో జడ్పీ చైర్మన్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్‌లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మహిళా నాయకురాళ్లు వెంట రాగా చర్చి సెంటర్ వద్దకు చేరుకుని అక్కడ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ ర్యాలీలో కార్యకర్తలు, విద్యార్థులు, యువత ఉత్సాహంగా కేరింతలతో కథం తొక్కారు. చరిత్రలో ఎన్నడూ కనివిని ఎరుగని రీతిలో హాజరైన జనవాహిని తరలివచ్చారు. కలెక్టర్ ఎదుట కొద్దిసేపు ధర్నా నిర్వహించారు. లోపలికి పోకండా ద్వారాలు, గేట్లు మూసివేయడంతో కొద్ది సేపు పోలీసులకు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు వాగ్వాదం జరిగింది. అనంతరం కొంత మంది ప్రజా ప్రతినిధులను, మాజీ మంత్రులను కలెక్టర్‌ను కలిసేందుకు అనుమతించారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిసి వినతిపత్రం అందజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో వైసీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, ఒంగోలు పార్లమెంటు వైసీపీ ఇన్‌ఛార్జ్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, కుందురు నాగార్జునరెడ్డి, జంకె వెంకటరెడ్డి, కే.ఆదెన్న, ఒంగోలు ఇన్‌ఛార్జ్ చుండూరి రవి, కనిగిరి ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణ, వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుప్పం ప్రసాద్, రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ పి.సత్యనారాయణరెడ్డి, పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్



ప్రసాద్ రెడ్డి(బన్ని), కాకుమాని రాజశేఖర్, కటారు శంకర్‌లు ఉన్నారు. కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన అనంతరం మీడియాతో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులకు భృతి చెల్లిస్తామని హామీ ఇచ్చిందని, ఇంత వరకు ఆ ఊసే లేదని ఆయన విమర్శించారు. దమ్మున్న ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఫీజురియింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం నీరుగారుస్తుందని, బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ ఏడాది తల్లికి వందనం ఎగ్గొట్టారని అన్నారు. వైసీపీ హయాంలో విద్యారంగం ఎంతో ప్రతిష్టంగా తయారైందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రభుత్వం ప్రైవేటీకరిస్తుందని, నిరుద్యోగులకు భృతి చెల్లిస్తామని హామీ ఇచ్చారని, ఇంత వరకు ఈ ఊసే లేదని పేర్కొన్నారు. బడ్జెట్‌లో 8 వేల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. ఈ పథకానికి 16వేల కోట్లు నిధులు అవసరం అవుతాయని ఆయన పేర్కొన్నారు. విద్యారంగాన్ని సీఎం చంద్రబాబు దెబ్బతీస్తున్నారని ఆయన పేర్కొన్నారు.





వైసీపీ హయాంలో విద్యా రంగం ఎంతో పటిష్టంగా తయారైంది. నాడు- నేడు పేరుతో కొత్త రూపును మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని అన్నారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వస్తే 20లక్షల ఉద్యోగాలు లేదా అందాక నెలకు రూ.3వేలు చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని, ఉద్యోగాలు ఇవ్వడం కాదు కదా వైసీపీ ఇచ్చిన ఉద్యోగాలను ఊడబీకుతున్నారని, నిరుద్యోగ భృతి ఇవ్వాలంటే ప్రతి ఏటా రూ.7200 కోట్లు ఖర్చు చేయాలని, కాని గత ఏడాది బడ్జెట్‌లో ఒక్క పైసా కూడా కేటాయించలేదని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తూ పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందనీయకుండా అడ్డుకోవడమే కాక, పేదలకు మెడికల్ విద్యను దూరం చేస్తున్నారని అన్నారు. జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం వచ్చి ఏడాది కాక ముందే మిమ్మల్నిప్రశ్నిస్తూ నిరుద్యోగులు, ఇంత మంది నిరుద్యోగులు వారి తల్లిదండ్రులు రోడ్డెక్కడం ఎప్పుడైనా చూశారా చంద్రబాబు అని ఆమె ప్రశ్నించారు. ప్రజల పక్షాన నిలుస్తూ విద్యార్థుల సమస్యలపై వారి కోసం చంద్రబాబు కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తూ యువతపోరు కార్యక్రమాన్ని విజయవంతం చేశారని, అన్నివర్గాలకు వైసీపీఅండగా ఉంటుందని ఆమె తెలిపారు.

**ధన్యవాదాలు తెలిపిన బూచేపల్లి:**
జగనన్న పిలుపుమేరకు యువత పోరు నిరసన కార్యక్రమంలో వేలాదిగా తరలివచ్చి భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసిన నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛంగా తరలివచ్చిన ప్రజలకు జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

### అత్యంతవైభవంగా ప్రారంభమైన సింగరకొండ
# 70వ వార్షిక తిరునాళ్ళ మహోత్సవం



**- ధ్వజారోహణ,గణపతి పూజలతో ప్రారంభమైన మొదటిరోజు పూజలు**
**- ఘనంగా ఏర్పాట్లు - రేపే ప్రధాన తిరునాళ్ళ ఉత్సవం**
**- విద్యుత్ ప్రభల ఏర్పాటుకు సన్నాహాలు**



**అద్దంకి, మార్చి 12, ప్రభాతవార్త**
సింగరకొండలోని శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి, శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వార్ల 70వ వార్షిక తిరునాళ్ళ మహోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమైయాయి. ప్రధానంగా మూడు రోజులపాటు జరిగే ఈ తిరునాళ్ళ మహోత్సవం పురస్కరిం చుకొని ఆలయాల వద్ద ప్రధాన అధికారులు, ఏర్పాట్లను పూర్తి చేశారు. ఆలయాలను సుందరంగా అలంకరించడం, విద్యుత్ దీపాల కాంతులతో ఆలయ పరిసరాలను కూడ విద్యుత్ దీపాలతో ఆలంకరిం చారు. ప్రసన్నాంజనేయస్వామి ఆలయ ముఖమండప నిర్మాణం జరుగుతున్న నేపధ్యంలో బాలలయంలో 70వ వార్షిక తిరునాళ్ళను పురస్కరించుకొని పూజలు నిర్వహించనున్నారు. 14వ తేది శుక్రవారం 70వార్షిక ప్రధాన తిరునాళ్ళ జరగనున్నది. మొదటి రోజు అయిన బుధవారం తిరునాళ్ళ ప్రారంభ సూచికగా ఉదయం 8.30గంటలకు గణపతి పూజ, పుణ్యహావాచన, అఖండదీప స్థపాన, మండపారాదనతో ధ్వజారోహణ నిర్వహణతో తిరునాళ్ళ ఉత్సవం ప్రారంభమైయింది. 9గంటలకు ధ్వజస్తంభ నిర్మాణదాత, మేదరమెట్ల శంకరారెడ్డిచే జీవధ్వజ పూజ, ఉష్టపతాకపూజ, ధ్వజారోహణ నిర్వహించారు. 13వ తేది గురువారం 5గంటలకు సుప్రభాత సేవతో రెండవ రోజు తిరునాళ్ళ ఉత్సవం ప్రారంభమౌతుంది. సాయంత్రం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తిరునాళ్ళ ప్రారంభ అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి, జ్యోతి ప్రజ్వలనకావించారు. 14వ తేది ప్రధాన తిరునాళ్ళ ఉత్సవం ఉదయం 4.30గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభమౌతుంది. 14వ తేది విద్యుత్ ప్రభల ఏర్పాటు జరుగుతుంది. ప్రధానంగా రాత్రి 7 గంటలకు స్వామివారి రథోత్సవంతో ప్రధాన తిరునాళ్ళ ఉత్సవం ప్రారంభమౌతుంది. తిరునాళ్ళను పురస్కరించుకొని అవసరమైన ఏర్పాట్లు అన్నింటినీ ఆలయ ప్రధాన అధికారి ఆధ్వర్యంలో కోఆర్డినేషన్ కమిటీ సారధ్యంలో ఇప్పటికే పూర్తిచేశారు. ఆలయ ప్రధాన అధికారి ఎం తిమ్మనాయుడు పర్యవేక్షణలో ఘనంగా ఏర్పాట్లను పూర్తిచేశారు. గత వారం రోజుల్లో రెండు పర్యాయాలు తిరునాళ్ళ నిర్వహణ కోఆర్డినేషన్ కమిటీ ఆర్‌డిఒ చంద్రశేఖర్ నాయుడు అధ్యక్షతన సమావేశమై అన్నిశాఖల అధికారులు సమన్వయంతో తిరునాళ్ళ నిర్వహణ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించి, ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లను పూర్తిచేశారు. తిరునాళ్ళను ఘనంగా నిర్వహించాలని, నిర్ణయించి ఆమేరకు ఏర్పాట్లను చేశారు. ఇక సింగరకొండ పరిధిలోని వివిధ సామాజిక వర్గాలకు చెందిన అన్నదాన సత్రాలు కూడ తిరునాళ్ళను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాలను నిర్వహించేందుకు ఆయా సత్రాల నిర్వహకులు ఏర్పాట్లు పూర్తిచేశారు. లక్ష్యాలాధిగా భక్తులు ప్రధాన తిరునాళ్ళ ఉత్సవం రోజున రానున్న నేపద్యంలో పోలీస్, రెవిన్యూ, ఆరోగ్యశాఖ, దేవాదాయశాఖ, విద్యుత శాఖ, పంచాయతీరాజ్ శాఖలు ముందుస్తు చర్యలను తీసుకుంటున్నారు. ఇక తిరునాళ్ళలో భక్తులను ఆకర్షించేవిధంగా పెద్ద పెద్ద జెయింట్‌వీల్స్, పలురకాల ఆటవస్తువులు, భక్తులను ఆకర్షించే విధంగా నిర్వహాకులు ఇప్పటికే ఏర్పాటు చేశారు. ఏది ఏమైనా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో సింగరకొండ తిరునాళ్ల ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. ఆర్‌టిసి వారు ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుండి ప్రధాన తిరునాళ్ళ ఉత్సవం రోజు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తారు. ఈ మూడు జిల్లాలనుండే కాక తిరునాళ్ళ ఉత్సవానికి సుదూర ప్రాంతాల నుండి కూడ లక్షలాధిగా ప్రజలు హాజరు కానున్నారు.



## నిషేధిత భూముల జాబితాపై కలెక్టర్ సమీక్ష

**ఒంగోలు, ప్రభాతవార్త**



నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల పున:పరిశీలన పక్రియ ఎలాంటి తప్పులు లేకుండా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేలా క్షేత్ర స్థాయిలో రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి జిల్లాలో జరుగుతున్న నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల పునపరిశీలన పక్రియ పురోగతిపై మండలాల వారీగా రెవెన్యూ అధికారులతో సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిషేధ భూముల జాబితాలో నుంచి తొలగించిన భూములు చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయ్యాయా లేదా పూర్తి స్థాయిలో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పున:పరిశీలన జరగాలన్నారు. ఈ పక్రియపై సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు, ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ సారించాలన్నారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, సత్య నారాయణ, తహాశీల్దార్లు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 50 శాతం రాయితీతో అదనపు లోడ్‌ఛార్జీలు

**వేటపాలెం, మార్చి 12, ప్రభాతవార్త**
గృహ విద్యుత్ వినియోగదారులు తాము వాడుకుంటున్న అదనపు లోడ్ క్రమబద్ధీకరణకు ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు విద్యుత్ శాఖ వారు తెలిపారు. మార్చి 1 నుండి జూన్ 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఏపీసీపీడీసీఎల్ వెబ్ సైట్‌లో గాని లేదా విద్యుత్ ఉప కేంద్రంలోని అధికారులను కలిసి గాని దరఖాస్తు చేసుకోవచ్చు.ఒక కిలోవాట్‌కు డవలప్‌మెంట్ ఛార్జీలు రూ.2ఏవుల కట్టాలి, కానీ ఈ స్కీం కింద రూ.1000 రూపాయలు కడితే సరిపోతుంది. సెక్యూరిటీ డిపాజిట్‌లో మార్పు ఉండదు కిలో వాటుకు రూ.200లు కట్టాలి.

**అదనపు లోడ్ అంటే:**
గృహ అవసరాలకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చే సమయంలో వాడే దీపాలు, గృహోపకరణాల వినియోగాన్ని అంచనా వేసి లోడ్‌ల కిలో వాట్‌లలో లెక్కిస్తారు. ఆ మేరకు డవలప్‌మెంట్ ఛార్జీలు సెక్యూరిటీ డిపాజిట్ వసూళ్లు చేస్తారు. ఉదాహరణకు 1 కిలో వాట్ లోడ్‌తో కనెక్షన్ తీసుకుంటే డవలప్‌మెంట్ ఛార్జెస్ రూ.2వేలు సెక్యూరిటీ డిపాజిట్ రూ.200లు చెల్లించాలి అదే రెండు కిలోవాట్‌కు డవలప్‌మెంట్ ఛార్జెస్ రూ.4వేలు కట్టాలి. ప్రస్తుతం పెరిగిన వినియోగాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామ ,మండల కేంద్రాల్లో కనీసం రెండు కిలో వాట్లు నగరంలో మూడు కిలో వాట్లు దరఖాస్తు చేసేలా ముందుగానే సంబంధిత ఏఈలు, లైన్‌మెన్లు సూచిస్తారు. ఈ లెక్క ప్రకారం ఆ ప్రాంతంలో విద్యుత్

**రాయితీ వివరాలు ఇలా...**

| అదనపు లోడ్ (కిలోవాట్‌లు) | క్రమబద్ధీకరణ రుసుము | రాయితీ పోనూ చెల్లించాల్సింది |
|---|---|---|
| 1 | 2,250 | 1,250 |
| 2 | 4,450 | 2,450 |
| 3 | 6,650 | 3,650 |
| 4 | 8,850 | 4,850 |
| 5 | 11,050 | 6,050 |

పరివర్తకాలు ఏర్పాటు చేస్తారు కాగా, ఎక్కువవినియోగం ఉన్నా వారు సైతం తక్కువకు అనుమతి తీసుకోవడంతో ఆయా పరివర్తకాలపై లోడు పెరిగి తరచూ ట్రిప్ కావడం లోఓల్టేజి సమస్యలు పెరుగుతూ ఉంటాయి. ఇప్పుడు 50 శాతం రాయితీ ఇస్తున్నారు. డవలప్‌మెంట్ ఛార్జీలు ఒక కిలో వాట్‌కు రూ.1000 కడితే సరిపోతుంది.

**పాత కనెక్షన్‌లకు ఎంతో ఉపయోగం:**
కొన్ని సంవత్సరాల క్రితం కనెక్షన్ తీసుకున్న వారికి వినియోగం అప్పటితో పోలిస్తే మూడు, నాలుగింతలు పెరిగి ఉంటుంది. ఈ అదనపు లోడ్‌తో సమస్య నెలకొంటుంది. తనిఖీలసమయంలో అధికలోడు వినియోగిస్తున్నట్లు సిబ్బంది గుర్తిస్తే జరిమాన విధిస్తున్నారు.ఈ నేపథ్యంలో వినియోగదారులు ముందుకొచ్చి సర్వీస్ క్రమబద్ధీకరించుకునేలా డలవప్‌మెంట్ ఛార్జీలో 50శాతం ఇచ్చేలా విద్యుత్ నియంత్రణ మండలి నిర్ణయం తీసుకుంది. కాబట్టి వినియోదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఏఈ కోరారు.

## సింగరకొండ తిరునాళ్ళ ధ్వజారోహణ పూజలో పాల్గొన్న శంకరారెడ్డి





**అద్దంకి , మార్చి 12 ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలోస్వామివారి ధ్వజస్తంభాన్ని మేదరమెట్ల శంకరారెడ్డి నిర్మాణదాతగా ఏర్పాటు చేశారు. అందులో భాగంగా తిరునాళ్ళ ప్రారంభ సందర్భంగా మొదటగా ధ్వజస్తంభ దాత అయిన శంకరారెడ్డిచే ధ్వజారోహణ పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే బుధవారం నిర్వహించిన ప్రారంభ పూజలో దాత అయిన మేదరమెట్ల శంకరారెడ్డితోపాటు ఆయన కుటుంబసభ్యులు తిరునాళ్ళ ప్రారంభ పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమీషనర్ మదమంచి తిమ్మనాయుడుతోపాటు వేదపండితులు, ప్రధాన పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

# శనగలను మద్దతు ధరకు కొనుగోలు

**అద్దంకి , మార్చి 12 ప్రభాతవార్త**
శనగలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. నాగులపాడు మరియు వేలమూరిపాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ శనగలు ప్రభుత్వ మద్దతు ధర 5650 రూపాయాలు నిర్ణయించిదని బహిరంగ మార్కెట్లో అంతకన్నా తక్కువ వుంటే ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తున్నారని తెలిపారు. రబీలో సాగు చేసిన పంటలు మొక్కజొన్న 2225 రూపాయలు, కందులు 7550 రూపాయలు , క్వింటాల్ ఒక్కటికి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. గోనే సంచులు ప్రభుత్వమే సరఫరా చేస్తుందని తెలిపారు. పిఎం కిసాన్ వస్తున్న రైతులు ఇంకా 3వేలమంది విశిష్ఠ సంఖ్య కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వారందరూ వెంటనే సంభందిత గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు అనూష తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వైఎస్ఆర్‌సిపి ఆవిర్భావ దినోత్సవం

**అద్దంకి , మార్చి 12 ప్రభాతవార్త**
వైఎస్ఆర్ సిపి అవిర్భావ దినోత్సవాన్ని అద్దంకి వైసిపి కార్యాలయంలో బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఉదయం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను అవిష్కరించారు. 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా పానెం చిన్న హనిమిరెడ్డి మాట్లాడుతూ 15ఏళ్ళగా పార్టీ కోసం అనునిత్యం కష్టపడుతున్న కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ పార్టీ నాయకలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న పానెం

**జె.పంగులూరు , మార్చి 12 ప్రభాతవార్త**
మండలంలోని కల్లంవారిపాలెం గ్రామంలో భవనం ఆదిరెడ్డి కుమారుడు కిషోర్‌రెడ్డి వివాహ సందర్భంగా అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి పెండ్లికుమారుడుని ఆశ్వీరదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ రావూరి శ్రీనివాసరావు,పార్టీ నాయకులు యర్రం గోపాలరెడ్డి, రాజ, తదితరులు వున్నారు.



# విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత

**బల్లికురవ, మార్చి 12, ప్రభాతవార్త**
ఈనెల 15 నుండి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు మండలంలోని వైదన గ్రామంలో సామాజిక తత్పరులు గాలం ప్రభాకర్ 60మంది విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు. స్తానిక పాఠశాలలోబుధవారం నిర్వహించిన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. వైదన గ్రామాభివృద్దిలో తనదైన ముద్ర వేసుకున్న మాజీ సర్పంచ్ దివంగత గాలం వెంకటేశ్వర్లు ట్రస్టు పేరిట సుదీర్ఘకాలంగా సేవలందిస్తూ ఆయన తనయుడు ప్రభాకర్ గ్రామాభివృద్ధి లో తనదైన ముద్ర వేసుకుంటున్నారు. ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల్లో 500కు పైబడిన మార్కులు సాధించిన ప్రతి విద్యార్ధికి ఆరు వేల రూపాయలు నగదు బహుమతిగా ఇవ్వనున్నట్లు సభా ముఖంగా వెల్లడించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుఆలు ఎస్.మారుతి, విద్యా కమిటీ చైర్మన్ ఏలూరు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించారు.



## పంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు

### - గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌పై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**బల్లికురవ, మార్చి 12, ప్రభాతవార్త**
సంతమాగులూరు మండల పరిధిలోని చవిటిపాలెం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వాన్ని సైతం మోసం చేస్తూ గ్రామ పంచాయతీ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని గ్రామానికి చెందిన కందిమల్ల ఆదినారాయణ బుధవారం బాపట్ల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. గత పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలుపొందిన ఏడుకొండలు తనకు ఆరోగ్యం సరిగా లేదని సాకు చూపుతూ ఉప సర్పంచ్‌తో కలిసి నకిలీ ప్రభుత్వ వైద్యుల ధృవీకరణ పత్రాలతో ప్రభుత్వాన్ని మోసం చేస్తూ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కనీసం గ్రామంలో వీధిలైట్లకు కూడా మరమ్మత్తులు చేయించకుండా సైడు కాలువలు మురుగునీటితో నిండి కంపు కొడుతున్న శుభ్రం చేయించకుండా తీర్మాణాలు ఆమోదింపచేసుకుని బిల్లులు స్వాహ చేస్తున్నారన్నారు. అధిక బిల్లులు చూపుతూ అందిన కాడికి దోచుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి గురించి ఏ మాత్రం పట్టించుకోకుండా పంచాయతీ కార్యదర్శి కూడా నిధులు స్వాహ చేసేందుకు వారితో చేతులు కలిపారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. గత డిసెంబర్ 7వ తేదీన గ్రామ పంచాయతీకి తన ఇంటి పన్ను 634 రూపాయలు చెల్లించానని, దీనికి సంబంధించిన రసీదు ఇవ్వకపోగా పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని ఆదినారాయణ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఆధారాలను సైతం జిల్లా కలెక్టర్‌కు అందజేసినట్లు ఆయన వివరించారు.




# నేడు ప్రజాభిప్రాయ సేకరణ

**బల్లికురవ, మార్చి 12, ప్రభాతవార్త**
మండలంలోని కొండాయపాలెం గ్రామం పరిధిలో సర్వే నెంబరు 243, 244లో నూతనంగా నిర్వహించనున్న క్వారీ ఏర్పాట్లుపై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం గురువారం నిర్వహించనున్నట్లు తహశీల్దార్ రవి నాయక్ తెలియజేశారు. వింటర్ మైన్స్, మినరల్స్ పేరిట నూతనంగా గ్రానైట్ క్వారీ ఏర్పాట్లపై ఈ అభిప్రాయ సేకరణ జరగనుంది. ఈ కార్యక్రమానికి చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు ముఖ్య అతిధిగా రానున్నారని, సమీప గ్రామాలలోని ప్రజలు తమకున్న అభిప్రాయాలను వెల్లడించవచ్చని అన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన వారు - ఒకరికి గాయాలు

**బల్లికురవ, మార్చి 12, ప్రభాతవార్త**
బల్లికురవ, సంతమాగులూరు రహదారిలో మండలంలోని సోమవరప్పాడు క్రాస్ రోడ్డు వద్ద ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న ప్రమాదంలో తంగిరాల చిన్న అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. సోమవరప్పాడు గ్రామానికి చెందిన చిన్న తన ద్విచక్ర వాహనంపై మరొకరిని ఎక్కించుకుని బల్లికురవ వచ్చేందుకు బయలుదేరాడు. క్రాస్ రోడ్డు నుండి ప్రధాన రహదారి పైకి ఎక్కే క్రమంలో సంతమాగులూరు నుండి బల్లికురవ వైపు వేగంగా వస్తున్న కారు ఢీ కొట్టింది. అంతే వేగంతో కారు ఆక్కుండా వెళ్లిపోయింది. తీవ్ర గాయాల పాలైన చిన్నాను 108 వాహనంలో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# ముసాయిదా జాబితా ప్రదర్శన

**వెలిగండ్ల, మార్చి 12, ప్రభాతవార్త**
ఈ పంట సామాజిక తనిఖీ కొరకు ముసాయిదా జాబితాను ప్రదర్శించడం జరిగిందని వ్యవసాయ సంచాలకులు ఈవీ రమణ తెలిపారు. మండలంలోని హుస్సేన్‌పురం, చోడవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంట సామాజిక తనిఖీ ముసాయిదాను అన్ని రైతు సేవా కేంద్రాల యందు ప్రచురించడం జరుగుతుందని రైతులు ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే రైతులు రబీ సీజన్లో ఈ పంట పండించి పేరు నమోదు కానట్లయితే సర్వే నెంబరు, ఖాతా, విస్తీర్ణం ఎటువంటి మార్పులు ఉన్న చేసుకోవాలని ఆయన తెలిపారు. కందులు కేంద్రాన్ని వెలిగండ్లలో త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. రైతులు తాము పండించిన కంది పంటను కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకోవచ్చని తెలిపారు.ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటా రూ.7550లుగా నిర్ణయించారని తేమశాతం 12 శాతం కంటే ఎక్కువ ఉండరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రంగా కృష్ణ, వీఏఏలు పాల్గొన్నారు.



## వెలిగండ్ల సచివాలయానికి వాటర్ ఫ్రీజ్ బహుకరణ

**వెలిగండ్ల, మార్చి 12, ప్రభాతవార్త**
శ్రీ శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ సౌజన్యంతో చైర్మన్ శ్రీ శ్యామల కాశిరెడ్డి వెలిగండ్ల సచివాలయానికి పది వేల రూపాయలు విలువ గల వాటర్ ఫ్రిజ్‌ను బహుకరించారు. బుధవారం మండల పార్టీ టీడీపీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా సచివాలయ సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా ముత్తిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ శ్రీ శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ చైర్‌పర్సన్ శ్యామల కాశిరెడ్డి సేవలు అభినందనీయమన్నారు. ఎంపీడీఓ షేక్ మహబూబ్ భాషా మాట్లాడుతూ సచివాలయానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలకు వేసవి కాలంలో మంచినీటి కోసం ఫ్రిజ్‌ను ఏర్పాటు చేసిన శ్రీశ్యామల కాశిరెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ ఎం.శివన్నారాయణ, వెలిగండ్ల, గోకులం పంచాయతీ కార్యదర్శులు శ్రావణ సంధ్య, రాజశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ పఠాన్ ఖాజా రహంతుల్లాలు పాల్గొన్నారు.



## పెద్దబొమ్మలాపురం, చిన్నగుడిపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది

**పెద్దదోర్నాల, మార్చి 12, ప్రభాతవార్త**
దోర్నాలమండలంలోని పెద్ద బొమ్మలాపురం, చిన్న గుడిపాడు గ్రామాలలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న ఈ పంట నమోదు, వ్యవసాయ యాంత్రీకరణ, రైతు విశిష్ట నమోదు సంఖ్య, పీఎంఎఫ్‌బీవై, పీఎంకిసాన్, మట్టి నమూనా సేకరణ, భూ సారా పరీక్ష వలన ఉపయోగాలు గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. అలాగే ఈ పంట నమోదు చేసిన రైతుల జాబితాను, గ్రామ సభను న్విహించి రైతుల జాబితాను చదివి వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీహెచ్‌ఏ నీలా నాయక్, వీఏఏ హరిజన నాయక్, రైతులు పాల్గొన్నారు.



## బొబ్బేపల్లి, రాజుగారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది

**మార్టూరు, మార్చి 12, ప్రభాతవార్త**
మండలంలోని బొబ్బేపల్లి, రాజుగారి పాలెం గ్రామాల్లో బుధవారం వ్యవసాయాధికారి బి.అంజిరెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి ఆయా గ్రామాల్లోని రైతుల పొలాలను సందర్శించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## ఈ - పంట నమోదు వివరాలు రైతులు పరిశీలించుకోండి

### - ఏఓ అబ్దుల్ రఫిక్

**రాచర్ల, మార్చి 12, ప్రభాతవార్త**
2024-25 సంవత్సరానికి సంబంధించి ఈ-పంట నమోదు చేయించుకున్న రైతులు తాము నమోదు చేయించుకున్న పంట వివరాలను స్థానిక రైతు సేవా కేంద్రాల్లో పరిశీలించు కోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ అబ్దుల్ రఫిక్ అన్నారు. మండలంలోని గంగంపల్లి, సోమిదేవిపల్లి గ్రామాల్లో మంగళవారం ఆయన ఈ-పంటకు సంబంధించిన నమోదు వివరాలను రైతులకు తెలియజేశారు. పోయిన సంవత్సరం రైతులు తాము పండించిన పంటలకు సంబంధించి పంట నమోదు చేయించుకున్నారని వారి జాబితా సిద్ధమై వచ్చిందని గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలలో బోర్డుపై ఉంచామని కాబట్టి రైతులు పంటలకు సంబంధించిన వివరాలను, తదితర అంశాలు జాబితాలో సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలన్నారు. ఏవైనా పొరపాట్లు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి వెంటనే సవరించుకోవాలని తెలిపారు. ప్రస్తుతం 2937మంది రైతులకు గాను 6631 ఎకరాలకు సంబంధించి ఈ-పంట నమోదు చేయించుకున్నారని అన్నారు. అనంతరం ఆయన ఆయా గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి వ్యవసాయ శాఖకు సంబంధించి అమలవుతున్న పథకాలను రైతులకు తెలియజేసి అర్హత కలిగిన రైతులు ఆ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పి శ్రీలక్ష్మి, పి గుర్రప్పడు, రైతులు పాల్గొన్నారు.



## జనసైనికుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన జనసైనికులు

**రాచర్ల, మార్చి 12, ప్రభాతవార్త**
అనారోగ్యంతో మృతిచెందిన జనసైనికుని కుటుంబానికి మండల జనసేనా నాయకులు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. రాచర్ల గ్రామానికి చెందిన జనసైనికుడు షేక్ సలీం అనారోగ్యంతో ఇటీవల కాలంలో మృతిచెందాడు. కుటుంబ పెద్దను కోల్పోయి ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు సామాజిక కార్యకర్త, జనసేనా యువనాయకుడు శంకర్ నాయుడు రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. అధైర్య పడవద్దని తమ కుటుంబానికి అండగా ఉంటామని ఏదైనా అవసరం ఏర్పడితే తమవంతు సహకారం అందిస్తామని వారి కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేనా నాయకులు అలిశెట్టి వెంకటేశ్వర్లు, తిరుమలశెట్టి వెంకటరావు, షేక్ సలీం, హనుమంతుల బాలకోటేశ్వరరావు, వేషపోగు చిన్న తదితరులు పాల్గొన్నారు.



## నాగంపల్లిలో ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

**కొనకనమిట్ల, మార్చి 12, ప్రభాతవార్త**
మండలంలోని నాగంపల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఆ గ్రామపార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. 14వసంతాలు పూర్తి చేసుకుని 15వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా మండల యూత్ అధ్యక్షుడు సైకం రమణారెడ్డి, ఎంపీటీసీ కొండ్రు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. కేక్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాతిరెడ్డి పెద్ద వెంకటరెడ్డి, సోషల్ మీడియా కో కన్వీనర్ కోటపాటి బ్రహ్మారెడ్డి, టంగుటూరి వెంకటరావు, గ్రామ నాయకులు సానికొమ్ము కాశిరెడ్డి, పొనుగోటి వెంకటస్వామి,తంగిరాల చిన్నపురెడ్డి,కందుల వెంకటరెడ్డి,తాతిరెడ్డితిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో క్లౌడ్ కంప్యూటింగ్, ఏడబ్ల్యూఎస్ వర్క్ షాప్

**మార్కాపురం రూరల్, మార్చి 12, ప్రభాతవార్త**
స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల సిఎస్ఈ మరియు ఏఐ అండ్ ఎంఎల్ విభాగాలలో క్లౌడ్ కంప్యూటింగ్, జావా మరియు ఏడబ్ల్యూఎస్ ఒకరోజు వర్క్‌షాప్‌ను హైదరాబాద్‌కు చెందిన వీక్యూ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారు ఏర్పాటు చేశారని సిఎస్‌సిహెచ్‌ఓ డాక్టర్ సాధునాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ డైరెక్టర్ నాగ రాజేష్, వెంకట నాగ శ్రీకాంత్, వెన్న మధుకర్ రెడ్డిలు పాల్గొని కలెక్షన్స్ అండ్ జావా, ఏఐడి ఫీచర్స్, జావా రియల్‌టైం వెబ్ అప్లికేషన్స్ మరియు ఆర్కిటెక్చర్ మరియు ఏడబ్ల్యూఎస్ టెక్నాలజీ గురించి విద్యార్థులకు హాండ్స్ ఆన్ ట్రైనింగ్ శిక్షణను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సిఎస్సి మరియు ఏఐ అండ్ ఎంఎల్ అధ్యాపక సిబ్బంది పర్యవేక్షించారు. ఈ వర్క్‌షాప్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, డీన్ అకాడమిక్స్ డాక్టర్ మస్తానయ్యలు ప్రారంభించారు. విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో అత్యంత కీలకమైన ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంపొందించుకోవడానికి మరియు ఉద్యోగ అవకాశాలు మెరుగు పరచడానికి ఉపయోగపడే ఇటువంటి కార్యశాల స్టమక్ చేసిన ఎసిఎస్ఈ, ఏఐ అండ్ ఎంఎల్ డిపార్ట్‌మెంట్‌ను మాజీ మంత్రి కళాశాల సాంకేతిక సలహాదారు డాక్టర్ ఆదిమూలపు సురేష్, కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు,అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, డాక్టర్ పిపి ప్రసాదు నాయక్, సిఎస్ఈ హెడ్ విఏ సత్యనారాయణ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మే నెలలో రైతులు తమ పొలాల యందు లోతు దుక్కులు చేసుకోవాలి

### - ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు

**మార్కాపురం రూరల్, మార్చి 12, ప్రభాతవార్త**
మండలంలోని మాల్యవంతునిపాడు, కోలభీముని పాడు గ్రామాల యందు బుధవారం మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆయన రైతులతో కలిసి మిరప పంటను పరిశీలించి సస్యరక్షణ చర్యల గురించి తెలిపారు. మాల్యవంతునిపాడు, కోలాభీమునిపాడు గ్రామాల రైతుసేవా కేంద్రాల యందు గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మే నెలయందు రైతులు తమ పొలాలలో లోతు దుక్కులు చేసుకోవాలని, భూమి సారవంతమవ్వాలంటే పచ్చిరొట్ట విత్తనాలు, జీలుగ, జనుము, పిల్లిపెసర వంటి పైర్లు వేసుకోవాలని తెలిపారు. ఈ పచ్చిరొట్ట విత్తనాలు కూడా ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల్యవంతునిపాడు, కోలభీమునిపాడు రైతు సేవా కేంద్రం సిబ్బంది నాగవేణి, సంధ్యా, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# పెద్దారవీడులో వైఎస్సార్‌కు ఘన నివాళులు

**పెద్దారవీడు, మార్చి 12 ప్రభాతవార్త**
పెద్దారవీడు మండల కేంద్రంలో బుధవారం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసిపి పెద్దారవీడు మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పార్టీ కేంద్ర కార్యాలయం సూచన మేరకు వైసిపి ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని తెలిపారు.

## అధికారం ఉన్నా లేకున్నా పార్టీ అభివృద్ధికి కృషిచేద్దాం..

### - ప్రజలకు అండగా నిలబడదాం.. - రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యక్షులు మురళి

**రాచర్ల, మార్చి 12, ప్రభాతవార్త**
అధికారం ఉన్నా లేకున్నా పార్టీ అభివృద్ధికోసం కృషిచేసి మనల్ని నమ్మిన ప్రజలకు అండగా నిలబడదామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యక్షుడు ఏలెం మురళీకృష్ణ (సిఆర్ఐ) అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని మండల కేంద్రమైన రాచర్లలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దివంతగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి నేటికి 14వసంతాలు పూర్తయి 15వ వసంతంలోకి వచ్చిందని ఈ 14 వసంతాల కాలంలో పార్టీ ప్రజా సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషిచేసిందన్నారు. ప్రజలందరి ఆశీస్సులతో పార్టీ దినదినాభివృద్ధి చెంది ప్రజల మన్ననలు పొంది అంచెలంచెలుగా అభివృద్ధి చెంది ప్రజలందరికీ అండగా నిలిచిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి నాటి నుండి నేటి వరకు ప్రజల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషిచేసిందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అవిర్భవించిందని, వైఎస్సార్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రజలు సర్వతోముఖాభివృద్ధి చెందారని అన్నారు. జగన్‌మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, ప్రతి గడపకు పథకం అందిందని, ఏదో ఒక పథకం ద్వారా ప్రతి కుటుంబం లబ్ది పొందిందని అలాంటి పాలన వైసిపి ప్రభుత్వం అందించిందన్నారు. ప్రస్తుత అధికార పార్టీ కుయుక్తులు ప్రదర్శించి అలవికాని వాగ్ధానాలు చేసి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని గాలికి వదిలేసి సంక్షేమ పాలనకు తిలోదకాలు ఇచ్చారని అన్నారు. వైసిపి పార్టీ అధికారం లేకపోయినా ప్రజల సమస్యల కొరకు పోరాడుతుందని వారికి అండగా ఉంటుందని అన్నారు. అధికారం లేకపోయినా ప్రజలు వైసిపి పార్టీ పక్షాన ఉన్నారని, ఇప్పుడు ఎన్నికలు జరిగినా ప్రజలు వైసిపిని ఆదరిస్తారని, ప్రజల నాడి ఆవిధంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధికి, పటిష్టతకు ప్రజల సహకారంతో శక్తివంచన లేకుండా కృషిచేసి వచ్చే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తమ వంతు పాత్ర పోషించాలని ఆయన అన్నారు. కార్యక్రమం అనంతరం జైజగన్ నినాదాలతో బస్టాండ్ సెంటర్‌ను హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పగడాల శ్రీరంగం, ఆకవీడు మాజీ సర్పంచ్ సూరా పాండురంగారెడ్డి, ముస్లీం మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ పల్నాటి మహబూబ్ పీరా, హెచ్‌పి పెట్రోల్ బంక్ అధినేత ఎస్సీసెల్ యువనాయకుడు బద్దీటి ప్రవీణ్ కుమార్, ఆకవీడు -2 ఎంపిటిసి నందం రవికుమార్, వైసిపి యువత అధ్యక్షులు యల్లా చంద్రమోహన్, గంగపల్లి భాస్కర్ రెడ్డి, సిద్ధిభైరవేశ్వర ఆలయ ధర్మకర్త మదిరె శ్రీరంగారెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ బాషా, ఎస్సీసెల్ నాయకుడు మబ్బు ప్రభుదాస్, యువనాయకులు నగరికంటి రమేష్, మండ్ల వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.



## సంధాని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

**సీఎస్‌పురం, మార్చి 12, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణానికి చెందని షేక్ సంధాని ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందిన విషయం విధితమే. బుధవారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు సంధాని గృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. టీడీపీలో తన వెన్నంటే ఉండి తన విజయానికి కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ షేక్ జిలాని, మాజీ కౌన్సిలర్స్ షేక్ ఫయాజ్, రహిమ్, బొట్టు శ్రీను, షరీఫ్, రహమాన్, బీసీ సంఘం నాయకులు, బత్తుల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



## గిద్దలూరు రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ నాయబ్ రసూల్‌కు ఘన సన్మానం

**గిద్దలూరు, మార్చి 12, ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ సూరింటెండెంట్‌గా షేక్ నాయబ్ రసూల్ విధులు నిర్వహిస్తూ బదిలీపై జగ్గంబొట్ల కృష్ణాపురం రైల్వేస్టేషన్‌కు వెళ్తున్న సందర్భంగా సూపరింటెండెంట్ షేక్ నాయబ్ రసూల్‌ను తోటి స్టేషన్ సూపరింటెండెంట్‌లు, సహ రైల్వే ఉద్యోగులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది బుధవారం శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టేషన్ సూపరింటెండెంట్ షేక్ నాయబ్ రసూల్ గిద్దలూరు రైల్వే స్టేషన్ నందు చేరినప్పటి నుండి ఇప్పటి వరకు ఎలనేని సేవలందించారని, విధులను సక్రమంగా నిర్వహిస్తూ పేదవారికి సహాయం చేసే గుణం కలిగిన వ్యక్తి నాయబ్ రసూల్ అని కొనియాడారు. మంచి మనసున్న వ్యక్తి, సౌమ్యుడు అయిన నాయబ్ రసూల్ గిద్దలూరు రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం ఆయన తనవంతు కృషిచేసిన గొప్ప వ్యక్తి అని, తోటి సిబ్బందితో కలిసి మెలిసి పనిచేసేవాడని అన్నారు. నాయబ్ రసూల్ లాంటి మంచి వ్యక్తి బదిలీ కావడం చాలా బాధాకరంగా ఉన్నా ఆయన జగ్గంబొట్ల కృష్ణాపురంలో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని వారు ఆకాంక్షించారు. గిద్దలూరు స్టేషన్ సూపరింటెండెంట్ షేక్ నాయబ్ రసూల్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా తోటి ఉద్యోగస్తులు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానం అనంతరం నాయబ్ రసూల్ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే సిబ్బంది, బంధు మిత్రులు, ఆర్‌పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సింగరాయకొండ మార్చి 12 ప్రభాతవార్త**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం పట్టణంలోని కందుకూరు రోడ్డు కూడలి వద్ద గల వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమానికి కొండేపినియోజకవర్గ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.వైయస్ రాజశేఖర్‌రెడ్డివిగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు .తొలుత కేక్ కట్ చేసి,వైసిపి జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నాయకులు, కార్యకర్తలుకు శుభాకాంక్షలు తెలిపారు.గత జగనన్న పాలనలో చేసిన సంక్షేమం,అభివృద్ధిని గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ వైసీపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇంటలెక్చువల్ ప్రధాన కార్యదర్శిబత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి,సుల్తాన్,యనమలమాధవి, రాపూరి ప్రభావతి, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రబీ ఈ పంట నమోదు సామాజిక తనిఖీ



**దొనకొండ,మార్చి 12,ప్రభాతవార్త**
ఈ సంవత్సరం రబీ పంట కాలంలో దొనకొండ మండలం లోని 14 రైతు సేవా కేంద్రాలలో ఈ పంట నమోదు చేసిన రైతులు, పంటల వివరాలని సామజిక తనిఖీ కొరకు నిన్నటి నుండి శిబిరి లలో రైతులకోసం ప్రదర్శిస్తున్నట్టు మండల వ్యవసాయ అధికారి వి.లక్ష్మి నారాయణ తెలిపారు.పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా చందవరం, పోలేపల్లి రైతు సేవా కేంద్రాల లో రైతులకు ఫార్మర్ ఐడి పై అవగాహన కల్పించారు. మిర్చి,వరి, సజ్జ పొలాల్ని సందర్శించ్చారు. రబీ లో పంట నమోదు చేసుకొన్న రైతుల వివరాలు రైతుల యొక్క వాట్స్ అప్ గ్రూప్‌లలో కూడా పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు.పంట నమోదు జాబితాని ఈ రోజు చందవరం రైతు సేవా కేంద్ర పరిధిలో నమోదు చేసిన పంటల జాబితా ప్రదర్శనను పరిశీలించారు.రైతులు తమ పంటల వివరాలు అనగా పంట పేరు, సర్వే నెంబరు, విస్తీర్ణం మొదలైనవి సరిగ్గా ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని, సరిగా లేకపోతే అక్కడే సరి చేయాల్సిన వివరాలతో దరఖాస్తు ఫారం నింపి శిబిరి లో సమర్పించాలని కోరారు. పంట వేయకుండా నమోదయిన రైతుల పేర్లు జాబితాలో ఉన్నట్లయితే అటువంటి వారి వివరాలని కూడా అందజేయాలనీ వారి పేర్లని తొలగిస్తామన్నారు.మార్పులు చేర్పుల అనంతరం 22 తేదీన తుదిజాబితా తయారవు తుందని, దానిని కూడా రైతులకోసం రైతు సేవా కేంద్రాల్లో ఉంచుతామన్నారు. రైతులకి వారు సాగు చేసిన పంటల వివరాలని తుది జాబితా ప్రకారం భౌతిక రశీదులని అందజేస్తామని తెలిపారు. అలాగే వారి మొబైల్ ఫోన్‌కి మెసేజ్ కూడా పంపిస్తామని తెలిజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సురేంద్ర,వ్యవసాయవిస్తరణఅధికారి యోగేశ్వరారావు,రెండుగ్రామాల రైతులు పాల్గొన్నారు.

## దైవచింతన పేరుతో కోటికి పైగా టోకరా

**మద్దిపాడు, మార్చి 12, ప్రభాతవార్త**
స్థానిక మండల కేంద్రంలో దైవచింతన పేరుతో కోటి రూపాయలకు పైగా గోల్మాల్ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మద్దిపాడు పోలీసులు తెలిపిన కథనం మేరకు మద్దిపాడు గ్రామానికి చెందిన పురాలశెట్టి ఆంజనేయులు సిటీ కేబుల్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. వారి ఇంట్లో శుద్ధపల్లి రాజేశ్వరి అనే మహిళ రెండు సంవత్సరాల నుంచి బాడుగకు ఉంటుంది. ఈ క్రమంలో ఆంజనేయులు భార్య లక్ష్మితో సన్నిహితంగా ఉంటూ ఆధ్యాత్మిక చింతన పేరుతో పూజలు, దైవ సంబంధిత వ్యాఖ్యలు చెబుతూ తనకు సుమిత్ర అను దైవంశ సంభూతి రాలితో పరిచయం ఉన్నట్లు మాయమాటలు చెప్పింది. అనంతరం బంగారం ఇంట్లో ఉంటే ఆ శుభం కలుగుతుందని చెప్పి లక్ష్మీ వద్ద ఉన్న నూట పది సవర్ల బంగారంను మాయమాటలతో తీసుకొని పలు పలు బ్యాంకుల్లో ఫైనాన్స్ సంస్థల్లో 35 లక్షలకు తాకట్టు పెట్టింది అంతే కాకుండా ఆమెను మాయమాటలతో ఆమె వద్ద ఉన్న పదకొండు లక్షల 50 వేల రూపాయల నగదును తీసుకుని రాజేశ్వరి తన ఇంట్లో పెట్టుకుంది. ఆమె బర్త ఆంజనేయులు పలుమార్లు రాజేశ్వరిని డబ్బులు ఇవ్వమని కోరగా ఆమె చేతులెత్తేయడంతో సదరు వ్యాపారి మద్దిపాడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆంజనేయులు ఫిర్యాదు మేరకు ఎస్సై శివరామయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం



**మద్దిపాడు, మార్చి 12, ప్రభాతవార్త**
స్థానిక మండల కేంద్రం మద్దిపాడులోని సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జెండాను మాజీ మంత్రి, సంతనూతలపాడు జడ్పీటీసీ దుంపా రమణమ్మతో కలిసి ఎగురవేశారు. ఈసందర్భంగా మాజీ మంత్రి సంతనూతలపాడు వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేరుగ నాగార్జున మాట్లాడుతూ వెస్సార్‌సీపీ ఆవిర్భవించి 14 సంవత్సరాలు పూర్తి చేసుకుని 15వ సంవత్సరంలోకి అడుగుపెడుతుందని ఆయన అన్నారు. బలమైన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరూ పార్టీ కోసం కష్టపడవలసిన ఆవసరం ఉందని పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కుల,మత, పార్టీ, ప్రాంతీయ విభేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలుఅందించిందని, నేడు ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సమస్యలపై పోరాడుతూ ఉందని అన్నారు. పోరాటల్లో పుట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అందరూ కలిసి బలోపేతం చేసి మరో మారు వైఎస్సార్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకుందాం మంటూ ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సంతనూతలపాడు పార్టీ అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి, నాగులుప్పలపాడు పార్టీ అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, పొలినేని కోటేశ్వరరావు, మద్దిపాడు మండల పార్టీ కార్యదర్శి వాకా కోటిరెడ్డి, సంతనూతలపాడు జడ్పీటీసీ దుంపా రమణమ్మ, సీనియర్ నాయకులు కంద్యర్ల సుధాకర్, మండల బాల చంద్ర మౌళి, నాదెండ్ల మహేష్, సురేష్, ప్రసాద్, పైనం ప్రభాకర్, డేనియల్, చిట్టిబాబు, కొమ్మూరు సుధాకర్, సింగయ్య, రజని, సంధ్య, శ్రీనివాసరావు, దుడ్డు వినోద్, అనిల్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ ఆవిర్భావ దినోత్సవం



**కొనకనమిట్ల, మార్చి 12, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన కొనకనమిట్లలో వైసీపీ నాయకులు పొనుగోటి అంజిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వైసీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గూడూరి దేవదాసు,నాయకులు ఏంపాటి వెంకటరెడ్డి, పొనుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, పి.తిరుపతిరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్‌ఆర్ సీపీ ఎప్పుడు కూడా ప్రజలకు తోడుగా అండగా నిలబడుతుంది

**- వైసీపీ మండల కన్వీనర్ ఏకుల మూసలరెడ్డి**



**యర్రగొండపాలెం,మార్చి12,ప్రభాతవార్త**
వైఎస్‌ఆర్ సీపీ ఎప్పుడు కూడా ప్రజలకు తోడుగా అండగా నిలబడుతుంది వైసీపీ మండల కన్వీనర్ ఏకుల మూసలరెడ్డి అన్నారు.యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రధాన సెంటర్‌లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ జెండాను మండల పార్టీ కన్వీనర్ ఏకుల మూసలరెడ్డి ఆవిష్కరించారు.అనంతరం వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ 15వ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా పార్టీలో ప్రతి నాయకుడికి,కార్యకర్తకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నాని ఆయన అన్నారు.పార్టీ నిరంతరం ప్రజలకోసం ఎప్పుడు కూడా ప్రజలకు తోడుగా అండగా ఉంటుందని ఆయన అన్నారు.ఒంగోలులో జరిగే వైఎస్‌ఆర్ సీపీ యువత పోరు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలనిఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యంపీపీ దొంత కిరణ్‌గౌడ్,కొప్పర్తి ఓబుల్‌రెడ్డి,సూర్ రమేష్,సయ్యద్ సాబీర్‌బాషా,వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాశినాయన కుంటలో ఆక్రమణల తొలగింపు



**గిద్దలూరు, మార్చి 12 ప్రభాతవార్త**
పట్టణంలోని కాశినాయన కుంటలో బుధవారం నగర పంచాయితీ అధికారులు ఆక్రమణలు తొలగించారు. కాశినాయన కుంటలో కట్టడాలను తొలగించవలసిందిగా పట్టణవాసులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో త్రీమెన్ కమిటీ నియమకం చేపట్టి త్రీమెన్ కమిటీద్వారా కుంట ఆక్రమణలను తొలగించాలని. అనంతరం గుర్తించిన కాశినాయన కుంట ఆక్రమణలను టిపిబిఓ ఎం రాజారెడ్డి ఆధ్వర్యంలో తొలగింపు పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు నగర పంచాయితీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాల హౌసింగ్ నిర్మాణ లబ్దిదారులకు అదనపు నిధులు మంజూరు

**- హౌసింగ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ చెన్న రాయుడు వెల్లడి**

**సంతనూతలపాడు, మార్చి 12, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాల 2019-2024 వ సంవత్సరాల హౌసింగ్ నిర్మాణాల లబ్దిదారులకు ఈ ఏడాది కొత్తగా అదనపు నిధులు మంజూరు చేసినట్లు సంతనూతలపాడు నియోజకవర్గ హౌసింగ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పి.చెన్న రాయుడు బుధవారం సంతనూతలపాడు మండల హౌసింగ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఆయా వర్గాల వారు నిర్మించిన గృహాలు వివిధ పెండింగ్ దశలో ఉన్న వాటికి మాత్రమే ఈ ప్రత్యేక నిధులు మంజూరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎస్సీ, బీసీవ్గాలకు ఒక్కొక్క ఇంటికి రూ.50వేలలను, ఎస్టీ వర్గాలకు రూ.75వేల రూపాయలను, ఎస్టీలకు చెందిన పీవీ టీజీఎస్ తదితర వర్గాలకు లక్ష రూపాయలు వంతున ఈ ప్రత్యేక నిధులు మంజూరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే హౌసింగ్ శాఖ తరుపున ఆయా వర్గాల వారు ఇల్లు నిర్మిస్తూ వివిధ దశల్లో పెండింగ్ ఉంటే వాటికి మాత్రమే ఈ ప్రత్యేక నిధులు మంజూరు కాగలవని తెలిపారు. ఆయా గృహాలకు ఉపాధి హామీ పథకపు నిధులతో గతంలో ఒక్కొక్క ఇంటికి ఒక లక్ష 80 వేల రూపాయలు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం ఈ గృహాలకు అదనపు ప్రత్యేక నిధులు మంజూరు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో వీటికి సంబంధించి 2101 గృహాలు వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయన్నారు. చీమకుర్తి రూరల్ నందు 291 గృహాలు, చీమకుర్తి అర్బన్ నందు 759 గృహాలు, మద్దిపాడు మండలంలో174గృహాలు,నాగులుప్పలపాడు మండలంలో 396గృహాలు, సంతనూతలపాడు మండలంలో 481 గృహాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇందులో ఎస్సీలకు సంబంధించి 910 మంది, ఎస్టీలకు చెందిన 236,బీసీలకు చెందిన 955 మంది కలరని ఆయన అన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో 2183 మంది కొత్తగా గృహ నిర్మాణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు దాఖలు చేశారని ఆయన పేర్కొన్నారు. వీటిలో పొజిషన్ సర్టిఫికేట్స్ తదితర వాటితో 1517 మంది దరఖాస్తులు ఒకే అయ్యాయన్నారు. 2019-24 సంవత్సరంలో గృహాలను ఆయా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల వారు నిర్మాణాలను చేసి వివిద దశల్లో పెండింగ్ ఉన్న వారికి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఈ ప్రత్యేక నిధులను మంజూరు చేసినట్లు హౌసింగ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ చెన్న రాయుడు వెల్లడించారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్,టీడీపీ నేత నలుమోతు శ్రీనివాసరావు, హౌసింగ్ శాఖ ప్రతినిధులు నాగలక్ష్మి, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

## 14న ఏపిటిఎఫ్ ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలి

**బేస్తవారిపేట, మార్చి 12, ప్రభాతవార్త**
ఈనెల 14వ తేదీ శుక్రవారం గిద్దలూరు పట్టణంలో జరిగే ప్రాంతీయ సదస్సు కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపిటిఎఫ్) మండల శాఖ అధ్యక్షులు ఎం హరిబాబుల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్‌వి ప్రసాదరావు కోరారు. ఈ సమావేశానికి ఏపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు హాజరవుతారని కావున మండల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో ప్రాంతీయ సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## ఆగివున్న గూడ్స్ రైలు ఎక్కి విద్యుత్ తీగలు పట్టుకున్న యువకుడికి తీవ్ర గాయాలు



**గిద్దలూరు, మార్చి 12, ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో ఆగివున్న గూడ్స్ రైలు ఎక్కి విద్యుత్ తీగలను పట్టుకున్న యువకునికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. తీవ్రంగా గాయపడిన యువకుడిని రైల్వే సిబ్బంది స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్సలు నిర్వహించారు. యువకుడు కంభం మండలం రావిపాడు గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**త్రిపురాంతకం, మార్చి 12, ప్రభాతవార్త**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14 సంవత్సరాలు పూర్తి చేసుకుని 15వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా మండల కేంద్రంలోని త్రిపురాంతకంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని 24 గ్రామ పంచాయితీల పరిధిలోని ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహణలో భాగంగా స్థానిక వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటాన్ని మండల నాయకులంతా చేతపట్టుకుని మానవహారంలాగా ఏర్పడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించఆరు. ఈ సందర్భంగా పోలిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఐదేళ్ళ పాలనలో కరోనాలాంటి మహమ్మారిని సైతం లెక్క చేయకుండా ప్రజా సంక్షేమం కోసం ప్రజలకు వైద్యంతోపాటు కుటుంబ సంక్షేమానికి ఆర్థిక సహాయం అందించి అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందేలా పాలన చేశారని ఆయన అన్నారు. ప్రస్తుత తెలుగుదేశం పార్టీ కూటమితో అధికారం చేపట్టి తొమ్మిది మాసాలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకపోవడం వలన ప్రజల్లో పెద్దఎత్తున వ్యతిరేకత వచ్చిందని పోలిరెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా ప్రజాపాలనపై దృష్టిసారించి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలకమండలి మాజీ అధ్యక్షులు పబ్బిశెట్టి పద్మజా, మల్లిఖార్జున రావు, ముడివేముల, గొల్లపల్లి సర్పంచ్‌లు దర్శి కృష్ణమూర్తి, తిరుమల నారాయణ, బి వెంకట కాశిరెడ్డి, దూపాడు ఎంపిటిసి సభ్యురాలు శారా మరికొందరు నాయకులు పాల్గొన్నారు.

## రంగంలోకి దిగిన అధికారి

**యర్రగొండపాలెంరూరల్, మార్చి 12, ప్రభాతవార్త**

వార్త ప్రభావం





వార్త
ప్రజలకు అందని బియ్యం
#187525 - Page 6 - Vaartha Ongole Epaper– ( 11 March 2025)

వార్త దినపత్రికలో జిల్లా పేజీలో ఈనెల 11వ తేదీ ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. ఈ మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటీ రాధాకృష్ణ మండలంతోపాటు పట్టణంలోని పలు రేషన్ షాపులను పరిశీలించారు. పట్టణంలోని రేషన్ దుకాణాలలో బియ్యం అమ్మకం పూర్తి కావడం, బియ్యం తీసుకోని లబ్దిదారులు మిగిలి ఉండటంపై చర్చించారు. ఈ సందర్భంగా అక్కడున్న లబ్దిదారులతో మాట్లాడారు. ఇంటింటికి రావాల్సిన రేషన్ బండ్లు మా వీధులలోకి రావడం లేదని చైతన్య నగర్, ఎన్‌టిఆర్ నగరవాసులు ఎన్‌ఫోర్స్‌మెర్ డిటీకు ఫిర్యాదు చేశారు. అనంతరం తహశిల్దార్ కార్యాలయంలో పట్టణలో ఉన్న రేషన్ వాహనదారులతో చర్చించారు. మీకు ఇంకా 2027వరకు సమయం ఉంది గనుక గత ప్రభుత్వంలో ఏ విధంగా పనిచేశారో అదేవిధంగా ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా మీకు కేటాయించిన డీలర్ల పరిధిలో ఉన్న ఏరియా మొత్తం పరిసరాల్లో వాహనం తిప్పాలని, అక్కడి వారందరికీ రేషన్ అందించాలని కోరారు. డీలర్లు మాకందించవలసిన సరుకులు అందిస్తే మేము అమ్మకం జరుపుతామని డీలర్లు సరుకులు అందించే విషయంలో తమను ఇబ్బందులు పెడుతున్నారని అధికారికి వివరించారు. దీంతో అధికారి స్పందించి డీలరుతో సంబంధం లేకుండా మీకు కేటాయించిన వీధులలో మీరు అమ్మకం జరపాలని పలు సూచనలు చేశారు. ఇక మీదట రేషన్ వాహనాలు వీధులలో తిరగడం లేదు అనే మాట వినపడకూడదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్దిదారులకు బియ్యం బదులు డబ్బులే ఇస్తామని ఇబ్బందులు పెట్టే పనులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అవసరం అయితే ప్రతినెల 1వ తేదీ నుంచి 17వ తేదీ వరకు ఇక్కడే ఉండి ప్రతి లబ్దిదారుడికి బియ్యం చేరేవిధంగా పర్యవేక్షిస్తానని తెలిపారు.

## ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బందితో ఎంపీడీఓ సురేష్‌బాబు సమీక్ష



**సంతనూతలపాడు, మార్చి 12, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నాడు ఉపాధి హామీ పథకం ప్రోగ్రెస్‌పై ఎంపీడీఓ డి.సురేష్‌బాబు ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. మండలానికి సోక్ పిట్స్ 300 మంజూరు కాగా 172 మాత్రమే ప్రారంభించారని మిగిలిన వాటిని కూడా వెంటనే ప్రారంభింపచేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ సురేష్‌బాబు సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజు కూలీలు పనులకు వచ్చేందుకు ఫీల్డ్ అసిస్టెంట్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. క్యాటిల్ షెడ్స్, ఎస్‌ఎస్‌ఎస్ నందు ఫోగ్రెస్ పెంచాలన్నారు. మండల ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో వాసంతి, ఈసీ బాబు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభం కానున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రధమ వార్షికోత్సవ వేడుకలు



**సంతనూతలపాడు, మార్చి 12, ప్రభాతవార్త**
సంతనూతలపాడులో ఈనెల 13వ తేదీ గురువారం నుండి శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ప్రధమ వార్షికోత్సవ వేడుకలు నాలుగు రోజులు పాటు వైభవంగా జరగనున్నట్లు ఆలయ కమిటీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13వ తేదీ నుండి 16వ తేదీ వరకు శ్రీ వెంకటేశ్వరస్వామి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నాయి. 13వ తేదీ సాయంత్రం 6గంటలకు స్వామివాళ్లకు అంకురార్పణ వేడుకలు, 14న సాయంత్రం 5గంటల నుండి యాగశాల వైదిక, దీపారాధన సేవ, ఊంజల సేవ రాత్రి 8గంటలకు స్వామి వాళ్లకు గ్రామోత్సవం, 15న ఉదయం 9.30గంటలకు ఆలయంలో గుంటూరు వాస్తవ్యులు వైఖానస ఆగమ పండితులు నల్లూరి జగదీష్ కుమార్, రుత్వికులు బృందం ఆధ్వర్యంలో శ్రీదేవి, బూదేవిస మేత శ్రీనివాస కళ్యాణ మహోత్సవం వైభవంగా జరగనున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. అనంతరం 15 మధ్యాహ్నం సంతనూతలపాడు కేంద్రంలోని ఆలయ ప్రాంగణంలో వేలాది మందికి అన్నదాన వేడుకలను నిర్వహిస్తున్నారు. 16వ తేదీ మహా పూర్ణాహుతి, ద్వాదశ ప్రదక్షిణములు, ఏకాంత సేవ తదితర ప్రత్యేక పూజలతో ఈ వేడుకలు ఘనంగా ముగియనున్నాయి. ఆలయ అర్చకులు పరాంకుశం ప్రసాద్ చార్యులు, పి.అజయ్‌కుమార్ చార్యులు ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఆలయ కమిటీ పర్యవేక్షణలో దాతలు సహకారంతో సంతనూతలపాడులోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఈ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరగనున్నాయి. ఆలయ కమిటీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారికి ప్రధమ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొనాల్సిందిగా ఆలయ కమిటీ ఈ సందర్భంగా కోరారు.

## లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు



**సింగరాయకొండ, మార్చి 12,ప్రభాతవార్త**
మండలంలో దక్షిణ సింహాచలం గా ప్రసిద్ధిగాంచిన పాత సింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మినరసింహస్వామి దేవస్థానంలో నీ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ లెక్కింపును 8 నెలల 17 రోజులు గాను 6, 18,429 రూపాయలు హుండీ ద్వారా ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో దేవస్థానం ఈవో కృష్ణవేణి, కందుకూరు ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఆలయ అర్చకులు ఉదయగిరి వెంకటశేషా లక్ష్మినరసింహచార్యులు, ఉదయగిరి లక్ష్మినరసింహచార్యులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

**- కంభం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎస్ కొండారెడ్డి**



**కంభం రూరల్, మార్చి 12, ప్రభాతవార్త**
బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కంభం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ కొండారెడ్డి హెచ్చరించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత మంగళ, బుధవారాలలో బహిరంగ ప్రదేశాలలో మద్యం షాపులు, కూల్ డ్రింక్స్ షాపులు, బడ్డీకొట్లు, రోడ్ల ప్రక్కన ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా మద్యం త్రాగడానికి ఏర్పాటు చేసిన వారిపై కంభం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ కొండారెడ్డి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ కొండారెడ్డి మాట్లాడుతూ కంభం మండలంలో విస్తృత దాడులు జరిపి ఇప్పటి వరకు 6కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం కొత్త ఎక్సైజ్ పాలసీ మొదలైన గత 4నెలల కాలంలో కంభం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు 32బెల్ట్‌షాపు కేసులు నమోదై 397 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కంభం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 3మండలాల పరిధిలో 12 మద్యం షాపులలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఎలాంటి అవకతవకలు లేకుండా వ్యాపార నిర్వహణ జరుగుతుందన్నారు. ఎంఆర్‌పి రేట్ల కంటే ఎక్కువగా మద్యం అమ్మకాలు చేయడం కానీ, వ్యాపార గంటల కంటే ముందు షాపులు తెరవడం కానీ, రాత్రి 10గంటల తర్వాత షాపులు తెరచి వ్యాపారం చేయడం కానీ, షాపులలో లూజుగా మద్యం అమ్మడం కానీ జరగడం లేదని ఆయన తెలిపారు. కానీ గ్రామాలలో అక్కడక్కడా అనధికార మద్యం విక్రయాలు (బెల్టుషాపు) జరుగుతున్నట్లు సమాచారం ఉందన్నారు. వీటిపై ప్రతిరోజు దాడులు చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత పాలసీలో గత ఐదు నెలల కాలంలో బెల్ట్‌షాపులపై దాడులు చేసి సుమారు 32బెల్టుషాపు కేసులు నమోదు చేసి 34మంది వ్యక్తులపై కేసులను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. బెల్ట్ షాపులు నిర్వహించేవ వారిపట్ల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ దాడులలో కంభం ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది, మార్కాపురం ఈఎస్‌టిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ విద్య

**- ప్రతి గ్రామంలో మోడల్ స్కూల్ ఏర్పాటు - తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించండి**

**- 3 కోట్ల 26 లక్షల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందించాం**

**- సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**



**మార్టూరు, మార్చి12, ప్రభాతవార్త**
ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, దీంతో భాగంగానే ప్రతి గ్రామంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లుఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావ తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు మొదటి ఎంపిక ప్రభుత్వ విద్యాసంస్థలే కావాలనే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ పని చేస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ, అగ్రికల్చర్,ఎంపీడీఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు రోజుల్లో ప్రభుత్వ విద్యా సంస్థల్లో సీట్లు కోసం సిఫార్సు లేఖలు అవసరమయ్యే పరిస్థితిని తీసుకొస్తామని మంత్రి లోకేష్ ప్రకటించారంటే పాఠశాలను ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నారో అర్థం చేసుకోవాల్సి ఉందన్నారు ఒకటి నుంచి 5వ తరగతి వరకు ప్రతి గ్రామంలో మోడల్ స్కూల్‌ను ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు ప్రతి గ్రామంలో తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రజలకు అర్థమయ్యేలా ప్రభుత్వ విధానాన్ని తెలియజేయాలన్నారు. ప్రపంచ మొత్తం ఏపీ మోల్ ఎడ్యుకేషన్ సందర్శించే లా పాఠశాలను అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాయితీలపై ఆదునిక యంత్ర పరికరాలను అందిస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న యంత్ర పరికరాలను పథకాలను రైతాంగానికి వివరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పేద మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేదరికం లేని సమాజమే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా కూలమి ప్రభుత్వం అనేక సంస్కరణలకు రూపకల్పన చేసిందన్నారు. ప్రతి ఒక్కరిని లక్ష అధికారులు చేయడమే లక్ష్యంగా చంద్రబాబు విజన్‌తో పనిచేస్తున్నారన్నారు. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఉచిత టైలరింగ్ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో టైలగింగ్ ప్రత్యేకంగా శిక్షణా కేంద్రాలను గుర్తించాలన్నారు. అవసరమైన వారందరికి శిక్షణ ఇచ్చేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. అత్యధిక మంది మహిళలకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను కల్పించాలన్నారు. పేదలకు భరోసా సీఎంఆర్‌ఎఫ్ చెక్కులని అన్నారు. ఇప్పటి వరకు 271 మందికి మూడు కోట్ల 23 లక్షలు అందజేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ రోజు 26 మందికి 2 6 లక్షల సీఎంఆర్ చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదుగా అందజేశారు.

### సమస్యలు వింటూ... పరిష్కారం చూపుతూ

ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయానికి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలు వింటూ వారి పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. పలువురు ప్రజలు అనేక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చొరువ చూపారు.

## పలు సర్వేలను పరిశీలించిన ఎంపీడీఓ సురేష్‌బాబు



**సంతనూతలపాడు, మార్చి 12, ప్రభాతవార్త**
సంతనూతలపాడు రెండవ సచివాలయం పరిధిలో గల ఆశ్రమం బజార్ నందు సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న పి-4, ఎంఎస్‌ఎంఈ వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వేలను బుధవారం నాడు సంతనూతలపాడు ఎంపీడీఓ సురేష్‌బాబు పరిశీలించారు. చిన్నపరిశ్రమలు, 18-50 సంవత్సరాల లోపు యువతీ, యువకులు ఉన్నత విద్యాభ్యాసం చేసి ఖాళీగా ఉన్న వాఉ వివరాలు అటువంటి వారికి పలు రంగాల్లో ప్రత్యేక శిక్షణలు ఇచ్చే ఏర్పాట్లు తదితర వాటికి సంబంధించి సచివాలయం సిబ్బంది సర్వే నిర్వహిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రతాప్ కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ కే.లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేల పేరుతో సతమతమవుతున్నాం

### - పని ఒత్తిడి తగ్గించండి - ఎంపీడీఓకు కార్యదర్శులు వినతి

**పామూరు, మార్చి 12, ప్రభాతవార్త**



గత ప్రభుత్వంలో నిర్వహించిన సర్వేల కన్నా ప్రస్తుతం ఎన్డీఏ గవర్నమెంట్‌లో ప్రతి నిత్యం ఏదొక సర్వే పేరుతో సచివాలయ ఉద్యోగులను, కార్యదర్శులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడమే కాక మానసిక వేదినకు గురి చేస్తున్నారని, అధికార యంత్రాంగం అవసరమైన మేరకు పని చేయించుకుని, పని ఒత్తిడి తగ్గించాలని ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్యకు మండలంలోని సచివాలయ ఉద్యోగులు, కార్యదర్శులు వినితిపత్రం సమర్పించారు. ఉదయం లేస్తే ఏ సర్వే వస్తుందో, దానిని పూర్తి స్థాయిగా నిర్వహించలేకపోతున్నామని ఆందోళనలతో అభద్రతా భావంతో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎంతో మంది మానసిక వేదనకు గురై ఉద్యోగాలను వదిలిపోయిన సంఘటనలు ఉన్నాయి. ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలను గుర్తు చేశారు. సిస్టమ్‌లో ఏ తప్పిదం జరిగిన అది సర్వేచేసే ఉద్యోగులపై పడి వారి ఉద్యోగాలకే ప్రభావం పడే విధంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు ఈవోపీఆర్డీ అరవింద రెడ్డి, కొమ్మలపాటి కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, మహేష్, రాజగోపాల్, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్, ఈ పంట నమోదుపై అవగాహన

**పామూరు, మార్చి 12, ప్రభాతవార్త**



మండలంలోని రైతాంగం తమ పంటలకు ఇన్సూరెన్స్‌తో పాటు ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసి ఈ పంట నమోదు, వ్యవసాయ యాంత్రీకరణ, పంట కోత ప్రయోగాల యొక్క ప్రాముఖ్యత గురించి తెలుసుకుని అధిక దిగుబడి సాధించాలని అదే విధంగా విపత్కర పరిస్థితుల్లో పంట నష్టపోతే ప్రభుత్వం అందించే సాయాన్ని సకాలంలో పొందాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, ఎస్.శ్రీనివాసరావు, ఇన్సూరెన్స్ ఏజెంట్లు వెంకేటశ్వర్లు, మండల వ్యవసాయాధికారి కే.రాధలు సూచించారు. మండలంలోని కంభాలదిన్నె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంచు మాల్యాద్రి అనే రైతు యొక్క కంది పంటలో పంట కోత ప్రయోగాన్ని పరిశీలించి దిగుబడి వివరాలను నమోదు చేసుకున్నారు. దిగుబడి మరింత పెరిగేందుకు అవసరమైన సూచనలు అందించారు. అనంతరం రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గ్రామస్తులు నాయకులతో కలిసి జిల్లా వ్యవసాయాధికారితో పాటు మండల వ్యవసాయాధికారికి రైతుల అవసరాలు, వారికి సకాలంలో అందాల్సిన రాయితీల గురించి ఏ సమయంలో ఏ మందులు వాడుకోవాలో అధికారుల నుండి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రంలో రైతు జాబితాను సామాజిక తనిఖీ నిమిత్తం ప్రదర్శించడం జరిగింది. మండలంలోని రైతుకైనా అభ్యర్ధన ఉంటే ఈనెల 15వ తేదీ లోపు మండల వ్యవసాయాధికారికి అర్జీలు ఇచ్చి వారి పంటనమోదు కార్యక్రమాన్ని రిజిష్టర్ చేసుకోవాలని ఏవో రాధ కోరారు.కార్యక్రమంలో వీఆర్వో గరిబా, వీఏఏలు హరికృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్ధులు పరీక్షా సామాగ్రి అందజేత

**టంగుటూరు, మార్చి 12, ప్రభాతవార్త**




టంగుటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫైనల్ ఎగ్జామ్స్ సందర్భంగా ఆల్ ది బెస్ట్ చెబుతూ వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో బుధవారం పరీక్షా ఫ్యాడ్స్, పెన్నులు, స్కేల్, పెన్సిళ్లు బహుకరించారు. ఈ సందర్భంగా సింగరాయకొండ మండల ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ ఏసీ స్బ్బురావు హైస్కూల్‌లో ప్రింటర్‌కు రూ.10వేలు అందజేశారు.

## బ్యాంకు ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి

**టంగుటూరు, మార్చి 12, ప్రభాతవార్త**



ఏటీఎంల వద్ద ఉండే అపరిచిత వ్యక్తులకు ఏటీఎం కార్డు ఇచ్చి మోసపోవద్దని టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వరరావు సూచించారు. బుధవారం ఎస్సై విలేకర్లతో మాట్లాడారు. ఏటీఎం కేంద్రాల వద్ద అపరిచిత వ్యక్తులు ఏ మార్చి ఏటీఎం కార్డులు మార్చి నగదు దొంగతనాలు చేస్తున్నారని, కనుక ఖాతాదారులు, వృద్దులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏటీఎం కేంద్రాల వద్ద తమ బంధువుల్ని వెంట పెట్టుకుని ట్రాన్సాక్షన్ చేసుకోవాలని తెలియజేశారు.

## ఉప్పుకొట్టారు రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి

**కొత్తపట్నం, మార్చి 12. ప్రభాతవార్త**



ప్రజా చైతన్య యాత్రలో భాగంగా బుధవారం కొత్తపట్నం ఉప్పు రైతులు సమస్యలపై సిపిఎం బృందం పర్యటన చేయటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ ఉప్పు కొఠారు భూములు సాగు చేస్తున్నటువంటి రైతుల కరెంటు మోటార్లకు ఇండస్ట్రియల్ క్రింద ఒక్కొక్క రైతుకు నెలకు 2000 నుండి 5000 రూపాయలు వరకు కరెంటు బిల్లులు వస్తున్నాయని,చిన్న సన్న కారు పేద రైతులు అకాల వర్షాలు, గిట్టుబాటు రేటు లేకుండా తీవ్రంగా ఇబ్బంది పడుతున్న రైతులకు వచ్చే కరెంటు భారం ఉప్పు రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని, అగ్రికల్చర్ లాగే ఉప్పు రైతులకు కూడా ఉచిత కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేసారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి బాలకోటయ్య మాట్లాడుతూ ఉప్పు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రవాణా సౌకర్యం కొరకు రోడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. సిపిఎం మండల కార్యదర్శి ఎస్ స్వామి రెడ్డి మాట్లాడుతూ ఉప్పు రైతులంతా ఐక్యంగా ఉండి అగ్రికల్చర్ లాగా ఉప్పు కొఠారు భూములకు కూడా ఉచిత కరెంట్ సాధించుకోవాలని వర్షాకాలంలో ఇసుక మెట్టు దిబ్బలు వేయకుండా ఉపాధి పథకం ద్వారా వర్షపు అడ్డకట్టలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆంజనేయులు, కే శీను, కే శ్రీరాములు, టి నాగార్జున, రఘు, పి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఎన్‌సిడిసి 3.0 సర్వే

**చిన్నగంజాం, మార్చి 12, ప్రభాతవార్త**



ఎన్‌సిడిసి 3.0 నోడల్ ఆఫీసర్ డాక్టర్ బీవీ బ్రహ్మం కొత్తపాలెం గ్రామ పంచాయతీలో సర్వేలకు ఎలా జరుగుతుంది, సర్వే సంబందించి సూచనలు, సలహాలు సర్వే చేయు అధికారులకు తెలియజేశారు. ఇంటి దగ్గరికే వెళ్లి వైద్య పరీక్షలు చేయించి బీపీ, షుగర్, క్యాన్సర్ గురించి అవగాహన చేశారు. ప్రతి రెండో బుధవారం 104 యొక్క సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డాక్టర్ బీవీ బ్రహ్మం, 104 డీఎం జె.నాగేశ్వరరావు, 104 డీఈఓ పాటిలి రాఘవ, డాక్టర్ సాయి చరణ్, పీహెచ్ స్టాఫ్ స్వర్ణలత, చిరంజీవి, ఉలిధారాణి, పి.షకీలా, సువర్ణలత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## శ్రీ భూనీలా సమేత శ్రీ భావన్నారాయణ స్వామి వారిని సూర్య భగవానుడు ఆ స్వామి వారిని తాకే సన్నివేశం

**చిన్నగంజాం, మార్చి 12, ప్రభాతవార్త**

పెదగంజాం గ్రామంలోని శ్రీ భూనీలా సమేత శ్రీ భావన్నారాయణ స్వామి వారిని సూర్య భగవానుడు ఆ స్వామి వారిని తాకే సన్నివేశం.. భక్తులు ఈ సన్నివేశం చూడడానికి భక్తులు గత 5 రోజుల పాటు చుట్టు పక్కల గ్రామాలవారు తండోపతండాలుగా వచ్చి ఈ సన్నివేశాన్ని తిలకిస్తున్నారు.

## జనసేన ఆవిర్భావ సభకు తరలిరండి

**చీరాల, మార్చి 12, ప్రభాతవార్త**



మార్చి 14న పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు చీరాల నియోజకవర్గ కమిటీ సమన్వయకర్తగా ఎన్నిక చేసినటువంటి జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీపవన్ కళ్యాణ్, పీఏసీ ఛైర్మెన్ నాదెండ్ల మనోహర్, జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌కి జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్ తెలిపారు.

## దర్శి సర్కిల్ పోలీసు అధికారులకు ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు

**దర్శి, మార్చి 12, ప్రభాతవార్త**



దర్శి నియోజకవర్గ పోలీసు అధికారులకు బుధవారం ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. విధి నిర్వహణలో ప్రతిభ కనపరిచిన దర్శి సీఐ వై.రామారావు ముండ్లమూరు ఎస్సై నాగరాజు, దర్శి ఎస్సై మురళి, తాళ్లూరు ఎస్సై మల్లిఖార్జున, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు, కానిస్టేబుల్ మహేష్, మరియబాబు, కిరణ్, మహేష్, ఐటీ కోర్ కానిస్టేబుల్ బ్రహ్మం, హోంగార్డులు కాశిం, కాకరాబు లను జిల్లా ఎస్పీ అభినందించిన ప్రశంసా పత్రాలు అందజేశారు. డీఎస్పీ లక్ష్మీనారాయణ ఉన్నారు.

## 13,14వ వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య

**దర్శి, మార్చి 12, ప్రభాతవార్త**



దర్శి మున్సిపల్ పరిధిలోని 13,14వ వార్డులో పర్యటించారు. మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఏర్పాటు చేసిన మంచినీటి పైపులైన్లను పరిశీలించారు. చైర్మన్ అలాగనే మరికొన్ని చోట్ల సీసీ రోడ్ల సైడు కాలువలు ఏర్పాటు చేసేవిధంగా అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ శ్రీనివాస్, వర్క్ ఇన్‌స్పెక్టర్ దేవ, 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల తిరుపతయ్య, 14 వార్డు కౌన్సిలర్ రామగిరి పాల్గొన్నారు.

## యువత పోరు కాదు.. వైసీపీ పార్టీ ఉనికి పోరు

### - దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, మార్చి 12, ప్రభాతవార్త**



వైసీపీ పార్టీ మనుగడ కోసం ఫీజురియింబర్స్ మెంట్‌పై యువత పోరు పేరుతో పార్టీ ఉనికికి ఫిజు రియింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, డీఎస్సీ పేరుతో ధర్నాలు చేసే అర్హత లేదని దర్శినియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ తలెఇపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విద్యార్థులకు చెల్లించాల్సిన 4,271 కోట్ల రూపాయలు ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్ధకం చేసి ఇప్పుడు బకాయిలపై తానే ఆందోళనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇటీవలే మంత్రి నారా లోకేష్ 788 కోట్ల ఫీజు రియింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేసిందని, పీజీ విద్యార్థులకు కూడా తిరిగి ఫీజురియింబర్స్‌మెంట్ ప్రారంభించేలా నారా లోకేష్ ఆలోచన చేయడం శుభదాయకం, వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏటా జాబ్ క్యాలెడర్ ఇస్తాం, ఏటా డీఎస్సీ ఇస్తాం అని చెప్పి 5 ఏళ్లు ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా దగా చేసిందని వైసీపీ నాయకుల మాటలు, విద్యార్థులు, యువకులు వినే పరిస్థితి లేదన్నారు.

## ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రజా చైతన్య యాత్రలు

**దర్శి, మార్చి 12, ప్రభాతవార్త**



రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎం ఆధ్వర్యంలో ప్రజలు సమస్యలు తెలుసుకునేందుకు చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలు కార్యక్రమంలో భాగంగా దర్శి మండల కమిటీ ఆధ్వర్యంలో చౌటపాలెం రోడ్డు సుందరయ్య భవన్ బజార్, ఎస్సీ కాలనీ, కూటాల బజారులలో ప్రజలను కలుసుకుని సమస్యలను తెలుసుకోవటం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ మురుగు కాలువలు తీయకపోవడంతో దోమలు బాధతో నిద్ర పట్టడం లేదని తెలిపారు. భాష్యం స్కూల్ ఎదురు బజార్లో మంచినీరు రాత్రి 10గంటలకు వదులుతున్నారని నీళ్ల కోసం నిద్ర మానుకుంటున్నామని తెలిపారు. 4,5 రోజులకు వదులుతున్నారని వాటర్ ట్యాంక్ రెండు సంవత్సరాల నుండి శుభ్రం చేయలేదని స్థానికులు చెప్పారు. ఈ సందర్భంగా సీపీఎం దర్శి మండల కార్యదర్శి సందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నగర పంచాయతీ అధికారులు ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని, సిబ్బందిని పంపి వెంటనే మురుగు కాలువలు, తీసి ,మంచినీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కైప వెంకటకృషాఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు తాండవ రంగారావు, ఉప్పు నారాయణ, ఈమని నాగేశ్వరరావు, ఉప్పుటూరి నాగరాజు, గర్నెపుడి జాన్ సామ్యేల్, బలుమూరి అంజి బాబు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో లోతు దుక్కులు చేసుకోవాలి

**ముండ్లమూరు, మార్చి 12, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలోని ఉమామహేశ్వరపురం, నాయుడుపాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామంలోని వివిధ పంటలను మండల వ్యవసాయాధికారి ఎండీ ఫారుక్, జిల్లా వనరుల కేంద్రం ఏవో శేషమ్మ సందర్శించడం జరిగింది. డీఆర్‌సీ ఏవో రైతులతో మాట్లాడుతూ వేసవిలో లోతు దుక్కులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గన్నారు.

## నౌకరీ ధో నషా నహి కార్యక్రమంలో కైపు

**దర్శి, మార్చి 12, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన నౌకరీ ధో నషా నహి కార్యక్రమంలో ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ బాను చీఫ్ ఏపీ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్కరాజు రామారావు, యూత్ కాంగ్రెస్ నేషనల్ సెక్రటరీ మమత నాగిరెడ్డితో కలిసి పాల్గొడం జరిగింది. ఎన్నికల హామీల లో ఇచ్చిన ఉద్యోగ హామీలను, నిరుద్యోగ బృతి. రాష్ట్రం లో డ్రగ్స్ విపరీతంగా సరఫరా జరుగుతున్న కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అని ప్రభుత్వం మీద నిరసన కార్యక్రమం చేయడం జరిగిందని అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ కైపు వెంకటకృష్ణారెడ్డి తెలిపారు.

## ఒంగోలులో వైసీపీ యువత పోరులో పాల్గొన్న నాయకులు

**ముండ్లమూరు, మార్చి 12, ప్రభాతవార్త**



ఒంగోలులో బుధవారం వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో యువత పోరు కార్యక్రమం కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముండ్లమూరు మండలంలోని వైసీపీ మండల అధ్యక్షులు చింతా శ్రీనివాసులురెడ్డి, వైసీపీ జిల్లా సెక్రటరీ సూదిదేవర అంజయ్య, రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ మేడికొండ జయంతి రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు బంకా నాగిరెడ్డి, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, గొంది అప్పిరెడ్డి, మేడగం రమణారెడ్డి, నిడమానూరు చెంచయ్య, ఇరుగులా కొండారెడ్డి, అబ్బాని అంజిరెడ్డి, బిజ్జం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోటారు సైకిల్ ఢీ.. ముగ్గురు గాయలు

**దర్శి, మార్చి 12, ప్రభాతవార్త**

దర్శి మండలంలోని వట్లపాలెం సింగన్నపాలెం గ్రామాల మధ్యలో రోడ్డుపై బుధవారం సాయంత్రం 7గంటల సమయంలో మోటారు సైకిల్ ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయ.ఇ ఒక మోటారు సైకిల్‌పై పొలం వద్ద రోడ్డుపై ఉన్నటువంటి సింగన్నపాలెం గ్రామానికి చెందిన కందిమల్ల కోటయ్య తలకు కాళ్ళకి దెబ్బ తగలగా బలమైన గాయాలు కావడం జరిగింది. అలాగే మరో మోటారు సైకిల్‌పై ఉన్నటువంటి పొట్లపాలెం గ్రామానికి చెందిన గుంజి సుబ్బారావు, సుజాత లక్ష్మీ బలమైన గాయాలు కావడంతో దర్శి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధమ చికిత్స డాక్టర్ సుమన్ ప్రధమ చికిత్స చేసి వారిని మెరుగైన ఐద్యం కోసం ఒంగోలుకు తరలించారు.

## రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

**నాగులుప్పలపాడు, మార్చి 12, ప్రభాతవార్త**



రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మండల టీడీపీ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్ అన్నారు. జిల్లా పౌరసరఫరాల సంస్థ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కనపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టీడీపీ మండల అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు వద్ద పంటను కొనుగోలు చేసి నెలలు తరబడి నగదు జమ చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. మండల వ్యవసాయాధికారి వెంకటరావు మాట్లా డుతూ ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో టొబాకో గ్రోయర్ కోఆపరేటీవ్ సొసైటీ పర్సన్ ఇన్‌ఛార్జి బి.శ్రీనివాసరావు, సొసైటీ ఇన్‌ఛార్జీ హరినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## కరువు పనులలో అక్రమాలు

**ఒంగోలు టౌన్, మార్చి 12, ప్రభాతవార్త**

రాజకీయ కారణాలతో ఫీల్డ్ అసిస్టెంట్స్‌ను తొలగిస్తున్నారని, ఉపాధి హామీ పనులలో అవినీతి ఆగింది లేదని బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పొటికలపూడి జయరాం జిల్లా కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదు కలకలంరేపింది. డ్వామా అధికారులు నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించగా ఫిర్యాదు చేసిన వ్యక్తిని విచారించకుండా పబ్లిక్ గ్రీవెన్స్ రెక్టోరల్ సిస్టమ్‌లో మరొక వ్యక్తి ఫొటోను అప్‌లోడ్ చేసి నట్లు తెలుస్తోంది. కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో బిసికార్పొరేషన్ ఇడికి విచారణ బాధ్యత అప్పగించడం విశేషం.

## వైభవంగా వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కనిగిరి, మార్చి 12, ప్రభాతవార్త**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కనిగిరి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ ముఖ్య అతిధిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ముందుగా మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా వైఎస్సార్‌సీపీ ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తూ వారి సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు సమానంగా అభివృద్ధి చెందేలా పని చేస్తున్నారు. రాబోయే 2029ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని తిరిగి అధికారంలోకి తెచ్చే బాధ్యత మనందరిపై ఉంది. అందుకోసం కార్యకర్తలంతా ఏకతాటిపై నిలిచి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జడ్పీటీసీలు గుంటక తిరుపతిరెడ్డి, మడతల కస్తూరిరెడ్డి, మితికాల గురవయ్య, సూరసాని మోహన్ రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, వైస్ చైర్మన్ పులి శాంతి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, సర్పంచ్ బాబు, మహిళా నాయకులు భారతి, షకీలా, సుస్మిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

## పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం

### - మాజీ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి

**కనిగిరి, మార్చి 12, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించకుండా చదువుకు దూరం చూసే కుట్ర చేస్తుందని మాజీ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఒంగోలులో జరిగిన యువత పోరు కార్యక్రమంలో భాగంగా జిల్లా వైసీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ వైసీపీ ఇన్‌ఛార్జీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో కలిసి కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా చింతలచెరువు సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ పేదరికం వల్ల పెద్ద చదువులకు ఎవరు దూరం కాకూడదని దృఢ సంకల్పంతో వైసీపీ ప్రభుత్వం విద్యాదీవెన ద్వారా సంపూర్ణ ఫీజు రియింబర్స్‌మెంట్‌ను, వసతి దీవెన ద్వారా హాస్టల్ మెస్ ఛార్జీలను నేరుగా వారి తల్లులు ఆ పిల్లల ఖాతాకి జమ చేస్తూ అమలు చేసిన ఈ పథకాలను కూటమి ప్రభుత్వం పూర్తిగా నీరుగార్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు బకాయిలను తక్షణమే చెల్లించాలని కోరారు.

## ఒంగోలులో వాసవి సమితి శంకుస్థాపన మహోత్సవం ఘనంగా నిర్వహణ

**కనిగిరి, మార్చి 12, ప్రభాతవార్త**



ఒంగోలు నగరంలో బుధవారం వాసవి సమితి శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. ఈ మహోత్సవంలో ఏపీ వాసవి సత్ర సముదాయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వాసవి సమాజ సేవకు అంకితభావంతో పని చేస్తోంది సమాజంలో ఆర్యవైశ్యుల పాత్ర మరింత బలపడాలని, యువత సేవా కార్యక్రమాలలో ముందుకు రావాలని సూచించారు. ఈ సందర్భంగా కనిగిరి పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు వాసవి సంఘం అధ్యక్షులు దేవకి శ్రీనివాసులు, వాసవి సంఘం సెక్రటరీ కొలుపర్తి వెంకటస్వామి, వాసవి సంఘ ట్రెజరర్ బచ్చు రమేష్, తడికమళ్ళ వెంకటేశ్వరరావు, కోట కొండలు, రాచపూటి వెంకటేశ్వర్లు, దేవకి సుబ్రహ్మణ్యం, పైడిమర్రి సుబ్బయ్య, రాచర్ల నరేష్, ముచ్చర్ల ధర్మ తదితరులు హాజరై తమ సంఘీబావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, వైశ్య సంఘం సభ్యులు పాల్గొని వాసవి సమితి అభివృద్ధికి తమ మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో కనిగిరి పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, ఇతర సాంఘిక నాయకులు ఉన్నారు. కార్యక్రమం ఘనంగా కొనసాగి, భక్తుల హర్షధ్వానాలతో ముగిసింది.

## యర్రంరెడ్డి చెన్నారెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన ఇన్‌ఛార్జీ దద్దాల

**కనిగిరి, మార్చి 12, ప్రభాతవార్త**



హైకోర్టు లాయర్ యర్రంరెడ్డి నాగిరెడ్డి తండ్రి యర్రంరెడ్డి చెన్నారెడ్డి అనారోగ్యంతో పరమపదించారు. ఈ విషాధ వార్త తెలుసుకున్న కనిగిరి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్ బుధవారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి బాధను పంచుకున్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జడ్పీటీసీ, కనిగిరి మండల అధ్యక్షులు మడతల కస్తూరిరెడ్డి, రాష్ట్ర క్యాదర్శి కేవీ రమణారెడ్డి, రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ సూరసాని మోహన్‌రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, పీసీపల్లి మండల అధ్యక్షులు గోపవరపు బొర్రారెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, సైకం స్వర్ణ ఏడుకొండలు, మున్సిపల్ విభాగం అధ్యక్షులు సిరుప గోవర్ధన్‌రెడ్డి, ప్రచార విభాగం అధ్యక్షులు దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మూలే రాజశేఖర్‌రెడ్డి, పసుపులేటి అరుణోదర్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిభా విద్యార్థులు చదువుల్లో రాణించాలి

### - జనవిజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షుడు గయాజ్ భాషా

**కనిగిరి, మార్చి 12, ప్రభాతవార్త**



విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించగలరని జనవిజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షుడు షేక్ గయాజ్ భాషా అన్నారు. బుధవారం కనిగిరి కస్తూరిభా పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో మాట్లాడిన ఆయన రోజుకు కనీసం 17 గంటలు చదువుకు కేటాయించి పబ్లిక్ పరీక్షల్లో అద్భుతమైన మార్కులు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మీరు భాగా చదివి మంచి ఉద్యోగాలు సాధిస్తే కుటుంబ పరిస్థితిని మెరుగుపరుచుకోవచ్చు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ హసీనా బేగం, ఎస్ఎంసీ చైర్ పర్సన్ శోభారాణి, ఎస్ఎంసీ సభ్యులు నాగరాజు, పద్మ తదితరులు పాల్గొన్నారు. తదుపరి పేరెంట్స్ మీట్‌లో ముఖ్య అతిధిగా మాట్లాడిన గయాజ్ బాషా, ఇంటర్మీడియట్ ఎక్కువ మంది విద్యార్థులను చేర్పించేందుకు కృషి చేస్తానని, విద్యార్థులకు అవసరమైన తోడ్పాటు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు.

## 15న విజయవాడలో దీక్షలు - ఎస్ఎఫ్ఐ వినోద్ వెల్లడి

**ఒంగోలు టౌన్, మార్చి 12, ప్రభాతవార్త**

పెండింగ్ ఫీజు రీఎంబర్స్‌మెంట్ చెల్లించాలని, మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయవద్దని డిమాండ్ చేస్తూ ఈ నెల 15న విజయవాడలో దీక్షలు చేపడుతున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ వినోద్ తెలిపారు. స్థానిక ఎల్‌బిజి భవనంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఛలో విజయవాడ సందర్భంగా నెల రోజులలో సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోలేదన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి బి.వీరాస్వామి, దేవా, విజయ్, ఆనంద్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## కాంప్లెక్స్ స్థాయి క్లష్టర్ సమావేశం

**వేటపాలెం, మార్చి 12, ప్రభాతవార్త**



జిల్లా పరిషత్ హైస్కూల్ పందిళ్ళపల్లిలో కాంప్లెక్స్ స్థాయి క్లష్టర్ మీటింగ్ వివిధ ప్రాధమిక,ప్రాదమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ చైర్మన్ ఎం.శేఖరరావు అధ్యక్షతన మండల విద్యాశాఖ అధికారి పురుషొత్తం పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబలైజేషన్ ఆఫీసర్ పి.శ్రీనివాసరెడ్డి అబ్జర్వర్‌గా విజిట్ చేయడం జరిగింది. టీచర్లందరూ ఎప్పటికప్పుడూ విద్యార్థుల స్థాయికి అనుగుణంగా నూతన వ్యూహాలు అనుసరిస్తూ తమ బోధన అభ్యసన పద్దతులను మార్చుకుంటూ సీడీ, గ్రేడ్‌లో ఉనన నవిద్యార్థులకు మెరుగైన స్థాయికి తీసుకురావాలని కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ సూచించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బూచేపల్లిని కలిసిన మండల బ్రహ్మారెడ్డి

**చిన్నగంజాం, మార్చి 12, ప్రభాతవార్త**



దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు అశోది బ్రహ్మానందరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. చీమకుర్తిలోని ఆయన స్వగృహానికి వెళ్లి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలోఆయన వెంట నల్లమోతు జయసింహారెడ్డి, ఎం.హేమంత్ కుమార్‌రెడ్డి, కోట సుబ్బరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

13-03Pg5exHMNWJQECPTL.qxd:13-03Pg5exHMNWJQECPTL.qxd 01/01/01 9:59 AM Page 1



# విద్యార్థుల ఫీజు బకాయిలపై ఒత్తిడి చేయొద్దు: మంత్రి లోకేష్



**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కొన్ని కళాశాలలు విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నట్టు "ఎక్స్" వేదిక లో మంత్రి నారా లోకేశ్ పోస్ట్ చేశారు. ఈ విషయాన్ని పట్ట భద్రుల ఎమ్మెల్సీలు తన దృష్టికి తీసుకొచ్చారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రూ.788 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించామని లోకేశ్ గుర్తు చేశారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో తాను జరిపిన చర్చల్లో భాగంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం పెట్టిన రూ.4,271 కోట్ల బకాయిలు కూడా విడతల వారీగా చెల్లిస్తామని చెప్పినట్టు తెలిపారు. తన ప్రతిపాదనకు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కూడా అంగీకరించాయని లోకేశ్ గుర్తు చేశారు. గత ప్రభుత్వ విధానాన్ని మార్చి ఇప్పుడు ఫీజులు నేరుగా కళాశాలలకే చెల్లిస్తున్నట్లు మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి మిగిలిన ఫీజు బకాయిలు అతి త్వరలోనే చెల్లిస్తామన్నారు. ఒకవేళ ఏదైనా కళాశాల యాజమాన్యం విద్యార్థులపై ఒత్తిడి చేస్తే తల్లిదండ్రులు నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఒత్తిడి చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తల్లిదండ్రులు, విద్యార్థులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా చేయాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని తేల్చిచెప్పారు. ఒక వేళ ఏదైనా కళాశాల యాజమాన్యం విద్యార్థుల పై ఒత్తిడి చేస్తే తల్లిదండ్రులు నేరుగా నా దృష్టికి తీసుకురండి.

ఒత్తిడి చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటాం. తల్లితండ్రులు, విద్యార్థుల పై ఎటువంటి ఒత్తిడి లేకుండా చేయాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు.

# ఉక్కు రంగంలో స్థిరమైన అభివృద్ధికి ప్రణాళికలు

## కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ



సభలో మాట్లాడుతున్న కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:**ముడి ఉక్కు ఉత్పత్తిలో ప్రపంచంలో భారతదేశం రెండవ అతిపెద్ద దేశంగా అవతరించడం ఆనందంగా ఉందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో బుధవారం నిర్వహించిన నూతన స్టీల్ సెక్టార్‌లో పరిశోధన.అభివృద్ధి స్టీల్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ మిషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఆర్టీఎంఐ) వెబ్‌పోర్టల్‌లో స్టీల్ కొల్లాబ్ ప్లాట్ ఫారమ్‌ను కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ స్టీల్ పరిశ్రమ రంగంలో సాధించిన అభివృద్ధి గురించి చర్చించడం ఆనందంగా ఉందని అన్నారు. నూతన స్టీల్ సెక్టార్‌లో పరిశోధన మరియు అభివృద్ధి , స్టీల్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ మిషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఆర్టీఎంఐ) వెబ్ పోర్టల్‌లో స్టీల్ కొల్లాబ్ ప్లాట్ ఫారమ్‌ను విజయవంతంగా ప్రారంభించడం ద్వారా ఉక్కు తయారీలో నూతన ఆవిష్కరణలు, స్థిరత్వం, సాంకేతిక పురోగతిని ప్రోత్సహించడానికి ప్రధాన మోదీ నాయకత్వంలో బలమైన పునాదిని వేశామని పేర్కొన్నారు. 2020 21 ఆర్థిక సంవత్సరం నుంచి ఉక్కు డిమాండ్ వృద్ధి బిదిశ వృద్ధిని అధిగమించిందని, ఇది ఆర్థిక అభివృద్ధిలో కీలకమని పేర్కొన్నారు.స్టీల్ రంగ వృద్ధిలో స్థిరత్వాన్ని సాధించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కింద ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాలు ఈ రంగం అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. ఎస్ఆర్టీఎంఐ వెబ్ సైట్ ద్వారా ఆసక్తిగల వాటాదారులను, ఈ రంగం అభివృద్ధికి సహకరించడానికి ఆహ్వానిస్తున్నట్టు, నూతనంగా ప్రారంభించిన మూడు ఆర్ అండ్ డి పథకాలు స్టీల్ రంగ అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయన్నారు.

పరిశ్రమ నాయకులు, విద్యా నిపుణులు, టెక్నాలజీ ప్రొవైడర్లు, స్టార్టప్‌లు వంటి వాటాదారులంతా ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని స్టీల్ పరిశ్రమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టీల్, విద్యారంగం ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

# అధికారం లేకున్నా పార్టీ వెంటే ఉన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

## వైఎస్సార్సీ ఆవిర్భావ దినోత్సవంలో మాజీ సిఎం జగన్



వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాక ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతున్న జగన్

**విజయవాడ మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బ్రావో ద్వారా నికి గురయ్యారు. ఇన్నేళ్ల ప్రయాణంలో తన వెంట నడిచిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఓ సందేశం విడుదల చేశారాయన . నాన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ఆర్ ఆశయాల సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని నాటి నుంచి నేటి వరకూ తమ భుజస్కందాలపై మోస్తున్న కార్యకర్తలు , అభిమానులు, శ్రేయోభిలాషులు, నాయకులందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. నా ఒక్కడితో మొదలై ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, ప్రజల ఆశీస్సులతో శక్తివంతమైన రాజకీయ పార్టీగా ఎదిగిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఈ సుదీర్ఘ కాలంలో పార్టీ నిరంతర ప్రజలతోనే ఉంది. ప్రజల కోసం పనిచేస్తూనే ఉంది. అధికారంలో ఉన్న ఆ ఐదేళ్లలో దేశ రాజకీయ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఏ పార్టీ చేయని విధంగా సంక్షేమం, అభివృద్ధిని అందించింది. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం, సుస్థిర ఆర్థిక వృద్ధిని సాధించడం దేశంలోనే రాష్ట్రాన్ని నంబర్ వన్గఆ నిలపడమే లక్ష్యంగా ముందుకు సాగుతుంది. విలువలకు విశ్వసనీయతకు ప్రతీకగా నిలిచిన పార్టీ పట్ల నా పట్ల నమ్మకంతో విశ్వాసంతో నాతో నడుస్తున్న పార్టీ కార్యకర్తలకు నాయకులకు శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు అంటూ ఇవాళ పార్టీ కేంద్రకార్యాలయంలో జరిగిన వేడుకల చిత్రాలను షేర్ చేశారాయన.

# మానసిక ఒత్తిడిని తగ్గించే 'ఆర్ట్ ఆఫ్ లివింగ్'

**గుంతకల్లు రైల్వే,మార్చి 12,ప్రభాతవార్త** ప్రస్తుత స్పీడ్ యుగంలో ప్రజల్లో ప్రశాంతత కరువై ఆనందానికి నోచుకోలేక హృద్రోగ వ్యాధుల బారిన పడుతున్నారని వక్తలు పేర్కొన్నారు. ఆద్యాత్మిక గురువు రవి శంకర్ మానవ జీవన విధానం, శైలీ, అంశాలను పరిగణనలోకి తీసుకుని 1981లో స్థాపించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ కార్యక్రమం ద్వారా రైల్వే కార్మికులలో ప్రశాంతతను నెలకొల్పుకునేందుకు డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆయన మార్గ దర్శకత్వంలో బుధవారం స్థానిక రైల్వే ఇన్స్‌టిట్యూట్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ కాలానుగుణంగా వ్యవస్థలో వస్తున్న పరిణామాల వల్ల సగటు మనిషికి ప్రశాంతతా కరువైందన్నారు. తద్వారా స్ట్రెస్‌కు గురై మానసికంగా ప్రశాంతత కోల్పోయి మెదడు,గుండెలపై ఒత్తిడి పెరిగి అనారోగ్యాలకు కారణమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిపిఓ క్యాప్రిల్ అరోరా, స్వచ్ఛంధ సేవ సంస్థ ప్రతినిధి మమత, అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ రిజిస్ట్రేషన్లకు ఇబ్బందులు లేవు

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు కసరత్తు చేస్తున్నాం: మంత్రి అనగాని

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఇళ్ల స్థలాలు ఎలా ఇవ్వాలనే అంశంపై సీఎం ఆదేశాలతో కసరత్తు చేస్తున్నామని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేసారు.పాత్రికేయులకు ఇళ్ళ పటాలు ఇచ్చే అంశంపై ఇచ్చిన మాటలకు సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారన్నారు.ఈ సందర్భంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు,ఆదేశాలను కుడా పరిగణనలోకి తీసుకుని ఆమోద్యయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇళ్ల స్థలాలు ఎలా ఇవ్వాలనే అంశంపై సీఎం ఆలోచన చేస్తున్నారన్నారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు అంశంపై అసెంబ్లీలో పలువురు శాసనసభ్యులు ప్రశ్నించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై ప్రశ్నలు అడిగిన కొణతాల, కాలవ శ్రీనివాసులు కొణతాల, కాలవ శ్రీనివాసుల ప్రశ్నకు సమాధానం ఇచ్చిన మంత్రి అనగాని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది రేషన్‌కార్డు ఉన్న చోటే స్థలం ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం ఇళ్ల స్థలాల కేటాయింపుపై క్యాబినెట్ సబ్ కమిటీ అధ్యయనం చేస్తోంది ఇళ్ల స్థలాల కేటాయింపుపై కేబినెట్ సబ్ కమిటీ ప్రతిపాదనలు చేస్తోంది జర్నలిస్టులకు తక్కువ ధరకే స్థలాలు ఇవ్వడం సరికాదని సుప్రీంకోర్టు తెలిపింది .ఇళ్ల స్థలాలు ఎలా ఇవ్వాలనే అంశంపై సీఎం ఆదేశాలతో ఈ విషయంలో అధ్యయనం చేస్తున్నామన్నారు.చేస్తున్నాం గత ప్రభుత్వం జర్నలిస్టులను కూడా మోసం చేసింది ఇళ్ల పట్టాలు ఇస్తామంటూ గత ప్రభుత్వం మోసం చేసింది జర్నలిస్టులపై భారం మోపేలా ఇళ్ల పట్టాల జీవోను ఇచ్చిందన్నారు.అది కుడా కార్యచరణకు నోచుకోని స్థితిలో ఉందన్నారు. రీ సర్వేలో తలెత్తిన సమస్యలను పరిష్క రించాం జాయింట్ ఎల్పీఎమ్ ల పరిష్కారానికి



ప్రత్యేక చర్యలు ప్రస్తుతం భూముల రిజిస్ట్రేషన్లకు ఎటువంటి ఇబ్బం దుల్లేవని మరో ప్రశ్నకు అనగాని సత్యప్రసాద్ బదులు ఇచ్చారు.గత ప్రభుత్వ కాలంలో జరిపిన రీ సర్వేలో తలెత్తిన సమస్యలను దాదాపు 98 శాతం పైగా పరిష్కరించామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. జాయింట్ ఎల్పీఎమ్ లలో ఏర్పడిన సమస్య కారణంగా భూ యజమానులు భూములు మ్యుటేషన్ చేసుకునేందుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని, గత ప్రభుత్వం శాస్త్రీయంగా రీ సర్వే ప్రాజెక్ట్ ను అమలు చేయకపోవడం వలనే ఈ సమస్యలు తలెత్తాయని చెప్పారు. మంగళవారం శాసనసభలో రీ సర్వేలో తలెత్తిన సమస్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి అనగాని సత్యప్రసాద్ సమా ధాన మిచ్చారు. జాయింట్ ఎల్పీఎమ్ లలో సమస్యలు ఉత్పన్నమయ్యాయని చెప్పారు. ఒకే ఎల్పీఎమ్ లో వేర్వేరు భూ యజమానులు ఉండడంతో వారిని వ్యక్తిగత ల్యాండ్ పార్సిల్స్ గా సబ్ డివిజన్ చేసేంత వరకు వారు తమ ఆస్తులను మ్యుటేషన్ లేదా రిజిస్ట్రేషన్ చేయించడానికి ఇబ్బంది ఏర్పడిందన్నారు. జాయింట్ ఎల్పీఎమ్ లను విడగొట్టి రిజిస్ట్రేషన్ కు అనుకూలంగా మార్చేందుకు గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆన్లైన్ సబ్ డివిజన్ సిటిజన్ సర్వీసులను ప్రవేశపెట్టామన్నారు. సబ్ డివిజన్ చేసుకునే భూ యజమానులకు 01.01.2025 నుండి ఆరు నెలల పాటు ఫీజు నుండి మినహాయింపు నిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. భూ యజమానులు ఇబ్బంది లేకుండా తమ భూములను సబ్ డివిజన్ చేయించుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.

# చేనేత కార్మికులకు, డ్వాక్రా మహిళలకు సబ్సిడీపై నాణ్యమైన నూలు

## - మంత్రి సవిత

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** చేనేత కార్మికులతో పాటు డ్వాక్రా సంఘాల్లో ఉండే చేనేత వృత్తిలో ఉండే మహిళలకు నాణ్యమైన నూలును 15 శాతం సబ్సిడీతో ఇస్తున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. బుధవారం శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నపై మంత్రి స్పందించారు. ముడి సరుకు సరఫరా పథకం కింద చేనేత కార్మికులకు, డ్వాక్రా చేనేత మహిళలకు 15 శాతం సబ్సిడీపై నాణ్యమైన నూలు అందజేస్తున్నామన్నారు. నూలుపై సబ్సిడీతో పాటు రవాణాపై ఒకటి నుంచి 10 శాతం రవాణా సబ్సిడీ కూడా అందజేస్తున్నామన్నారు. జ్యూట్/కాయర్ నూలుపై 10 శాతం, పట్టు నూలుపై ఒక శాతం, సాధారణ అమ్మకాలపై 2.5 శాతం రవాణా సబ్సిడీ ఇస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ పథకం కింద చేనేత, డ్వాకా మహిళలతో పాటు సహకార సంఘాలు, సంయుక్త బాధ్యతా గ్రూపుల సభ్యులతో పాటు వ్యాపారులకు కూడా ఈ సబ్సిడీ అందజేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.రవాణా రాయితీ కుడా 1నుంచి 10 శాతం అందజేస్తున్నాం, జ్యూట్/కాయర్ నూలుపై 10 శాతం, పట్టు నూలుపై ఒక శాతం, సాధారణ అమ్మకాలపై 2.5 శాతం మేర రవాణా సబ్సిడీ ఇస్తున్నాం నేత సహకార సంఘాలు, వ్యాపారులకు సబ్సిడీ అందజేస్తున్నా మన్నారు.

# రెండు ప్రైవేటు బస్సులు ఢీ

## ఒకరు మృతి, 40 మందికి పైగా గాయాలు

**మదనపల్లి క్రైమ్, మార్చి 12 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దులోని కర్ణాటక రాయల్పాడు వద్ద రెండు ప్రైవేటు బస్సులు ఢీకొని, ఒకరు మృతి చెందిన విషాదకర సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 40 మందికి పైగా గాయపడ్డారు. సువర్ణముఖి ట్రావెల్స్ బస్సు కండక్టర్ గంగాధర అలియాస్ బాబు (35) మృతి చెందాడు. ప్రమాదముకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఏఆర్ ట్రావెల్స్ కు చెందిన ప్రైవేట్ బస్సు బెంగళూరు నుంచి నంద్యాలకు వెళ్తుండగా, సువర్ణముఖి ట్రావెల్స్ బస్సు కడప నుంచి బెంగళూరుకు వెళ్తోంది. ఈ రెండు బస్సులు మదనపల్లి సమీపంలోని రాయల్పాడు వద్ద బుధవారం తెల్లవారుజామున ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సువర్ణముఖి ట్రావెల్స్ కండక్టర్ గంగాధర్ మృతిచెందగా, రెండు బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు 40 మంది వరకు గాయపడ్డారు. వీరిలో ఏడు మందికి తీవ్ర గాయాలయ్యాయి. గాయ పడిన తరలించారు కోలారు, శ్రీనివాసపురం, మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న రాయల్పాడు పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.



చనిపోయిన బస్సు కండక్టర్ గంగాధర్ ( ఫైల్ ఫోటో )

క్షతగాత్రులను 108 వాహనాల్లో వివిధ ఆసుపత్రులకు తరలింపు చేసి, మృతదేహాన్ని శ్రీనివాసపురంకు తరలించారు.

ప్రమాదము సంబంధించి రాయల్పాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జలవనరుల శాఖలో అద్భుత ఫలితాలు

## మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కారు ఉండడంవల్ల అద్భుత ఫలితాలు సాధ్యమవుతున్నాయని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్స్ నిధులు మంజూరు చేయడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున కేంద్ర ప్రభుత్వానికి, నిధుల సాధనకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు రూ. 5052 కోట్లు పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్స్ నిధులు వచ్చినట్లు చెప్పారు. నిధులు సకాలంలో రావడం కేంద్రం పెద్ద మనసుతో సహకరించటం వల్ల పట్టాలు తప్పిన పోలవరం పనులు నేడు పరుగులు పెడుతున్నాయి అన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులకు టైం షెడ్యూల్ నిర్ణయించుకుని నిర్మాణ సంస్థలైన మేఘా ఇంజనీరింగ్, బావర్, అఫ్రి లతో సమన్వయం చేసుకుంటూ శరవేగంతో చేస్తున్నట్లు చెప్పారు. అలాగే అంతర్జాతీయ నిపుణులు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, అధికారులు, కేంద్ర జలశక్తి సంఘ ప్రతినిధులు పూర్తి సహాయ సహకారాలతో పనులు షెడ్యూల్ టైం లో పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పనుల ప్రగతిని సందర్శించి సంతృప్తి చెందిన తర్వాతే అడ్వాన్స్ నిధులు ఇవ్వడం ఆనందదాయకమన్నారు. 2014 19 కాలంలో 72 శాతం పోలవరం పనులు పూర్తి చేసి, అప్ప చెబితే, జగన్ ధ్వంసరచనకు పూనుకొని, ఎక్కడ పనులు అక్కడే వదిలేసి దయాఫ్రం వాల్ ధ్వంశానికి కారకుడు అయ్యాడు అన్నారు. ఇదే, గత టిడిపి ప్రభుత్వ కాలంలో చేసిన పనులు తాలూకు, రియంబర్స్మెంట్ నిధులు జగన్ హయాంలో వస్తే, ఆ నిధులు కూడా ప్రాజెక్టుకి ఖర్చు పెట్టకుండా దారి మళ్లించాడని మంత్రి నిమ్మల ధ్వజమెత్తారు. దయాఫ్రమ్ వాల్ పనులకు ప్రస్తుతం రెండు కట్టర్లను ఉపయోగిస్తున్నాం అని, ఇప్పటి వరకు 136 మీటర్లు పొడవున, 6700 చదరపు మీటర్లు డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తయిందని స్పష్టం చేశారు. ఏప్రిల్ మొదటి వారం నుండి, మూడో కట్టర్ కూడా అందుబాటులకి వస్తుందని తెలిపారు. ఎగువ కాఫర్ డ్యాంను బలోపేతం చేయడానికి, బట్రస్ డ్యాం ఇప్పటికే మొదలై శరవేగంగా జరుగుతున్నాయని, వీటితో పాటు క్లే రీచ్ లో డివాల్ నిర్మాణానికి సంబందించి, వైబ్రో కాంపాక్షన్ పనులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. ఈ ఏడాది డిసెంబరుకి దయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి చేస్తామని, డివాల్ కి సమాంతరంగా ఈసిఆర్ఎఫ్ డ్యాం, తదితర ప్రాజెక్టు పనులు చేస్తూ, 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టు పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల పునరుద్ఘాటించారు.అలాగే ప్రాజెక్టు నిర్మాణంలో అంతర్భాగమైన నిర్వాసితుల బాధలను తీర్చడానికి ఏడేళ్ళ తరువాత, నేరుగా 990 కోట్ల రూపాయలను, చంద్రబాబు వారి ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. ఈ కారణంగానే నిర్వాసితులు ఈ ఏడాది సంక్రాంతిని ఘనంగా జరుపుకున్నట్లు ఆయన వివరించారు.

# ఫీజుపోరు అని పేరుపెట్టి.. యువత పోరుగా మార్చారు

## - మంత్రి లోకేష్ ధ్వజం

**సచివాలయం,మార్చి 12,ప్రభాతవార్త :** వైసీపీనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి,... ఇప్పుడు వారే ధర్నాలు చేస్తున్నారని విద్య,ఐటి శాఖలమంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. శాసనమండలిలో ఉద్యోగాల కల్పన,నిరుద్యోగ భృతి,ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపుల అంశంపై వైసీపీ సభ్యులు వాయిదా తీర్మానానికి పట్టుబట్టారు.మండలి చైర మన్ వాయిదా తీర్మానాన్ని తిరస్కరించారు.దీంతో వైసీపీ సభ్యులు ప్రశ్నోత్తరాలను అడ్డుకున్నారు.దీనిపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ అన్ని విషయాలపై చర్చకు సిద్ధం,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఉద్యోగాలు,ఉపాది కల్పన పైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.గత ప్రభుత్వ బకాయిలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం,ఫీజు పోరు అని పేరు పెట్టి,యువత పోరుగా పేరు మార్చడం వింతగా ఉంది.బయట నవ్వుకుంటున్నారు. ఏ విషయంపై పోరాడుతున్నారో వైసీపీకి స్పష్టత లేదు.ఒక పెద్దాయన నాతో చెప్పాడు.

,ఓ వ్యక్తిని హిందూపూర్ కోర్టుకు తీసుకెళ్ళాగా జడ్జిముందు బోరున ఏడ్చాడు.నాకు తల్లి దండ్రులు లేరు,నాకు అన్యాయం జరుగుతోంది, నన్ను క్షమించండి అని వేడుకున్నాడు, ఎందుకు అమాయకుడిని తీసుకొచ్చి ఇబ్బందులు పెడుతున్నారని జడ్జి పోలీసులను అడిగారు. అప్పుడు తల్లిదండ్రులను చంపింది ఇతనే అని పోలీసులు చెబుతారు.జగన్‌రెడ్డి తీరు కూడా ఇదేవిధంగా ఉంది,.

# నూతన బైపాస్ రైలు మార్గాన్ని తనిఖీ చేసిన భద్రతా కమీషనర్



**గుంతకల్లు రైల్వే,మార్చి 12,ప్రభాతవార్త** దక్షిణ మద్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో రైళ్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా, రైళ్ల నిర్వహణ సజావుగా సాగేందుకు కొత్తగా నిర్మించిన బైపాస్ రైలు మార్గాన్ని రైల్వే భద్రతా కమీషనర్ మాధవి విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఉత్తర-దక్షిణ రాష్ట్రాల మద్య గుంతకల్లు రైల్వే డివిజన్ మీదుగా నిత్యం రద్దీగా ఉండే ఈ రైలు మార్గంలో బైపాస్ రైలు మార్గం నిర్మాణ అవైశ్యకతను గుర్తించిన రైల్వే శాఖ సికింద్రాబాద్ రైల్వే డివిజన్‌లోని నూళేహల్లి(పశ్చిమ)-గుంతకల్లు డివిజన్‌లోని నాల్వార్(ఉత్తర)ల మద్య 12కి.మీల నూతన బైపాస్ రైలు మార్గాన్ని విద్యుదీకరణతో సహా ఏర్పాటు చేసింది. ఈ మార్గాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖకు చెందిన సికింద్రాబాద్ సర్కిల్ భద్రతా కమిషనర్ మాధవి,ఆర్ఎంలు చంద్రశేఖర్ గుప్తా, భరేష్ కుమార్,భద్రతా కమీషన్‌కు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు,రైల్వేకు చెందిన ఆయా కీలక విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నత అధికారులతో కలిసి నూతనంగా నిర్మించిన అప్ అండ్ డౌన్ బైపాస్ రైలు మార్గాలను బుధవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు.

రైలు మార్గం సామర్థ్యం,పటిష్టతలను నిర్ధారించేందుకు ప్రత్యేక యాంత్రిక పరికరాలతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐదు మోటర్ ట్రాలీలలో తనిఖీలు నిర్వహించారు. లైట్ రన్‌లను గంటకు 120కి.మీల వేగంతో వేగ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మద్య రైల్వే గుంతకల్లు,సికింద్రాబాద్ డివిజన్‌లకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు,సీనియర్ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిల్‌లో మార్షల్స్‌పై బొత్స ఆగ్రహం

**విజయవాడ మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** శాసనమండలిలో మార్షల్స్ ఏర్పాటుపై శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది దుష్ట సంస్కృతిద అని బొత్స పేర్కొన్నారు. ఇది పెద్దల సభఅని ఇలా చేయడం సబబు కాని ఛైర్మన్ బదులిచ్చారు. మీ సీట్లులో ఉండి నిరసన తెలుపుకోవచ్చని ఛైర్మన్ సూచించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా శాసనమండలి నుంచి వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బయటకు వెళ్లిపోయారు. విపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ బాబు షూరిటీతో ప్రజలను మోసం చేశారు. ప్రభుత్వం వచ్చిన మరునాటి నుంచే నిరుద్యోగ భృతి ఇస్తామని మోసం చేశారు. ఇవాళ మేము సభలో ఇదే అంశంపై ప్రశ్నించాం. మేము ప్రశ్నించటం తప్పు అన్నట్లుగా మార్షల్స్‌ను సభలో ఇదే అంశంపై ప్రశ్నించాం. మేము ప్రశ్నించటం తప్పు అన్నట్లుగా మార్షల్స్‌ను సభల మోహరించారు. వారి వైఖరికి నిరసనగా సభ నుంచి వాకౌట్ చేసి బయటకు వచ్చాం. ఏమైనా అడిగితే గత ప్రభుత్వ బకాయిలు అంటారు. డిసెంబర్ వరకు

## దుష్ట సంస్కృతి అంటూ వ్యాఖ్య

బకాయిలు మొత్తం ఇచ్చాం. ఆ తరువాత ఎన్నికల రావటంతో పెండింగ్ పడ్డాయి. ఏదైనా అడిగితే వచ్చే నెల వచ్చే నెల అంటారు. ఈ ప్రభుత్వం మాటలు తప్ప ఏమీ చేయటం లేదు అని అన్నారు. సామాన్యుల కోసం రైతుల కోసం , రైతు కూలీల కోసం మేం మాట్లాడితే మార్షల్స్ మాపై దాడికి ప్రయత్నిస్తారా? ప్రజల పక్షాన పోరాడుతున్న మా అందరినీ ఇలా చేస్తారా? ప్రభుత్వ విధానాలను ఖండిస్తున్నాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎప్పుడు ఇస్తారు. జాబ్ క్యాలెండర్ ఎప్పుడు ప్రకటిస్తారు. తేదీలు ప్రకటించండి వాళ్ళే లేఖలు ఇచ్చి వాళ్ళే మోసం చేస్తున్న అసమర్థ ప్రభుత్వం. ఒక ముఖ్యమంత్రి లేఖ ఇస్తే ఏపీపీఎస్సీ తిరస్కరించిన సందర్భం ఏమైనా ఉందా. అందుకే ఇవాళ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తున్నాం అని బొత్స సత్య నారాయన మండిపడ్డారు.ఏపీ శాసనమండలి సమావేశాలు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే వైసీపీ సభ్యుల ఆందోళనలతో గందరగోళ పరిస్థితి నెలకొంది. మండలిలో విద్యారంగ సమస్యలపై వైసీపీ వాయిదా తీర్మానం ఇచ్చింది. అయితే వాయిదా తీర్మానాన్ని ఛైర్మన్ మోషేన్‌రాజు తిరస్కరించారు. వాయిదా తీర్మా నంపై చర్చకు వైసీపీ సభ్యులు పట్టుబట్టారు. నిరుద్యోగభృతి, ఉపాధికల్పన, ఫీజ్ రీయింబర్స్ మెంట్ బకాయిల చెల్లింపులపై నినాదాలు చేశారు.

# చంద్రబాబు జీవితమంటేనే కుట్రలు, హత్య రాజకీయాలు: నందమూరి లక్ష్మీ పార్వతి

**విజయవాడ మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** హత్యా రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు అని మండిపడ్డారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి. అలాగే చంద్రబాబు రాజకీయ జీవితం అంతా కుట్రలు, హత్యా రాజకీయాలో అని ఆరోపించారు. పోలీసుల మీద దాడులు చేయించిన వ్యక్తి చంద్రబాబు అనిఅన్నారు. పరిపాలన చేయటం చేతగాని అసమర్థుడు చంద్రబాబు అంటూ ఘాటు విమర్శలు చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ కుట్రలు కుతంత్రాలకు ప్రతిబింబంచంద్రబాబు తన చేతికి మట్టి అంటకుండా పని కానిచ్చే వ్యక్తి చంద్రబాబు. తన రాజకీయ జీవితం అంతా కుట్రలు, హత్యా రాజకీయాలే. అసెంబ్లీలో పచ్చి బూతులు మాట్లాడుతూ బయట మాత్రం సుద్దులు చెప్తున్నారు. వైఎస్ జగన్ ఆయన కుటుంబ సభ్యుల మీద పచ్చిగా మాట్లాడుతున్నారు. మరి వారి మీద కేసులు, శిక్షలు ఎందుకు విధించడం లేదు. వైఎస్ జగన్ హయాంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేశారు. ఆ పథకాలకు పేరు పెడితే తప్పు పడుతున్నారు. మరి చంద్రబాబు హయాంలో ప్రతి చెట్టు, పుట్టకు పచ్చ రంగులు వేయలేదా? చంద్రన్న తోఫా పేరుతో సంచుల మీద కూడా చంద్రబాబు ఫోటోలు వేయలేదా? రాజకీయ కక్షతోనే ఎన్టీఆర్‌ని పదవి నుంచి దించేశారు. నన్ను రోడ్డు మీద పడేశారు.

13-3Pg6exHMNWJQE.qxd:13-3Pg6exHMNWJQE.qxd 01/01/01 9:43 AM Page 1





విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# 14న గిరి ప్రదక్షణ

**ఇంద్రకీలాద్రి, మార్చి 12, ప్రభాత'వార్త' :** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మవారి ఆలయంనుండి శ్రీ గంగాభవానీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల గిరి ప్రదక్షణ ఈనెల 14 శుక్రవారం జరుగుతుందని ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. ఉదయం 5.55గంటలకు పాత గాలిగోపురం, ఘాట్‌రోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత అమ్మవారి ఆలయం వద్ద ఈ గిరి ప్రదక్షణ ప్రారంభమై, విద్యాధరపురం, నాలుగుస్థంబాల సెంటర్, పాలఫ్యాక్టరీ, కెబిఎన్ కాలేజ్, బ్రాహ్మణ వీధి గుండా శ్రీ అమ్మవారి ఆలయానికి చేరుకుంటుందని ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఇఓ తెలిపారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:**

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి బుధవారం విజయవాడకు చెందిన గొట్టిపాటి వేంకట రమణ రు1,00,116లను, గొట్టిపాటి అరుణకుమారి రు1,00,116లను విరాళంగా అందించారు. దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రంలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# వరుస దొంగతనాల కేసులను ఛేదించిన గజపతినగరం పోలీసులు

**గజపతినగరం, మార్చి 12 ప్రభాతవార్త :** గజపతినగరంలో గత నెల 21వ తేదీన సంచలనం సృష్టించిన 8 షాపుల్లో వరుస దొంగతనాలు కేసులను గజపతినగరం పోలీసులు అత్యంత చాకచక్యంగా సేదించారు. ఈ కేసు కు సంబంధించి నలుగురు అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 88 వేల 620 రూపాయలు నగదు, 9 స్మార్ట్ సెల్ ఫోన్లు, మూడు చేతి వాచీలు, ఒక ల్యాప్‌టాప్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులకు సంబంధించి బొబ్బిలి డిఎస్పి భవ్య రెడ్డి బుధవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గత నెల 21వ తేదీన గజపతినగరం పట్టణంలోని 8 దుకాణాల్లో జరిగిన దొంగతనాలకు సంబంధించి గజపతినగరం సీఐ సీఎవి రమణ, సబ్ ఇన్స్పెక్టర్ కే .లక్ష్మణరావు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ కేసు దర్యాప్తును ముమ్మరం చేశారు. దొంగతనాల సమయంలో సిసి ఫుటేజీల ఆధారంగా సాంకేతికత నైపుణ్యంతో దొంగలను అతి తక్కువ సమయంలో పట్టుకోగలిగారు. మంగళవారం రాత్రి గజపతినగరం రైల్వే స్టేషన్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న గుల్లిపెల్లి కిరణ్ కుమార్ (ఎస్.కోట) రావుల రమణ( కొత్తవలస) శ్రీను నాయక్ (పలాస) షేక్ బాషా (విశాఖపట్నం) అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి చోరీ సొత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ దొంగతనాల్లో భాగస్వాములైన వెంకటేష్ శివగౌడ, లంబు రవి ల కోసం గాలిస్తున్నారు. ఈ ముఠా పై రాష్ట్రంలోని తుని, నెల్లూరు, విజయనగరం వన్ టౌన్, ఎస్.కోట, బొండపల్లి పోలీస్ స్టేషన్లో కేసులు ఉన్నట్లు తెలిపారు. అలాగే కర్ణాటక, మహారాష్ట్ర ,తెలంగాణ రాష్ట్రాల్లో కూడా ఈ ముఠా దొంగతనాలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. హైడ్రాలిక్ షట్టర్లను చేతులతోనే తెరవడం లో ఈ ముఠా సిద్ధహస్తులు అన్నారు. వీరిని రిమాండ్ నిమిత్తం కోర్టుకి తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఏవి రమణ, ఎస్సై కె .లక్ష్మణరావు పాల్గొన్నారు.

# నిరంతర మార్కెట్ డిమాండ్ ఉండే పంట మొక్కజొన్న

## ఆహార వినియోగానికి మాత్రమే కాకుండా ఇథనాల్ ఉత్పత్తికీ అవసరమైన పంట

### - వ్యవసాయ సంచాలకులు ఢిల్లీ రావు

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** మొక్కజొన్న సాగులో దిగుబడులు పెంచటానికి నూతన సాంకేతిక ఆవిష్కరణలు,ఇతర సమస్యలు అధిగమించే పద్ధతులు అనే అంశంపై వ్యవసాయశాఖ ప్రత్యేక కార్యశాలను నిర్వహించింది.రాష్ట్రంలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం ఎక్కువగా వున్న గుంటూరు ,బాపట్ల, అనంతపూర్,శ్రీ సత్యసాయి,నంద్యాల ,కర్నూలు ,ఏలూరు ,యన్ టి ఆర్,శ్రీకాకుళం జిల్లాలలోని ఎంపిక చేసుకున్న ఔత్సాహిక రైతులు ,ఎగుమతి దారులు,ప్రాసెసింగ్ యూనిట్ వారు ,వ్యవసాయ అధికారులు ,శాస్త్రవేత్తలతో రాష్ట్ర స్థాయి కార్యశాలలో మొక్క జొన్న సాగు అవగాహన కల్పించారు. కార్యక్రమములో డిల్లిరావు ప్రారంభ ఉపన్యాసం ఇస్తూ మొక్కజొన్నకు గత కొన్ని సంవత్సరాల నుండి దేశీయముగా ఆహార వినియోగదారుల అవసరాలకు మాత్రమే కాకుండా,ఎగుమతులకు అవకాశం ఎక్కువుగా వుండటం ,ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుదలలో ప్రభుత్వ ప్రోత్సాహకాలు కారణముగా మన దేశములో మొక్కజొన్న సాగుకు విపరీతమైన వాణిజ్య అవకాశాలు మెరుగు అయ్యాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వారి బయోఇంధనాల జాతీయ విధానం 2018 ను అనుసరించి వాహన రంగములో ఇంధనం వాడే పెట్రోల్ లో తప్పనిసరిగా 20 శాతం ఇథనాల్ కలపాలని ఇచ్చిన కేంద్ర 20 ఆదేశాలకు ,ఇథనాల్ ముడి సరుకు గా గల మొక్కజొన్న కు మరింత డిమాండ్ పెరిగిందని తెలిపారు .రాబోవు కాలంలో ఇథనాల్ మిశ్రమాన్ని 50 శాతం పెంచే అవకాశం ఉంటుంది అని తెలిపారు .కావున మొక్కజొన్న కు నిరంతరముగా నిలకడగా మార్కెట్ డిమాండ్ వుంటుందని తెలిపారు. పరిశోధన సంచాలకులు డాక్టర్ పి వి సత్యనారాయణ మాట్లాడుతూ మన దేశం మొక్కజొన్న సాగు ప్రపంచ మొక్కజొన్న విస్తీర్ణం లో 4 వ స్థానం ,ఉత్పత్తిలో 7 వ స్థానం లో వుందని తెలిపారు .మొక్కజొన్న పంట 10 డిగ్రీల ఉష్ణోగ్రత నుండి 36 డిగ్రీల ఉష్ణోగ్రత వరకు పండగలదని తెలిపారు .గుంటూరు జిల్లా ఉత్పాదకత లో హెక్టారుకు 12 మెట్రిక్ టన్నులు సాధించి దేశములోనే అధికముగా నిలిచిందని తెలిపారు. చంద్రమోహన్ రెడ్డి మొక్కజొన్న సాగులో వివిధ రకాల ఎంపిక ,వాటి లక్షణాలు తెలిపారు .కోత మరియు కోత అనంతర విధానాలపై చర్చించారు. శాస్త్ర వేత్తలు తెగుళ్ల ,పురుగుల మరియు కలుపు యాజమాన్యం పై ప్రసంగించారు . ఏలూరు జిల్లా ముసునూరు మండలం రైతు యనమదల యుగంధర్ మాట్లాడుతూ మొక్కజొన్న కోత వ్యయప్రయాసలకు లోనై వున్నందున మొక్కజొన్న మొక్క నుండి కండెను వేరు చేసే ..కండేతీత యంత్రాలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి అని అవి రాయితీపై ఎక్కువ సంఖ్యలో అందించాలి.

# పిటి వారెంట్‌పై వర్రా రవీందర్‌రెడ్డి అరెస్ట్

## - 14 రోజుల రిమాండ్, సబ్‌జైలుకు తరలించిన పోలీసులు

**జగ్గయ్యపేట, మార్చి 12, ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెచ్చిపోయి రాయటానికి వీలుకాని భాషలో సోషల్ మీడియాలో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, షర్మిలపై అనుచిత వ్యాఖ్యలతో చెలరేగి పోయిన నేరానికి సంబంధించి వైఎస్ఆర్‌సిపి సోషల్ మీడియా కన్వీనర్ వర్రా రవీందర్‌రెడ్డిని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట సర్కిల్ పోలీసులు బుధవారం అరెస్ట్‌చేశారు. పిటి వారెంట్‌పై కడప నుండి తెల్లవారుఝామున జగ్గయ్యపేట సిఐ కార్యాలయానికి పోలీసులు తీసుకువచ్చారు. 2024 జనవరిలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, షర్మిలపై సోషల్ మీడియాలో నీచమైన భాషలో అనుచిత వ్యాఖ్యానాలతో ఇష్టవచ్చిన రీతిలో ప్రవర్తించాడని జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి లిఖితపూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదుచేశారు. నిందితుడు రవీందర్‌రెడ్డిని సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది స్థానిక కోర్టులో హాజరు పర్చారు. కోర్టు వారు 14 రోజులపాటు రిమాండ్ విధించటంతో పోలీసులు నిందితుడిని స్థానిక సబ్‌జైలుకు తరలించారు.

# సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు: విఆర్ఓ అసోసియేషన్

**విజయవాడ, మార్చి 12, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు రాష్ట్ర విఆర్ఓ అసోసియేషన్ తరపున అసోసియేషన్ రాష్ట్రాధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు కృతజ్ఞతలు తెలిపారు. విఆర్ఓలకు రెవెన్యూ శాఖకు సంబంధంలేని విధులు చెప్పవద్దంటూ ఆదేశాలిచ్చినందుకు ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ ఆదేశాలను క్షేత్రస్థాయిలో అమలు చేసేలా ఎంపిడిఓలకు, మున్సిపల్ కమీషనర్లకు, పంచాయితీ సెక్రటరీలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ సేవలు ఆలస్యమవుతున్నాయని ఈనెల 10 న మంత్రి అనగాని సత్యప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే 11వ తేదీన సిఎం చంద్రబాబు నాయుడు పైన తెలిపిన ఆదేశాలిచ్చారు.

### నేడు ఆతుకూరి మొల్లమాంబ జయంతి

**విజయవాడ,మార్చి12.ప్రభాతవార్తప్రతినిధి:**సుప్రసిద్ధ తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ(మొల్ల) జయంతిని రాష్ట్ర పండగగా నిర్వహించలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, కలెక్టరేట్లలోనూ, రాష్ట్ర సచివాలయంలోని అన్ని శాఖల్లోనూ మొల్ల జయంతి నిర్వహించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# వ్యవస్థ బాగు చేసే నాయకుణ్ని చూస్తున్నాం

## మంత్రి లోకేశ్‌కు ఉపసభాపతి రఘురామ ప్రశంస

**విజయవాడ మార్చి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవస్థ బాగుపడాలన్నా పాడవ్వాలన్నా నాయకుడే ముఖ్యం. వ్యవస్థ పాడవ్వాలంటే నాయకుడి పాత్ర ఎలా ఉంటుందో గతంలో చూశాం. బాగుపడాలంటే ఏం చేయాలో లోకేశ్ తన అద్భుతమైన ప్రజంటేషన్‌లో చూపారు. నేను కామెంట్లు చేయడం తప్పితే ప్రశంసలు ఇవ్వను. కానీ మీరు ప్రజల మనసు దోచుకున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు అని ఉపసభాపతి రఘురామకృష్ణరాజు అభినందించారు. పాఠశాలలకు సున్నా, ఒకటి, రెండు కాకుండా మూడు నాలుగు, ఐదు స్టార్లు ఉండాలని చెప్పారు. ఏ నియోజకవర్గంలో అయితే ముందుగా సున్నా, ఒకటి, రెండు లేకుండా చేస్తారో వారికి ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి కలిపి ప్రత్యేకంగా డిన్నర్ ఇస్తే ప్రోత్సాహకంగా ఉంటుంది. ఎమ్మెల్యేలు తమ కోసమైనా విద్యార్థుల సంక్షేమాన్ని చూస్తారు. మీరు అంగీకరిస్తే మూడు నెలల్లో నేనే డిన్నర్‌కు వస్తాను. లోకేశ్ సుమారు 1.15 గంటలు ప్రసంగించినా అప్పుడే అయిపోయిందా అన్నట్లుగా ప్రజంటేషన్ ఇచ్చారు. దీంతో జూన్, జులైల్లో పాఠశాలల్లో ప్రవేశాలు పెరుగుతాయనే విశ్వాసం వచ్చింది అని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల విద్యాశాఖకు రూ.31805 కోట్లు, ఉన్నత విద్యాశాఖకు రూ.2506 కోట్లు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖకు రూ.1229 కోట్లు, సమాచార సాంకేతిక ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖకు రూ.534 కోట్ల మంజూరుకు సభ ఆమోదం తెలిపింది. సభలోని సభ్యులే కాకుండా ఇక్కడకు రాకుండా టీవీల్లో వీక్షించే శాసనసభ్యులు కూడా కాదనలేని విధంగా ప్రజంటేషన్ ఉందని పరోక్షంగా వైకాపా ఎమ్మెల్యేలలను ఉద్దేశించి స్పీకర్ వ్యాఖ్యానించారు.

# 10వ తరగతి పరీక్షలను సక్రమంగా నిర్వహించాలి

## - అధికారులను ఆదేశించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** :రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 17వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకూ నిర్వహించే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు ఆస్కారం లేని రీతిలో సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలక్టర్లు,ఎస్పిలు,విద్యా తదితర శాఖల అధికారులను ఆదేశించారు.పదవ తరగతి పరీక్షలపై బుధవారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలక్టర్లు, ఎస్పిలతో వీడియో సమావేశం ద్వారా సన్నాహక ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.చీఫ్ సూపరింటిండెంట్ మినహా ఎవరి మొబైల్ ఫోన్ ను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదని స్పష్టం చేశారు.ఎవరైనా మొబైల్ ఫోన్లు తీసుకువస్తే వాటిని పరీక్షా కేంద్రాల ప్రధాన గేటువద్దే వాటిని సేకరించి భద్రపర్చి పరీక్ష అనంతరం వాటిని తిరిగి అప్పగించాలన్నారు.పరీక్షలు జరిగే రోజుల్లో పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించాలని చెప్పారు.అదే విధంగా పరీక్షా కేంద్రాల పరిధిలోని జిరాక్సు,నెట్ సెంటర్లన్నీ మూసి ఉంచేలా తగిన చర్యలు తీసుకోవాలని కలక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో వివిధ సోషల్ మీడియా సహా ఇతర ప్రసార మాధ్యమాల్లో పేపరు లీకు వంటి వదంతులు లేదా ఫేక్ న్యూస్ వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు.ఎక్కడైనా అలాంటివి వ్యాప్తి జరిగితే వెంటనే విచారణ చేసి తగిన స్పష్టత ఇవ్వాలని నకిలీ వార్తలు ప్రసారం చేసినట్టు తేలితే అలాంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇటీవల బిఇడి పరీక్షల నిర్వహణ సమయంలో పేపర్ లీక్ వంటి వదంతులు వచ్చాయని కావున అలాంటి వాటిపై పూర్తి అప్రమత్తంగా ఉండి పరీక్షల సజావుగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలక్టర్లు,ఎస్పిలను ఆదేశించారు. రానున్న10వ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించేలా వెంటనే జిల్లా కలక్టర్,ఎస్పిల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులతో కోఆర్డినేషన్ కమిటీ సమావేశాలు నిర్వహించుకోవాలని చెప్పారు.

# కీలకమైన మందుల సరఫరాపై పటిష్టమైన నియంత్రణ ఉండాలి

## మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులతో సమీక్ష

**అమరావతి,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజారోగ్యానికి కీలకమైన మందుల నాణ్యత, సరఫరాలపై నియంత్రణను మరింత పటిష్టం చేయాలని వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డిసిఎ) అధికారుల్ని ఆదేశించారు. డిసిఎ పనితీరు, సాధిస్తున్న ఫలితాలపై బుధవారంనాడు వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో దాదాపు మూడు గంటల పాటు సమీక్ష చేపట్టారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి.కృష్ణబాబు. డిసిఎ డైరెక్టర్ జనరల్ శ్రీ రవి పట్టన్‌శెట్టి , డైరెక్టర్ ఎం.బి.ఆర్.ప్రసాద్ తో పాటు మొత్తం 80 మంది అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. "నాణ్యమైన మందులు అందేలా చూడడానికి డిసిఎ అనే వ్యవస్థ ఉందని, అది ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం సమర్థవంతంగా పనిచేస్తోంది" అన్న భావన కలిగిలా అధికారులు పనిచేయాలని మంత్రి నొక్కి వక్కాణించారు. తమకందుతున్న సమాచారం ప్రకారం డ్రగ్ ఇన్స్ పెక్టర్లు మొక్కుబడిగా తనిఖీలు చేపడుతున్నారని, ఈ వైఖరిలో మార్పు రావాలని ఆయన సూచించారు. క్రమేణా తనిఖీల సంఖ్య మరియు వాటి నాణ్యత తగ్గడంపై సంఖ్యాపరంగా వివరాల్ని డిసిఎ అధికారుల ముందు ఉంచి, వీటికి సంబంధించి తక్షణమే మార్పు వచ్చేలా విధివిధానాలను రూపొందించాలని ఆయన ఆదేశించారు. 2015 16లో ప్రతి డ్రగ్ ఇన్స్ పెక్టర్ 538 తనిఖీలు చేయగా 202324లో అది 501కి పడిపోయిందని, దీంతో పాటు డ్రగ్ ఇన్స్ పెక్టర్లు సేకరించే మందుల నమూనాల విషయంలో కూడా చిత్తశుద్ధి కొరవడినట్లు వెల్లడయ్యిందని వివరిస్తూ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. శాంపిలింగ్ విధానం, నాణ్యతలను సూచించే దిశగా...డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు సేకరించిన నమూనాల్లో మూడు శాతం ఎన్ ఎస్క్యు (నాట్ ఆఫ్ స్టాండర్డ్ క్వాలిటీ) గా ఉండాలని కేంద్రం నిర్దేశించిన, 20152019 కాలంలో ఎన్ ఎస్క్యు నాలుగు శాతానికి పైగా ఉండగా అది 201920లో 2.22 శాతం నుంచి 202324కు 1.52 శాతానికి పడిపోయిందని మంత్రి వివరించారు. ఇది ఆమోదయోగ్యం కాదని, నమూనాల సేకరణ యధాలాపంగా కాకుండా ముందస్తు సమాచార సేకరణతో పటిష్టంగా జరగాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తాము కోరుకున్న విధంగానో లేక వేరే పనిమీద వెళ్తూ దారిలో ఉండే మందుల షాపుల తనిఖీ చేపట్టకుండా కంప్యూటర్ సాఫ్ట్ వేర్ ద్వారా తనిఖీలు చేపట్టాలని మంత్రి సూచించారు.



నాణ్యమైన రక్తం ప్రాధాన్యత దృష్ట్యా బ్లడ్ బ్యాంకులపై కూడా పటిష్టమైన నిఘా ఉంచాలని మంత్రి డ్రగ్ ఇన్స్ పెక్టర్లను ఆదేశించారురాష్ట్రంలోకి ఇతర రాష్ట్రాల్లోని ఏయే ప్రాంతాల నుంచి కల్తీ మందులు వస్తున్నాయో, వాటిని ఎక్కడెక్కడ విక్రయిస్తున్నారో అన్న సమాచారాన్ని సేకరించే వ్యవస్థను ఏర్పరుచుకుని ప్రభావంతమైన తనిఖీలు చేపట్టాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న యాంటీ బయోటిక్స్ వినియోగాన్ని అరికట్టడానికి... అధిక మోతాదులో వాటిని విక్రయిస్తున్న షాపుల వివరాల్ని సేకరించి, వారు వైద్యుల సూచనల మేరకు వాటిని విక్రయిస్తున్నారా లేదా అన్న విషయంపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు దృష్టి సారించాలని మంత్రి సూచించారు. అదే విధంగా యువతను, ప్రజలను వ్యసనాలకు గురిచేసే మందుల విక్రయంపై కూడా దృష్టి పెట్టాలన్నారు.

# బడ్జెట్‌కు సంబంధించిన వినియోగంపై మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమీక్ష

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి ఉద్దేశించిన బడ్జెట్ కు సంబంధించిన వినియోగం పై రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమీక్ష చేశారు. బుధవారం వెలగపూడి సచివాలయంలోని మైనారిటీ సంక్షేమ పేషి కార్యాలయంలో అధికారులతో మంత్రి చర్చించారు. ప్రస్తుత మార్చి నెల ఆఖరిలోగా 2024-2025 ఆర్థిక సంవత్సరానికి కేటాయించబడిన బడ్జెట్లో ఆయా పనులకు సంబంధించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. మైనారిటీల సంక్షేమానికి ఉద్దేశించిన బడ్జెట్ కు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా నిధుల వినియోగం అయ్యేలాగా చూడాలని ఆదేశించారు. రాష్ట్రంలోని షాది ఖానాల నిర్వహణ విషయంలో ప్రస్తుత గైడ్ లైన్స్ స్థానంలో కొత్త గైడ్ లైన్స్ రూపొందించి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి, సక్రమ నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు. ప్రభుత్వం నుండి అందుతున్న పింఛన్ల సొమ్మును మసీదుల నిర్వహణ కమిటీలకు కాకుండా నేరుగా తమకే అందేలా చూడాలన్నారు.

# తిరుమల సమాచారం

## ఉభయదేవేరులతో తెప్పపై మలయప్ప

### - గోవిందనామస్మరణలతో పుష్కరిణి పులకింత



**తిరుమల,మార్చి 12ప్రభాత వార్త ప్రతినిధి:** వేసవిలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు పుష్కరిణిలో తెప్పలపై విహరిస్తూ సేదదీరడానికి ఐదు రోజులు జరిపించే సాలకట్ల తెప్పోత్సవాల్లో నాల్గవరోజు బుధవారం రాత్రి మలయప్ప స్వామిగా అభయమిచ్చారు.. సాయంత్రం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకున్న తరువాత ఆలయం నుండి శ్రీదేవిభూదేవిసమేతుడై మలయప్పస్వామి మాఢవీధుల్లో ఊరేగుతూ తెప్పపై మూడుచుట్లు విహరించాడు. పెద్దజీయంగారు,చిన్నజీయంగారు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, విజిలెన్స్ వింగ్ విఎస్ఒ ఎస్టీవిరామ్‌కుమార్, ఇఇలు సుబ్రమణ్యం, సుధాకర్, డిఇ చంద్రశేఖర్, ఆలయ ఏవిఎస్ఓ రాజశేఖర్ కర్పూర హారతులిచ్చి తెప్పను కదిలించారు. భక్తులు గోవిందనామస్మరణలు చేయగా దేవదేవుడు అధిరోహించిన తెప్ప పుష్కరిణిలో పవిత్రమైన తీర్థంలో కదిలింది. అన్నమయ్య ప్రాజెక్టు కళాకారులు సంకీర్తనలు ఆలపించగా భక్తులు స్వరం కలిపారు. కాగా తెప్పోత్సవంలో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ డిజి ఆర్‌కె మీనా దంపతులు పాల్గొన్నారు.

## ఎస్వీఅన్నప్రసాదానికి రూ.10లక్షలు విరాళం



**తిరుమల,మార్చి 12ప్రభాతవార్తప్రతి నిధి:** టిటిడి నిర్వహిస్తున్న ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు బుధవారం దాత 10లక్షలు రూపాయలు చెక్కు విరాళమిచ్చారు. కర్నాటక బెంగుళూరుకు చెందిన త్రిచండి మహాలక్ష్మి కుటుంబంతో కలసి అన్నప్రసాదం ట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు చెక్కును ఆలయం ముందు ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథంకు అందజేశారు. దాతలు విరాళాలివ్వడంపట్ల డిప్యూటీ ఇఒ అబినందించారు.

## నూతన ల్యాబ్‌లో నెయ్యి నాణ్యత పరీక్షలు!

**తిరుమల,మార్చి 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం తరువాత అంతటిపవిత్రమైన లడ్డూల తయారీకి వినియోగించే నెయ్యినాణ్యతగా ఉన్నా మరీ నాణ్యత పరీక్షలు టిటిడి సొంత నూతన పరిశోధన శాలలో అత్యాధునిక పరికరాలతో చేయిస్తున్నారు. దీనివల్ల సకాలంలో లడ్డూల తయారీకి అవసరమైన నెయ్యిని అందుబాటులో ఉంచడం కొంత కష్టమవుతోంది. అయితే తిరుమలలో రోజుకు లడ్డూల తయారీకి, అన్నప్రసాదాలకు 12వేల కిలోల నెయ్యి వినియోగం ఉంది. ఈ నెయ్యిని ప్రస్తుతం టిటిడికి కర్నాటక డైరీ నందిని డైరీ నుండి సరఫరా అవుతోంది. సకాలంలో బెంగుళూరునుండి నెయ్యిట్యాంకర్లు తిరుమలకు చేరుకుంటున్నాయి. ఇక్కడ నూతనంగా 70లక్షల రూపాయలుతో గ్యాస్‌క్రోమోటోగ్రాఫ్, హైఫర్మార్మన్స్ లిక్విడ్ క్రోమోటోగ్రాఫ్ యంత్రాలు ఏర్పాటుచేసిన అధునాతన పరికరాలు కొత్తవి కావడంతో పరీక్షలు కొంత జాప్యం అవుతోంది. ఇప్పుడు లడ్డూల తయారీకి అవసరమైన నెయ్యి వినియోగం ఆలస్యమవుతోందని తెలుస్తున్నా టిటిడి ఆలయ ,పోటు వర్గాలు మాత్రం ఇబ్బంది లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం తిరుమలలో 23వేల కిలోల నెయ్యి(రెండు రోజులకు సరిపడే) సిద్ధంగా నిల్వఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఎప్పటిలాగానే రోజుకు 3.50లక్షల లడ్డూలు తయారుచేస్తున్నట్లు పోటు వర్గాలు తెలిపారు. టెండర్‌దారులు సకాలంలో నెయ్యిని సరఫరా చేస్తున్నారు. అయితే పరీక్షల వల్ల ఎలాంటి అవాంతరాలు లేవని టిటిడి వర్గాల సమాచారం. తిరుమలలో లడ్డూలు ,అన్నప్రసాదాల తయారీకి ఎక్కడా నెయ్యి కొరత లేదు.

## తెలుగుగంగ అదనపు పైప్‌లైన్‌కు టిటిడి రూ.9కోట్లు సాయం



**తిరుమల,మార్చి 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు నీటి అవసరాలకోసం తెలుగుగంగ నీటిని సరఫరాచేయడానికి టిటిడి నుండి అదనపు పైపులైన్ కోసం 9కోట్ల రూపాయలు నిధులు మంజూరుచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఎండి పుత్తూరునుండి మంగళం వరకు 1,235 ఆర్ఎంటి దూరం ఈ అదనపు పైపులైన్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇందుకు గాను టిటిడి నుండి తిరుపతి నగరపాలకసంస్థకు 9కోట్ల రూపాయలు నిధులు మంజూరుచేస్తూ దేవాదాయశాఖ కార్యదర్శి వి.వినయ్‌చంద్ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ మేరకు టిటిడి ఇఒకు ఉత్తర్వులు పంపారు.

## స్వామివారి అనుగ్రహంతో శుభాలు కలగాలి :ప్రముఖులు

**తిరుమల,మార్చి 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వకస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. బుధవారం ఉదయం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ నాగప్పన్, చెన్నై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల, మాజీ రాష్ట్రఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ తదితరులు వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భక్తుల సేవలో తిరుమల పోలీసులు

### అతిథిగృహం నిర్మాణానికి ప్రతిపాదనలు



**తిరుమల,మార్చి 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తులతో పాటు పోలీసు అధికారులు, పోలీసు ఉద్యోగుల కుటుంబాలు వస్తుంటారు.ఇలా వస్తున్న వారికి వసతి కల్పించేందుకు వీలుగా ఇప్పటికే తిరుపతి జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో గరుడ -1 విశ్రాంతి భవనం నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఇందులో అన్ని వసతులతో గదులు కేటాయిస్తున్నారు. పోలీసు విశ్రాంతి భవనానికి డిమాండ్ పెరగడంతో అవసరాల మేరకు గరుడ -2 పోలీసు విశ్రాంతి నూతన భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్దం చేశారు.బుధవారం మధ్యాహ్నం రాష్ట్ర పోలీసుహౌసింగ్ కార్పొరేషన్ డిజి ఆర్‌కె మీనా తిరుమలలో గరుడ -2 విశ్రాంతి భవనం కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలంలో 2 గరుడ నిర్మాణం కోసం ఖాళీస్థలం వివరాలను తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, తిరుమల ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్‌తో కలసి పరిశీలించి వివరాలు తీసుకున్నారు.

# ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిన గవర్నర్ ప్రసంగం: మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, మార్చి 11 ,ప్రభాతవార్త :** రాష్ట్ర అభివృద్ధి, పురోగతిపై ప్రజల నమ్మకాన్ని గవర్నర్ ప్రసంగం మరింత బలోపేతం చేసిందని దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం రాష్ట్రప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు అంకిత భావంతో కృషి చేస్తోందన్నారు. పేద ప్రజలకు సేవలు అం దించేందుకు మేమంతా నిబద్ధతతో పనిచేస్తున్నా మన్నారు. తెలంగాణ గవర్నర్ ప్రసంగంలో నా సహచర మంత్రివర్గ సభ్యులు, ఎంఎల్ఏలతో కలసి పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# ఒబిసిలకు మోడీతోనే న్యాయం: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మార్చి 12,ప్రభాతవార్త:** ఓబిసిలకు ప్రధాని నరేంద్ర మోడీతోనే న్యాయం జరగుతుందని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపిఆర్. కృష్ణయ్య తెలిపారు. ఈమేరకు బుధవారం ఏపీ భవన్ అంబేద్కర్ ఆడిటోరియంలో ఓబిసి డిమాండ్లపై బీసీ మేధావుల సదస్సు జరిగింది. ఈ సదస్సుకు గవ్వల భరత్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి 8 మంది పార్లమెంటు సభ్యులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంఒబీసీల మీద దృష్టి సారించిందని, పార్లమెంటులో బి.సి బిల్లు ప్రవేశపెట్టి, 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. గవ్వల భరత్ కుమార్ మాట్లాడుతూ నేడు తెలంగాణలో జరుగుతున్న బిసి ఉద్యమం భారత దేశంలోనే మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా ఉందని, అన్ని పార్టీలు బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని పోటీ పడటం శుభ పరిణామమన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి పార్లమెంట్లో బీసీ బిల్లులకు మద్దతు కూడగడతామని తెలిపారు. కర్నూలు ఎంపి నాగరాజు మాట్లాడుతూ చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు దక్కినప్పుడు మాత్రమే నిజమైన స్వతంత్రం వచ్చినట్లు పేర్కొన్నారు.

విజయనగరం ఎంపీ అప్పల నాయుడు మాట్లాడుతూ కేంద్రంలో ఓ బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాల్సిన ఆవ శ్యకత గురించి వివరించారు. తెలంగాణ రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లా డుతూ బీసీ బిల్లుకు ఇది అనువైన సమయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పితాని ప్రసాద్, రాజ్‌కుమార్, శ్రీనివాసరావు, భూపేసాగర్, విపుల్, భోగి రమణ, శశిభార్గవి, బొమ్మని కోటేశ్వరరావు, రాజశేఖర్, సుభాష్ యాదవ్, శ్రీనివాస్, వివిధ బీసీసంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.



బుధవారం ఢిల్లీలో జరిగిన సమావేశంలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్ రావు, వద్దిరాజు రవిచంద్ర, భరత్‌కుమార్ తదితరులు




ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావుతో కలిసి స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న బిసిసిఐ, ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులు

# ఉప్పల్ స్టేడియానికి కొత్త రూపు

## రూ.5 కోట్ల వ్యయంతో ఆధునీకరణ పనులు

**హైదరాబాద్,మార్చి 12,ప్రభాతవార్త:** ఉప్పల్ స్టేడియం ఆధునీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు ప్రకటించారు. బుధవారం బీసీసీఐ, ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులతో కలిసి మైదానం మొత్తం జగన్ మోహన్ రావు పరిశీలించారు. మరో పది రోజుల్లో తొలి ఐపీఎల్ మ్యాచ్ జరగనుండడంతో పనుల్లో వేగం పెంచాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు. స్టేడియం మొత్తం రంగులు వేస్తున్నామని, నార్త్ స్టాండ్స్‌లో కొత్త రెస్ట్ రూమ్స్ నిర్మిస్తున్నామని, క్రికెటర్ల డ్రెస్సింగ్ రూమ్స్, కార్పొరేట్ బాక్సుల్లో ఏసీలు, టైల్స్ మారుస్తున్నామని చెప్పారు. స్టేడియంకు కొత్త రూపు ఇచ్చేందుకు హెచ్‌సీఏ నుంచి సుమారు రూ.5 కోట్లు ఖర్చు చేస్తున్నామని, సీఎస్ఆర్ పథకం కింద ఎస్ఆర్‌హెచ్ కూడా సహకారం అందిస్తుందని జగన్ మోహన్ రావు తెలిపారు. జగన్ మోహన్ రావుతో పాటు బీసీసీఐ నుంచి వైభవ్, యువరాజ్, సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం నుంచి శరవానణ్, రోహిత్ స్టేడియంలో జరుగుతున్న పనులను పరిశీలించారు.




బుధవారం ఓయులోని ఆర్ట్స్ కళాశాలలో జరిగిన సదుస్సులో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

# చదువుతోనే ఏదైనా సాధ్యం: మంత్రి సీతక్క

**హైదరాబాద్, మార్చి 12 ,ప్రభాతవార్త :** చదువుతోనే ఏదైనా సాధ్యం అవుతుందని పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి సీతక్క అన్నారు. బుధవారం ఓయులోని ఆర్ట్స్ కళాశాలలో జరిగిన మహిళా సాధికారత సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసి గూడెం నుంచి వచ్చిన నేను హస్టల్ నుంచి అడవికి, అడవి నుంచి జనజీవన స్రవంతిలోకి వచ్చాను అని తెలిపారు. చిన్న చిన్న జీతభత్యాలతో ఉన్నదాంట్లో కొంత సమాజం కోసం వెచ్చించి ప్రజాసేవ చేసినట్లు ఆమె గుర్తు చేసుకున్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా విద్యను మాత్రం ఆపలేదన్నారు. గొప్ప గొప్ప నేతలు ఎంతో మంది ఈ యూనివర్శిటీ విద్యార్థులే అని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ప్రజాసమస్యల పట్ల అవగాహన పెంచుకుని పోరాటాలు చేయాలన్నారు. టిడిపి తరపున పోటీ చేసిన ఓడిపోయినప్పటికి ప్రజా సమస్యలపై పోరాటం చేయకుండా ఉండలేదన్నారు. పోయిన చోటే వెతుక్కోవాలి అన్న చందంగా మళ్ళీ పోటీ చేసి ఎంఎల్ఏగా ఎన్నికయినట్లు తెలిపారు. కరోనా సమయంలో తాను చేసిన సేవలకు దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు.

# బాలల హక్కుల రక్షణ కమిషన్ చైర్‌పర్సన్‌గా సీతాదయాకర్

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్, సభ్యుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసింది. కమిషన్ చైర్ పర్సన్‌గా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర‌రెడ్డి పేరును సీఎం రేవంత్‌రెడ్డి దాదాపుగా ఖరారు చేశారని తెలుస్తున్నది. బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఏర్పాటుపై ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడంతో, కమిటీ సభ్యులకు పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 450 అప్లికేషన్లు రాగా, ఇప్పటికే వాటి పరిశీలన ప్రక్రియ పూర్తయినట్లు తెలియవచ్చింది. ఈ దరఖాస్తుల్లో అనుభవం లేని పలువురి దరఖాస్తులను తిరస్కరించారు. నోటిఫికేషన్‌లో బాలల హక్కుల పరిరక్షణలో కనీసం ఏడేండ్ల అనుభవం ఉండాలన్న షరతు విధించారు. దానికి తగ్గట్లుగా లేని వారందరినీ ఇంటర్వ్యూకు కూడా ఆహ్వానించలేదని వెల్లడవుతోంది. అర్హులైన వారిలో కొందరిని ఇప్పటికే ఇంటర్వ్యూ చేయగా, మిగిలిన వారిని ఈ నెల 13, 14 తేదీల్లో ఇంటర్వ్యూ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. గత కమిషన్లో సభ్యులుగా పని చేసిన వారు కూడా తాజాగా దరఖాస్తు చేశారు. మరో రెండు, మూడు రోజుల్లోనే కమిషన్ చైర్‌పర్సన్, సభ్యుల ఎంపిక ప్రక్రియ పూర్తి కానుందని సమాచారం.

# సమస్య మనదిగా భావిస్తే పరిష్కారం లభిస్తుంది

## ప్రజావాణి ఫిర్యాదులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి: హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్





బుధవారం ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిలో జరిగిన చర్చా కార్యక్రమంలో మాట్లాడుతున్న రంగనాథ్

**హైదరాబాద్, మార్చి 12,ప్రభాతవార్త:** ప్రజలు అనేక సమస్యలతో మన వద్దకు వస్తుంటారని వాటిని పరిష్కరించడం మన బాధ్యతగా ప్రభుత్వ ఉద్యోగులు మరీ ముఖ్యంగా అధికారులు భావించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ఈమేరకు బుధవారం పౌర కేంద్రీకృత పాలనలో ప్రజావాణి, ప్రజాపాలన పాత్ర అనే అంశంపై మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ(ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ)లో జరిగిన ఒక్కరోజు చర్చా కార్యక్రమంలో హైడ్రా కమిషనర్ పాల్గొని పలు అంశాలను ప్రస్తావించారు. ప్రజల సమస్యలకు పరిష్కారం ప్రజావాణి వేదికగా నిలుస్తుందని సత్వర న్యా యం జరిగేందుకు దోహదపడడమే కాకుండా ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగేలా ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు అనేక సమస్యలతో వస్తుంటారని వాటిని మన సమస్యగా భావించినప్పుడే సరైన పరిష్కారం చూపగలమన్నారు.

ఇక్కడికి..అక్కడికి వెళ్లు ..ఆ అధికారిని కలువు అని వారిని తిప్పరాదని సూచించారు. అందుకే తాను పని చేసే ప్రతి చోట ప్రజా ఫిర్యాదులకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చామని దీని ద్వారా కింది స్థాయిలో సిబ్బంది ఎలా పని చేస్తున్నారో తెలుసుకునేందుకు వెసులుబాటు లభించిందన్నారు. ప్రజల సమస్యలన్నీ దాదాపు సంప్రదిం పులతో సరైన సూచనలతో పరిష్కారం అవు తాయని కేవలం 20 శాతం మాత్రమే జఠి లంగా ఉంటాయన్నారు. సమస్యలు పరిష్కారం కానప్పుడే ప్రజలు తీవ్రంగా పరిగణిస్తారన్నారు. నక్సలిజం వైపు వెళ్లిన కొంతమందితో తాను మాట్లాడినప్పుడు చిన్న కారణాలు చాలా వరకూ కనిపించాయన్నారు. ప్రజల పల్స్ తెలుసు కోడానికి ప్రజావాణి ఎంతో ఉపయోగపడుతుందని అందుకే ప్రజావాణిని హైడ్రా ఎంతో ప్రతిష్ఠా త్మకంగా తీసుకుందన్నారు. ప్రతి సోమవారం ఓ ముఖ్యమైన కార్యక్రమంగా భావించి ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తున్నామన్నారు.

హైడ్రా చర్యలవల్ల ప్రతి ఒక్కరికీ చెరువు ఎఫ్‌టీఎల్(ఫుల్‌ట్యాంక్ లెవెల్), బఫర్ ( ఎఫ్‌టీఎల్ పరిధి తర్వాత చెరువును ఆను కుని ఉన్న భూమి) లాంటి అంశాలపై అవగాహన వచ్చింది. ఇప్పుడు ఇల్లు, స్థలం కొనేవారు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ల గురించి వాకబు చేసి కొంటున్నారని రంగనాథ్ పేర్కొన్నారు. ఈ సం దర్భంగా హైడ్రా ప్రజావాణి నిర్వహిస్తున్న తీరును, పరిష్కారం చేసిన అంశాలను, ప్రజలకు కలిగే మేలును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

# వ్యవసాయ అభివృద్ధికి దిశానిర్దేశం

## గవర్నర్ ప్రసంగంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్ మార్చి 12 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధికి గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ ప్రసంగం దిశా నిర్దేశం చేసిందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి కొనియాడారు. గవర్నర్ ప్రసంగం ఆసాంతం రాష్ట్రంలో వ్యవసాయ రంగం, నీటిపారుదల రంగం రాష్ట్రంలో సాధించిన విజయాలను ప్రతిబింబిస్తోందని గవర్నర్‌పై ఉత్తమ్ ప్రశంసలు కురిపించారు. బుధవారం ఉదయం రాష్ట్ర శాసనసభలో గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ యావత్ భారత దేశంలో ముందెన్నడూలేని విధంగా ఏక కాలంలో రెండులక్షల రుణమాఫీ చేయడం ప్రభు త్వం సాధించిన విజయంగా ఆయన అభివర్ణించారు. 25.35 లక్షల మందికి రూ. 20,616.89 కోట్ల రుణాలను మాఫీ చేయడం చారిత్రాత్మక మైన సందర్భమన్నారు. ఈ రుణమాఫీ తో రైతులకు ఆర్థిక భద్రత కల్పించినట్లైం దన్నారు. అదే సమయంలో ఇందిరమ్మ ఆత్మీయ రైతుభరోసా పథకం కింద సంవత్సరానికి ఎకరాకు 12000కు పెంచి ఆధునిక సాంకేతిక పద్ధతులను రైతులు వినియోగించుకునేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. అంతే గాకుండా 566 రైతు వేదికలను ఆధునికరించి ఆధునిక కమ్యూనికేషన్ వ్యవస్థతో రైతులతో నేరుగా మాట్లాడేలా రైతునేస్తం డిజిటల్ వేదికను రూపొందించిందన్న విషయాన్ని గవర్నర్ ప్రస్తావించడం వ్యవసాయ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలకు అద్దం పడుతుందని తెలిపారు. అన్నింటికి మించి యవత్ భారతదేశానికే అన్నం పెట్టే రాష్ట్రంగా రికార్డు స్థాయిలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సంవత్సరం వ్యవధిలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలను గవర్నర్ తన ప్రసంగంలో ఉటంకించదాన్ని స్వాగతిస్తున్నామన్నారు. గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించిన కార్యక్రమాలు తెలంగాణ వ్యవసాయ అభివృద్ధికి సమగ్ర రూపకల్పనని ఉత్తమ్ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# అణగారిన వర్గాలను ఎదగకుండా తెలంగాణ కులగణనపై కుట్ర

## ప్రొఫెసర్ కంచె ఐలయ్య

**హైదరాబాద్, మార్చి 12,ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆదేశాలతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాస్త్రీయంగా కులగణన చేశారని ఐతే అణగారిన వర్గాలు ఆర్థికంగా సామాజికంగ రాజకీయంగా ఎదగకుండా ఆ కులగణ విశ్వసనీయతై అనుమానాలు తలెత్తేలా ఒక కుట్రతో దుష్ప్రచారం చేస్తున్నాని ప్రొఫెసర్ కంచెఐలయ్య ఆవేదన చెందారు. గాంధీభవన్‌లో బుధవారం తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ టిపిసిసి సంయుక్తంగా కులగణల ఆవశ్యకత ఆదివాసి బాధ్యత అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు కంచెఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఆయన మాట్లాడుతూ కులం పునాదిపై భారత దేశంలో అణిచివేత జరుగుతోందని దీనిని ఎదుర్కోనాలంటే కులగణన తో జనాభా నిర్ధారణ చేస్తే వనరులు పంపిణీకి దోహదం చేస్తుందని అన్నారు.

రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా కుల గణతో సామాజిక సమానత్వం కోసం కృషిచే స్తున్నారని ఇది బిజెపిలాంటి రాజకీయ పార్టీలకు ఇష్టంలేదని అన్నారు. తెలంగాణలోజరిగిన కులగణన దేశంలో అణగారిన వర్గాలలో ఆశలు చిగురించాయని దేశంలో అనేక ప్రాంతాల విశాల ప్రజారాశులు కులగణన డిమాండ్ చేస్తుండటంతో తెలంగాణలో జరిగిన కులగణన విశ్వసనీయతను దెబ్బతీయాలనే కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. బిసిలు, ఎస్సీలు,ఎస్టీలు ఇలాంటివారి వలలో పడకుండా వుండాలని సూచించారు. బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ జిల్లాలో కూడా ఇలాంటి సెమినార్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ సూచన మేరకు ఈ సదస్స గాంధీ భవన్‌లో నిర్వహించారని తెలిపారు. ఈనెల 17,18,19 తేదిల్లో ఉమ్మడిరంగారెడ్డి జిల్లా ట్రైబల్ ట్రైనింగ్ క్యాంప్ వికరాబాద్‌లో ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపి పోరిక బలరామ్ నాయక్ గణేష్‌నాయక్, సుభాస్‌నాయక్, లింగం నాయక్ శ్రీనునాయక్, శివనాయక్ అశోక్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న ఆయన గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఈ ప్రభుత్వం, ఆరు గ్యారంటీల గురించి ఏమైనా కొత్త విషయాలు చెబుతారేమోనని అనుకున్నా మన్నారు. గత 15నెలల పేలవమైన, అట్టర్‌ఫ్లాప్ పరిపాలన గురించి ప్రాయశ్చిత్తం చేసుకునే విధంగా ప్రసంగం ఉంటుందని భావించామని కాని ఇది గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా ఉంది తప్పా.. గవర్నర్ ప్రసం గంలా లేదన్నారు. గవర్నర్ నోటి వెంట ఒకట 'కాదు రెండు కాదు చాలా అబద్ధాలు చెప్పిం చారున్నారు. గవర్నర్ నోటివెంట అసత్యాలు పలకాల్సి రావడంపై తాము బాధపడు తున్నామని కెటిఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ స్థాయిని దిగదార్చిందన్న కెటిఆర్ రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నయని ఇప్పటికే 480 పైచీలుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. కనీసం ఒక మాట కూడా రైతులకు ఉపశమనం, భరోసా ఇచ్చేమాట గవర్నర్ నోటినుంచి రాలేదన్నారు. రాష్ట్రంలోని ఏ గ్రామంలో కూడా 25శాతం నుంచి 30శాతానికి మించి రుణమాఫీ జరుగలేదని దీనిపై పోయిన శాసనసభలో స్వేతపత్రం విడుదల చేయా లన్నారు. సెక్రటేరియట్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లిని, భయట ఏర్పాటు చేసిన రాహు ల్‌గాంధీ తండ్రి విగ్రహాన్ని మూడెళ్ల తర్వాత మూటగట్టి గాంధీభవన్‌కు పంపిస్తామని కెటిఆర్ విమర్శించారు.

**కులగణన పేరుతో బిసిలను అవమానించారు..**

బీసీలను కులగణన పేరుతో బిసిలను వంచించి , అవమానించిందని బీఆర్ఎస్ నేత కేటీఆర్ అన్నారు. ఈమాట తాము అనడం లేదని.. ఓ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అన్నారని అందుకు ఆయనను సస్పెండ్ చేశారన్నారు. "మీరు బీసీల సంఖ్య ఎలా తగ్గిస్తారు? కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సమగ్ర కుటుంబ సర్వేలో ఆనాడు 56శాతం ఉన్న బీసీలు.. ఈనాడు 46శాతం ఎట్ల అవుతారని ప్రశ్నిస్తే ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఇవాళ మేం అనడం లేదు కదా? రాష్ట్రంలో ఒక్క బీసీ సంక్షేమ సంఘం మీ లెక్కలు సరైనవని అంటుందా? ఒక్క బీసీ బిడ్డ మీ లెక్కతో ఏకీభవిస్తున్నడా? మీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలైనా ఏకీభవించే పరిస్థితి ఉందా? అంటూ కెటిఆర్ ప్రశ్నించారు.

# అసెంబ్లీ మీడియా పాయింట్

## గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ వ్యాఖ్యలు శోచనీయం

### తెలంగాణ తల్లి,రాజీవ్ విగ్రహాలను టచ్‌చేసి చూడు మేమేంటో చూపిస్తాం

**టిపిసిసి అధ్యక్షుడఉ మహేష్‌కుమాగౌడ్**

గవర్నర్ ప్రసంగంపై కేటీఆర్ ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడారని కేటీఆర్ వ్యాఖ్యలు శోచనీయమని టిపిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. ఈమేరకు అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ తెలంగాణ తల్లి, రాజీవ్ గాంధీ విగ్రహాలను టచ్ చేసి చూడండి కేటీఆర్ తామేంటో చూసిస్తామని కాంగ్రెస్ కార్యకర్తలు మిమ్మల్ని బట్టలూడదీసి కొడతారని విమర్శించారు. బిఆర్ఎస్ హయంలో అప్పటి గవర్నర్ తమిళిసైని అవమాన పరిచే విదంగా వ్యవహరించాని ఇప్పుడు అలానే చేస్తున్నారని ఇంకా వీరి అహంకారం తగ్గలేదన్నారు. గవర్నర్‌కు కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి నీ చూసి కేటీఆర్ ఓర్వలేక దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నా రన్నారు. గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ ప్రభు త్వంలో పేద ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలను ప్రతిబిం బిస్తుందన్నారు. చారిత్రాత్మక కుల సర్వేలో పాల్గొననని కేటీఆర్‌కు సర్వేపై మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన కేటీఆర్ కు బుద్ధి రాలేదని యువతను మత్తు బానిసలు చేసిన ఘనత బిఆర్ ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. అధికారం పోయిన కేటీఆర్‌లో ఇసుమంతైనా అహంకారం తగ్గలేదని క్షేత్రస్థాయిలో పర్యటిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు తెలుస్తుందన్నారు. కులగణనలో తప్పుడు లెక్కలు చెబుతున్నామని అంటున్న మీరు సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఎందుకు బయటపెట్టలేదో చెప్పాలన్నారు. కేసిఆర్ ఇప్పటికైనా ప్రతి పక్షనేతగా అసెంబ్లీకి రావడాన్ని స్వాగతిస్తున్నామని చారిత్రాత్మక నిర్ణయాలైన కుల గణన ,ఎస్సీ వర్గీకరణ చేసినందుకు అభినందించాల్సింది పోయి విమర్శలు చేయడానికి సిగ్గుపడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతోందని మీరు చేసిన అప్పులకే వడ్డీలు చెల్లించడానికి మళ్లీ అప్పులు చేయాల్సిన దుస్థితి దాపురించిందని కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన ప్రతిహామీ నిలబెట్టుకుంటామని మహేష్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు.



## కెసిఆర్ అసెంబ్లీకి రావడం.. కెటీఆర్‌కు ఇష్టంలేదేమో?

### ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ అసెంబ్లీకి రావడం ఆయన కొడుకు కేటీఆర్ ఇష్టం లేదేమోనని ఆయన రాకపోతే అసెంబ్లీలో తానే బీఆర్ఎస్ బాస్ అని ఫీలవుతున్నారుఅంటూ ప్రభుత్వం విఫ్ ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే కుట్ర చేశారని విమర్శించారు. ఇష్టానుసారంగా అసెంబ్లీలో ప్రవర్తిస్తున్నారని, తెలంగాణ సమాజం అసహ్యించుకునే విధంగా బీఆర్ఎస్ తీరు ఉందన్నారు. గవర్నర్ ప్రసంగాన్ని అగౌరవపరచడం మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రోజు అసెంబ్లీకి ప్రతిపక్ష నేత అసెంబ్లీకి వచ్చి సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు.




లిక్కర్ రాణి, కమీషన్ల కాకతీయ, కమీషన్ల కాళేశ్వరం అని మేమూ అనగలమని కౌంటర్ ఇచ్చారు. వరంగల్ ఈస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతల ప్రవర్తనలో మార్పు లేదని, అభివృద్ధిపై చర్చకు రాకుండా యూ ట్యూబ్ ఛానళ్ళు పెట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. వరంగల్ జిల్లాను ఆరు ముక్కలు చేసి అస్తవ్యస్తం చేసి 20 ఏండ్లు వెనక్కి పంపారని అన్నారు.

రాష్ట్రంలో ఈనాటి పరిస్థితులకు కారణం మీరనేనని, వరంగల్ కు పదేళ్ళలో మీరు చేసింది శూన్యమన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని అడ్డం పెట్టుకొని ప్రాంతీయతత్వం, కులతత్వం మాటలు మాట్లాడుతున్నారని చెప్పారు. విభజన హామీలు ఏం తెచ్చారో పదేళ్ళలో లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## అన్నీ అబద్ధాలే చెప్పించారు

### బిజెపి ఎమ్మెల్యేలు పాయల్‌శంకర్, దన్‌పాల్ సూర్యనారాయణ, రామారావు పటేల్

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్‌తో అన్నీ అబద్ధాలు చెప్పించిందని బిజెపి ఎమ్మెల్యేలు పాయల్‌శంకర్, దన్‌పాల్ సూర్యనారాయణ, రామా రావు పటేల్‌లే విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద వారు మాట్లాడుతూ చేయని రైతు రుణ మాఫీ చేసినట్లు అబద్ధాలు చెప్పిం చారన్నారు. మహిళా సోదరీమణులను కోటీశ్వ రులను చేశామని అబద్ధాలు చెప్పించారన్నారు. 317 జి.ఓతో ఉద్యోగులు బాధపడుతున్నారని దానిపై స్పష్టత లేదన్నారు. ఒకవైపు భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు కన్నీరు కారుస్తుంటే చేయని పనులు చేసినట్టు బద్ధాలు చెప్పించే ప్రయత్నం చేస్తున్నారు. ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో తమ పార్టీ ప్రభుత్వాన్ని తప్పకుండా ప్రశ్నిస్తుందన్నారు. తులం బం గారం, స్కూటీలు,




నిరుద్యోగ భృతి ఎంత మందికి ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం తప్ప వీళ్ల చేసిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రలో కలగం టుంది తప్ప పథకాలు, ఇచ్చిన హామీల అమలు చేయడం లేదని మండిపడ్డారు.

# వైఫల్యాలకు కారకుడు కెసిఆర్

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్

**హైదరాబాద్, మార్చి 12,ప్రభాతవార్త:** తెలంగాణలో అన్ని రకాల వైఫల్యాలకు కారణం కెసిఆర్ ఆయన రాష్ట్రంను అన్ని విధాలుగా నాశనం చేశారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి టిపిసిసి ప్రధాన కార్యదర్శి అద్దంకిదయాకర్ ఆరోపించారు. బుధవారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రి కాకపోతే తెలంగాణ రాష్ట్రం పరిస్థితి ఇలా ఉండేది కాకపోయేదని అన్నారు. మేం అధికారంలోకి వచ్చి 15నెలలు మాత్రమే అని ఆయన గుర్తుచేశారు. ఇవ్వని హామిలు కూడా నెరవేర్చామని ఆయన మాట్లాడుతున్నారని ఇచ్చిన హామిలను గాలికి ఒదిలేశారని అద్దంకి దయాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసిలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ తేవాలనే ఆలోచన మీకు రాలేదని ఆయన దుయ్యబట్టారు. ఎస్సీ వర్గీకరణ నాన్చినారని అన్నారు. మందకృష్ణమాదిగను జైలుకు పంపారని ఆరోపించారు. ఆరుగ్యారెంటీలలో ఐదు అమలు చేశామని తెలిపారు. సామాజిక మాధ్యమాలలో రేవంత్‌ను బూతులు తిట్టించి ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని చూపాలనుకుంటున్నారని ఆయన విమర్శించారు. మీపార్టీ పేరులో తెలంగాణ తొలగించుకొని తెలంగాణ అస్థిత్వం కోసం ఏ ముఖంపెట్టకొని మాట్లాడుతున్నారని నిలదీశారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్, తెలంగాణ అభివృద్ధిచేసేది కాంగ్రెస్ అని ఆయన స్పష్టం చేశారు.

# హోలీ పండుగ రోజు మద్యం షాప్‌లు బంద్

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**హైదరాబాద్, మార్చి 12 ,ప్రభాతవార్త :** నగరంలోని మద్యం ప్రియులకు మరో బ్యాడ్ న్యూస్. ఇప్పటికే రేవంత్ రెడ్డి సర్కార్.. బీర్ల ధరలు పెంచి మందుబాబులకు షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయినా సరే మందుబాబులు వెనక్కి తగ్గకుండా.. వేసవి రాకముందే బీర్లు తెగ తాగేస్తూ డిమాండ్ పెంచేస్తూ.. రాష్ట్రానికి ఆదాయాన్ని పెంచేందుకు శాయాశక్తులా ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో.. పోలీస్ శాఖ బ్యాడ్ న్యూస్ వినిపించింది. శుక్రవారం (ఈ నెల 14న) మద్యం దుకాణాలు మూసివేయాలని పోలీస్ శాఖ ఆదేశించింది. 14వ తేదీన హోలీ పండుగ సందర్భంగా.. ఈ నిర్ణయం తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పండుగ నేపథ్యంలో..14వ తేదీన ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులన్నీ బంద్ చేయాలని పోలీసులు ఆదేశించారు. ఈ మేరకు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు పలు కీలక సూచనలు, హెచ్చరికలు కూడా చేశారు. హోలీ పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా.. సమాజంలో శాంతి భద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా మద్యం దుకాణాలు మూసేయాలని వైన్స్ నిర్వాహకులకు పోలీస్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

13-3pg10.qxd:13-3pg10.qxd 01/01/01 7:45 AM Page 1



# టీమిండియాకు సవాళ్లు

## పునర్నిర్మాణంపై దృష్టి.. టెస్ట్ జట్టులో మార్పులు

## ప్రధాన కోచ్ గంభీర్‌కు ఇప్పుడే అసలు పరీక్ష



**న్యూఢిల్లీ:** రాబోయే రెండేళ్లలో భారత క్రికెట్‌లో కీలక మార్పులు జరగనున్నాయి. ఇదే సమయంలో మూడు అతి పెద్ద సవాళ్లు కూడా ఎదుర్కోవాల్సి రానుంది. ఈ నేపథ్యంలో గంభీర్‌కు అసలు ఆట ఇప్పుడే మొదలైంది. గతేడాది జులైలో రాహుల్ ద్రవిడ్ రిటైర్ అయ్యాక గంభీర్ ప్రధానకోచ్‌గా బాధ్యతలు స్వీకరించాడు. ఈ ఎనిమిది నెలల్లో ఛాంపియన్స్ ట్రోఫీ వంటి అద్భుత విజయాలతో పాటు, 6ఘోరమైన టెస్ట్ ఓటములు ఉన్నాయి. అయితే ఇప్పటివరకు కోచ్‌గా గంభీర్ మొదటి దశ ముగిసింది. గంభీర్‌కి నిజమైన పరీక్ష ఇప్పుడే ప్రారంభమవుతోంది. ప్రధానంగా ఇంగ్లండ్‌లో రాబోయే టెస్ట్‌సిరీస్, భారత్ శ్రీలంకలో 2026 టీ20 ప్రపంచ కప్, దక్షిణాఫ్రికాలో 2027 వన్డే ప్రపంచ కప్‌కు సంబంధించి కీలక మార్పులు, నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. గంభీర్ ఇప్పటికే సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలో బలమైన టి20 జట్టును నిర్మించాడు. ఎటాకింగ్ స్టైల్‌లో జట్టు అద్భుత విజయాలు నమోదు చేస్తోంది. దీంతో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా లేని లోటు కనిపించడం లేదు. అభిషేక్ శర్మ వంటి కొత్త ప్లేయర్ వెలుగులోకి వచ్చాడు. వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్‌తో బౌలింగ్ ప్రమాదకరంగా కనిపిస్తోంది. సంజుశాంసన్ ఫామ్ అందుకోవడం కలిసొచ్చే అంశం. రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్‌తో బ్యాటింగ్ డెప్త్ మరింత పెరుగుతుంది. హార్దిక్ పాండ్య, నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్, శివమ్ దూబే వంటి ఆల్ రౌండర్లు అదనపు బలంగా ఉన్నారు. అలాగే వన్డే క్రికెట్‌లో సవాళ్లు ఎదురుకానున్నాయి. దీంతో వన్డే జట్టుపై మరింత దృష్టి పెట్టాలి. రోహిత్, కోహ్లీ ప్రస్తుతానికి రిటైర్‌కావడంలేదు. కానీ 2027 నాటికి టీమ్‌ఇండియాకు కొత్త విధానం అవసరం. ఛాంపియన్స్ ట్రోఫీలో గంభీర్ నలుగురు స్పెషలిస్ట్ స్పిన్నర్లపై ఆధారపడి ప్రత్యర్థులను తక్కువ స్కోరుకు పరిమితం చేయగలిగాడు. కానీ దక్షిణాఫ్రికాలో జరిగే వన్డే ప్రపంచ కప్‌లో భారీ స్కోర్‌లు నమోదవుతాయి. 2027 ప్రపంచకప్‌లో ఆడటం గురించి ఇప్పుడే చెప్పలేనని రోహిత్ ఇప్పటికే స్పష్టం చేశాడు. దీంతో గంభీర్ బిసిసిఐ, సెలెక్టర్లను క్లియర్ రోడ్‌మ్యాప్ కోరనున్నాడు. పైగా భారతదేశ తదుపరి కెప్టెన్‌ను ఎంచుకోవడంపై మరో కీలక నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. శుభ్‌మాన్ గిల్ బలమైన వన్డే ఆటగాడు, వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. కానీ హార్దిక్ పాండ్యాకు నాయకత్వ అనుభవం ఉంది. కోచ్ వ్యూహాలను బాగా అనుసరిస్తాడు. ఆశిశ్ నెహ్రా కోచింగ్‌లో గుజరాత్ టైటాన్స్‌కి టైటిల్ అందించాడు. ఇక గంభీర్ ముందున్న అతిపెద్ద సవాలు టెస్ట్ జట్టును పునర్నిర్మించడం. ఇంగ్లాండ్‌తో కఠిన సిరీస్ రాబోతోంది. రోహిత్, జైస్వాల్, కోహ్లీ, కేఎల్ రాహుల్ ఆడితే? శుభ్‌మాన్ గిల్ పొజిషన్ ఏంటి? స్వింగ్ బౌలింగ్ కీలకమైన సిరీస్‌కు బుమ్రా, షమీ, సిరాజ్ పూర్తి ఫిట్‌నెస్‌తో ఉంటారా? వంటి అంశాలపై ఫోకస్ చేయాలి. భారత మిడిల్ ఆర్డర్ బలహీనమైన అంశం. కరుణ్ నాయర్‌కు మరో అవకాశం లభిస్తుందా లేదా శ్రేయాస్ అయ్యర్ తిరిగి జట్టులోకి రావాలా? వంటి కీలక నిర్ణయాలు గంభీర్ ముందున్నాయి.

### డబ్ల్యుపిఎల్ చివరి గ్రూప్ మ్యాచ్‌లో..

# ఫలితంలేని 'రాయల్' గెలుపు

## 11 పరుగుల తేడాతో ముంబయి ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2025లో చివరి గ్రూప్ మ్యాచ్‌లో వరుస పరాజయాలతో టోర్నీ నాకౌట్ రేసు నుండి నిష్క్రమించిన రాయల్ ఛాలెంజర్స్ ఎట్టకేలకు గెలిచింది. ముంబై వేదికగా జరిగిన ఆఖరి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై 11 పరుగుల తేడాతో బెంగుళూరు గెలుపు సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 199 పరుగుల భారీ స్కోరు సాధించింది. డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగిన బెంగుళూరు బ్యాటర్లు బ్యాటింగ్ కు స్వర్గధామమైన ఈపిచ్‌పై పరుగుల పండుగ చేసుకున్నారు. ముఖ్యంగా కెప్టెన్ స్మృతి మంధాన ఫ్యాబ్యులస్ ఫిఫ్టీ (37 బంతుల్లో 53, 6 ఫోర్లు, 3 సిక్సర్లు)తో టచ్ లోకి వచ్చి, ఫామ్‌చాటుకుంది. బౌలర్లలో హీలీ మథ్యూస్‌కు 2వికెట్లుదక్కాయి. అనంతరం ఛేదనలో ముంబై 20 ఓవర్లు ఆడి, కేవలం 9 వికెట్లకు 188 పరుగులకు పరిమితమైంది. వన్ డౌన్ బ్యాటర్ నాట్ స్కివర్ బ్రంట్ మెరుపు ఫిఫ్టీ (35 బంతుల్లో69,9 ఫోర్లు, 2 సిక్సర్లు)తో సత్తా చాటింది. బౌలర్లలో స్నేహ్ రాణా మూడు వికెట్లతో రాణించింది. ఈ మ్యాచ్‌కు ముందే నాకౌట్ రేసు నుంచి తప్పుకున్న రాయల్ ఛాలెంజర్స్ చివరి లీగ్ మ్యాచ్‌లో ఫ్రీగా ఆడింది. ముఖ్యంగా ఫామ్ కోల్పోయి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న స్మృతి తన బ్యాట్‌కు పదును పెట్టింది. ఆరంభం నుంచే బౌలర్లపై ఎదురుదాడికి దిగింది. మరో ఓపెనర్ సబ్బినేని మేఘన (13 బంతుల్లో 26, 4 ఫోర్లు, 1 సిక్సర్) తగ్గేదేలే అంటూ దూకుడుగా ఆడింది. వీరిద్దరూ 22 బంతుల్లోనే 41 పరుగులు జోడించి తుఫాన్ ఆరంభాన్నిచ్చారు. ఆ తర్వాత ఎలీస్ పెర్రీ (49 నాటౌట్) కూడా కుదురుగా ఆడటంతో ఆర్సీబీ భారీ స్కోరు దిశగా దూసుకెళ్లింది. స్మృతి, పెర్రీ జోడీ మెరుగ్గా స్ట్రైక్ రొటేట్ చేస్తూ, చకచకా పరుగులు సాధించారు. ఈక్రమంలో 35 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకున్న స్మృతి ఆ తర్వాత ఔటయ్యింది. ఆ తర్వాత వచ్చిన రిచా ఘోష్ (36), జార్జియా వారెహామ్ (31) కూడా దూకుడుగా ఆడటంతో ఆర్సీబీ భారీ స్కోరు సాధించింది. మిగతా బౌలర్లలో అమెలియా కెర్‌కు ఒక వికెట్ దక్కింది. కాగా 200 పరుగుల ఛేజింగ్ చేస్తే, నేరుగా ఫైనల్లోకి వెళతామని సమీకరణం ముందున్న వేళ, ముంబైకి ఓపెనర్లు శుభారంభాన్నివ్వ లేకపోయారు. హీలీ (19), అమెలియా (9) త్వరగా పెవిలియన్ కు చేరారు. ఈ దశలో బ్రంట్ ప్రత్యర్థి బౌలర్లపై ఎదురుదాడికి దిగి, ఒత్తిడిని పెంచింది. అయితే మరో ఎండ్‌లో తనకు సహకారం అందించే వారు కరువయ్యారు. కెప్టెన్ హర్మన్ ప్రీత్ (20)తోపాటు మిడిలార్డర్ బ్యాటర్లు విఫలం కావడంతో ముంబైకి ఓటమి తప్పలేదు. చివర్లో సజీవన్ సాజన (23 నాటౌట్) రెండు సిక్సర్లతో ఆశలు రేపినా, ఆమె ఔటవడంతో ముంబై ఆశలు ఆవిరయ్యాయి. మిగతా బౌలర్లలో కిమ్ గార్త్, పెర్రీలకు 2 వికెట్లు, హీథర్ గ్రాహమ్, జార్జియ వారెహామ్‌లకు చెరో వికెట్ లభించింది. స్నేహ్ రాణాకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ లభించింది.





### బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో..

# లక్ష్యసేన్ శుభారంభం

## మాళవిక ముందంజ.. ప్రణయ్ పరాజయం

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ తొలి రోజు భారత్‌కు మిశ్రమ ఫలితాలు దక్కాయి. తొలి రౌండ్‌లో లక్ష్యసేన్, మాళవిక బన్సోద్ విజయాలు సాధించి ముందంజవేయగా, హెచ్‌ఎస్ ప్రణయ్ పరాజయంతో ఇంటిబాట పట్టాడు. బర్మింగ్హమ్‌లో జరిగిన బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్-1000 టోర్నీ పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో ప్రపంచ 15వ ర్యాంకర్ లక్ష్యసేన్ 13-21, 21-17, 21-15తో ప్రపంచ 37వ ర్యాంకర్ లి యాంగ్ సు (చైనీస్ తైపీ)పై విజయం సాధించాడు. గంటా 15 నిమిషాల పాటు సాగిన పోరు తొలి గేమ్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన లక్ష్యసేన్ హోరా హోరీగా సాగిన రెండో గేమ్‌లో 17-17తో సమంగా ఉన్న సమయంలో చైనీస్ తైపీ షట్లర్ తప్పిదాలతో వరుస పాయింట్లు ఖాతాలో వేసుకున్నాడు. నిర్ణయాత్మక మూడో గేమ్ ఆరంభం నుంచే దూకుడు కనబర్చిన లక్ష్యసేన్. నెట్ గేమ్‌తో ప్రత్యర్థిని ఉక్కిరి బిక్కిరి చేసి 11-9తో ఆధిక్యంలోకి వెళ్లాడు. అయితే పట్టువదలని చైనీస్ తైపీ షట్లర్ 15-15తో స్కోరు సమం చేశాడు. అక్కడి నుంచి విజృంభించిన లక్ష్యసేన్ బలమైన రిటర్న్‌తో చెలరేగి వరుసగా ఆరు పాయింట్లు సాధించి ప్రిక్వార్టరుకు చేరాడు. కాగా మరో మ్యాచ్‌లో ప్రపంచ 29వ ర్యాంకర్ ప్రణయ్ 19-21, 16-21తో ప్రపంచ 17వ ర్యాంకర్ టోమా జూనియర్ పోపోవ్ (ఫ్రాన్స్) చేతిలో పరాజయం పాలయ్యాడు. 53 నిమిషాల పాటు సాగిన పోరులో ప్రణయ్ వరుస గేమ్‌ల్లో ఓడాడు. కాగా మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో రైజింగ్ స్టార్ మాళవిక బన్సోద్ 21-13, 10-21, 21-17తో జియా మిన్ యో (సింగపూర్)పైవిజయం సాధించింది. అలాగే మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో ద్వయం 20-22, 18-21తో చెన్ చెంగ్-సెయి పెయి షాన్ జంట చేతిలో ఓడింది. మిక్స్డ్ డబుల్స్‌లో సతీశ్ కుమార్ కరుణాకరన్-ఆద్య జంట 6-21, 15-21తో జిన్ వా-చెన్ ఫెంగ్ హుయి (చైనా) ద్వయం చేతిలో ఓడింది.

### ఇండియానా ఓపెన్ టెన్నిస్ టోర్నీలో..

# ప్రిక్వార్టర్స్‌కు యుకీ బాంబ్రీ జోడీ

**న్యూఢిల్లీ:** టెన్నిస్‌లో భారతదేశానికి చెందిన యుకీ భాంబ్రీ మరియు అతని సహచరుడు స్వీడన్‌కు చెందిన ఆంద్రీ గోరాన్సన్ ఇండియన్ వెల్స్ ఓపెన్‌లో పురుషుల డబుల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన పురుషుల డబుల్స్ రెండోరౌండ్‌లో బుధవారం భారత్-స్వీడిష్ ద్వయం పోలాండ్‌కు చెందిన జాన్ జెలిన్స్కి మరియు బెల్జియంకు చెందిన సాండర్ గిల్లెల జోడీని ఓడించింది. ఈ భారత, స్వీడన్ ద్వయం 36, 76 (7/5), 108తో జిలెన్స్కి (పోలండ్), సాండర్ గిల్లె (బెల్జియం) జంటను ఓడించింది. మొదటి సెట్‌ను 36 తేడాతో కోల్పోయిన తర్వాత, భాంబ్రీ మరియు గోరాన్సన్ బలమైన పునరాగమనం చేశారు, టై బ్రేకర్‌లో 108 తేడాతో విజయం సాధించి విజయాన్ని ముగించారు. కాగా అంతకుముందు, భారత టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న మరియు అతని క్రొయేషియా భాగస్వామి ఇవాన్ డోడిగ్ టోర్నమెంట్ నుండి త్వరగానే నిష్క్రమించారు. పురుషుల డబుల్స్ మొదటి రౌండ్‌లో వారు చెక్ రిపబ్లిక్‌కు చెందిన టోమాస్ మచాక్ మరియు యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన జాక్ డ్రేపర్ చేతిలో 63, 64 తేడాతో ఓడిపోయారు.

# ఐసిసి ర్యాంకింగ్స్‌లో.. దూసుకొచ్చిన రోహిత్



## మెరిసిన కుల్దీప్, జడేజా

**న్యూఢిల్లీ:** ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మూడోస్థానానికి చేరుకున్నాడు. చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో బ్యాట్‌తో రాణించిన విషయం తెలిసిందే. 76 పరుగులు చేసి టీమిండియా గెలుపులో హిట్‌మ్యాన్ కీలకపాత్ర పోషించాడు. బుధవారం విడుదలైన ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో రెండుస్థానాలు మెరుగుపరుచుకొని మూడో స్థానానికి చేరాడు. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 784 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. సీనియర్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఒక స్థానం దిగజారి ఐదోస్థానానికి చేరుకున్నాడు. ఇక శ్రేయాస్ అయ్యర్ 8వ స్థానంలో కొనసాగుతున్నాడు. వన్డే ర్యాకింగ్స్ బ్యాటింగ్ విభాగంలో టాప్ 5లో ముగ్గురు భారత ఆటగాళ్లు ఉండడం విశేషం. ఇక పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజం రెండోస్థానంలో ఉన్నాడు. కాగా బౌలర్లలో టీమిండియా స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా సైతం ర్యాంకింగ్స్‌లో మెరిశారు. కుల్దీప్ యాదవ్ రెండుస్థానాలు మెరుగుపరుచుకొని మూడో స్థానానికి చేరుకున్నాడు. రవీంద్ర జడేజా సైతం మూడు స్థానాలు మెరుగుపరుచుకొని పదో స్థానంలో నిలిచాడు. శ్రీలంకకు బౌలర్ మహీష్ తీక్షణ అగ్రస్థానంలో ఉన్నాడు. అతని ఖాతాలో 680 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. రెండో స్థానంలో న్యూజిలాండ్ కెప్టెన్ మిచేల్ శాంట్నర్ ఉండగా, కేశవ్ మహరాజ్ (సౌతాఫ్రికా), బెర్నార్డ్ మార్టినస్ స్కోల్జ్ (నమీబియా), మ్యాట్ హెన్రి (న్యూజిలాండ్), రషిద్ ఖాన్ (ఆఫ్ఘనిస్తాన్), గుడాకేష్ మోటీ (వెస్టిండిస్), షాహీన్ ఆఫ్రిది (పాకిస్తాన్) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

# వాణిజ్యం

# ఈక్విటీ ఫండ్స్‌లో 26% తగ్గిన పెట్టుబడులు

**న్యూఢిల్లీ, మార్చి 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస నష్టాలు ఎదుర్కొంటున్న తరుణంలో మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు తగ్గుముఖం పట్టాయి. జనవరితో పోలిస్తే మ్యూచువల్ ఫండ్స్‌లోకి పెట్టుబడులు 79శాతంమేర క్షీణించాయి. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులైతే 26శాతం తగ్గి రూ.29,303 కోట్లకే పరిమితమైంది. జనవరిలో ఈ మొత్తం రూ.39,687 కోట్లుగా ఉంది. ఈ మేరకు భారత మ్యూచువల్ ఫండ్ల సంఘం (యాంఫీ) ఫిబ్రవరి నెలకు సంబంధించిన గణాంకాలను బుధవారం విడుదల చేసింది. డెట్ మ్యూచువల్ ఫండ్స్‌లో జనవరిలో అత్యధికంగా రూ.1.28లక్షల కోట్ల పెట్టుబడులు రాగా, ఫిబ్రవరి నెలలో తిరోగమనం కనిపించింది. ఈ కేటగిరీ నుంచి రూ.6,525 కోట్ల మేర పెట్టుబడులు తరలిపోయాయి. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ కేటగిరీలోని 11 ఫండ్స్‌లో సెక్టోరల్/థీమాటిక్ ఫండ్స్ అత్యధికంగారూ.5,711 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాయి. ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్‌లోకి రూ.5,104 కోట్ల ఫండ్స్ తరలివచ్చినట్లు యాంఫీ డేటా పేర్కొంది. డివిడెండ్ ఈల్డ్ ఫండ్స్‌లోకి కనిష్ఠంగా రూ.68.75కోట్లు మాత్రమే వచ్చాయి. ఫోకస్డ్ ఫండ్స్‌లో మాత్రం కొద్ది మొత్తంలో పెట్టుబడులు పెరిగాయి. స్మాల్‌క్యాప్ ఫండ్స్‌లో పెట్టుబడులు 35 శాతం తగ్గాయి. జనవరిలో రూ.5,720 కోట్లుగా ఉన్న ఈ మొత్తం ఫిబ్రవరిలో రూ.3,722 కోట్లకు చేరింది. మిడ్‌క్యాప్ ఫండ్స్‌లోనూ 34శాతం క్షీణత నమోదైంది. రూ.5,147 కోట్ల నుంచి రూ.3,406 కోట్లకు తగ్గింది. లిక్విడిటీ ఫండ్స్ మినహా డెట్ మ్యూచువల్ ఫండ్స్ కేటగిరీ దాదాపు అన్ని ఫండ్స్ లోనూ ఫిబ్రవరి నెలలో పెట్టుబడులో క్షీణత నమోదైంది. మ్యూచువల్ ఫండ్స్ ఇండస్ట్రీ పరిధిలో ఉన్న ఎయుఎం 4శాతం క్షీణించి రూ.64.26 లక్షల కోట్లకు చేరింది. క్రమానుగత పెట్టుబడి విధానంలో పెట్టుబడులు కూడా 2శాతం క్షీణించి మూడు నెలల కనిష్టానికి చేరాయి. జనవరిలో రూ.26,400 కోట్లుగా ఉన్న సిప్ పెట్టుబడులు ఫిబ్రవరిలో రూ.25,999కు తగ్గుముఖం పట్టాయి.



# ఫుడ్ డెలివరీలోకి 'ర్యాపిడో'!

**ముంబై, మార్చి 12:** ఫుడ్ డెలివరీ విభాగం ఊపందుకుంటోంది. నచ్చిన ఆహార పదార్థాలను నిమిషాల్లోనే ఇంటికి తెచ్చి ఇస్తుండడంతో వీటికి ఆదరణ పెరుగుతోంది. ఇప్పటికే ఈ విభాగంలో ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థలైన స్విగ్గీ, జొమాటో రాణిస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రముఖ క్యాబ్ బుకింగ్ సేవల సంస్థ ర్యాపిడో ఈ తరహా సేవల్ని అందించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఫుడ్ డెలివరీ విభాగంలో ప్రస్తుతం స్విగ్గీ, జొమాటో రెండు సంస్థలే ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. దీంతో ఈ విభాగంలో గట్టి పోటీ ఇచ్చేందుకు ర్యాపిడో ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఫుడ్ డెలివరీలు అందించేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. అందులో భాగంగానే పలు రెస్టారెంట్ల నిర్వాహకులతో సంస్థ ప్రతినిధులు భేటీ అయినట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లలో అమలు చేస్తున్న కమిషన్ విధానాన్ని సవాలు చేసే లక్ష్యంతో వ్యాపార ప్రణాళికపై కసరత్తు చేస్తోంది. 2015లో ర్యాపిడో క్యాబ్ బుకింగ్ సేవల్ని ప్రారంభించింది. దశాబ్దం కంటే తక్కువ సమయంలో దేశంలోని రైడ్ షేరింగ్‌లో రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది. కంపెనీ ఇప్పటికే తన ద్విచక్ర వాహన సేవలను ఉపయోగించి వ్యక్తిగత రెస్టారెంట్లకు డెలివరీ సేవల్ని అందిస్తోంది. ఇప్పటికే 100 నగరాల్లో ర్యాపిడో సేవల్ని అందిస్తోంది. 2025 నాటికి దేశవ్యాప్తంగా 500 నగరాలకు తన సేవల్ని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.




# స్టార్ లింక్‌తో జియో డీల్

**న్యూఢిల్లీ, మార్చి 12:** ఎలాన్ మస్క్‌కు చెందిన ఏరోస్పేస్ కంపెనీ స్పేస్‌ఎక్స్‌తో రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన డిజిటల్ సంస్థ జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ జట్టు కట్టింది. స్పేస్‌ఎక్స్‌కు పూర్తిస్థాయి అనుబంధ సంస్థగా ఉన్న స్టార్‌లింక్ సర్వీసెస్, శాటిలైట్ ఆధారిత టెలికం సేవలను అందిస్తోంది. వినియోగదార్లకు అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు అందించే దిశగా ఎయిర్‌టెల్ ఇప్పటికే భాగస్వామ్యం కుదుర్చుకోగా, తాజాగా జియో అదే బాటలో నడిచింది. భారత్‌లోనూ స్టార్‌లింక్‌కు అనుమతులు లభించిన తర్వాత ఈ రెండు సంస్థలు ఆ సేవలను అందుబాటులోకి తేనున్నాయి. ఈ ఒప్పందం గురించి జియో నుంచి ప్రకటన వెలువడింది. అందరికీ బ్రాడ్‌బ్యాంక్ కనెక్టివిటీ అందేలా చూసేందుకు ఈ భాగస్వామ్యం ఒక కీలక అడుగు. జియో బ్రాడ్‌బ్యాండ్ వ్యవస్థతో స్టార్‌లింక్‌ను అనుసంధానించడం ద్వారా మా పరిధిని మరింత విస్తరించనున్నాం. ఈ ఒప్పందం ఎఐ ఆధారిత యుగంలో హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ విశ్వసనీయతను పెంచనుంది అని పేర్కొంది. జియో తన రిటైల్ అవుట్‌లెట్లు, ఆన్‌లైన్ వేదికగా స్టార్‌లింక్ సేవలు అందుబాటులోకి తేనుంది. ఈ రెండు కంపెనీలు పరస్పరం తమ ప్రయోజనాలను అందిపుచ్చుకొని ముందుకు సాగనున్నాయని తన ప్రకటనలో పేర్కొంది. ఇక స్టార్‌లింక్‌తో ఒప్పందంపై స్పందించిన ఎయిర్‌టెల్, భారత్‌లోని తమ కస్టమర్లకు స్టార్‌లింక్ సేవలను అందించేందుకు స్పేస్‌ఎక్స్‌తో కలిసి పనిచేయడం మైలురాయిగా అభివర్ణించింది. అత్యాధునిక శాటిలైట్ కనెక్టివిటీని అందించేందుకు కంపెనీ కట్టుబడి ఉందని తెలిపింది. ఈ ఒప్పందం ద్వారా ప్రపంచ స్థాయి హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలను అనుసంధానించే అవకాశాలను ఈ కంపెనీలు అన్వేషిస్తాయి. అలాగే స్టార్ లింక్ ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ విస్తరణ, నెట్‌వర్క్ సామర్థ్యాల పెంపుపై పని చేస్తుంది.




# స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 12:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, ఐటి స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలను పడేశాయి. అమెరికాలో వృద్ధి నెమ్మదించడం, ఆర్థిక మాంద్యానికి దారి తీస్తుందనే భయాల నేపథ్యంలో దేశీయ ఐటి స్టాక్స్ బుధవారం అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ఇన్ఫోసిస్, టిసిఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అదే సమయంలో హెచ్‌డిఎఫ్‌సి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు యాజమాన్యం నుంచి ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని పాదుగొల్పే ప్రకటనలు రావడంతో మంగళవారం భారీగా పతనమైన బ్యాంకు షేర్లు, బుధవారం 5శాతం మేర రాణించాయి. చివరికి సెన్సెక్స్ 72.56 పాయింట్లు నష్టపోయి 74,029.76 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 27.40 పాయింట్లు నష్టపోయి 22,470.50 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మార కంలో రూపాయి విలువ రూ.87.21గా ఉంది. ఇన్ఫోసిస్, టెక్‌మహీంద్రా, నెస్లే ఇండియా, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.



# ఐపిఒకు 'బోట్' ఆడియో

**ముంబై, మార్చి 12:** గడచిన కొన్ని నెలలుగా దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ ఒడిదొడు కులతో పతనాన్ని చూస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రస్తుతం ఐపీవోల రాక స్టాక్ మార్కెట్లలో దాదాపుగా నిలిచిపోయింది. అయితే ప్రముఖ ఆడియో బ్రాండ్ బోట్ తన నూతన ఆర్థిక అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోంది. సంస్థ త్వరలోనే సుమారు రూ.2,000 కోట్లు నిధులు సంపాదించేందుకు ఐపీవోను మార్కెట్‌లో ఫ్లోట్ చేయాలని చూస్తోంది. దీని ద్వారా సంస్థ తన వ్యాపార విస్తరణ, ఉత్పత్తి అభివృద్ధి, నూతన మార్కెట్లలో పెరుగుదల ప్రాధాన్యతను పొందగలుగుతుంది. మార్కెట్‌లో తన భాగస్వామ్యాన్ని మరింత విస్తరించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఐపీవో సొమ్ము సంస్థకు వృద్ధి, వ్యాపార విస్తరణ, కొత్త ఉత్పత్తుల తయారీ, ఆర్‌అండ్‌డితోపాటు దేశీయఅంతర్జాతీయ మార్కెట్లలో తమ ఉత్పత్తులను మరింత ప్రోత్సహిం చేందుకు ఉపయోగపడతాయి. బోట్ 2016లో ప్రధానంగా యువతను టార్గెట్ చేస్తూ మొదలైన భారతీయ ఆడియో బ్రాండ్. ఈ సంస్థ తన వాయిస్ ఉత్పత్తులతో విపరీతమైన ఆదరణ పొందింది. ప్రధానంగా బ్లూటూత్ హెడ్‌ఫోన్లు, ఇయర్‌ఫోన్లు, పోర్టబుల్ స్పీకర్లు, పవర్ బ్యాంకులు వంటి ప్రముఖ ఆడియో ఉత్పత్తుల పోర్ట్ ఫోలియోను కలిగి ఉంది. తక్కువ ధరలో అధిక నాణ్యతను అందించడం ద్వారా దేశంలో పెద్ద స్థాయి వినియోగదారులను ఆకర్షించింది. స్వదేశీ బ్రాండ్‌గా పుట్టినప్పటికీ ప్రస్తుతం.. ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. యువత, సంగీత ప్రేమికుల మధ్య బోట్ బ్రాండ్ ఒక గుర్తింపును పొందింది. బోట్ ఐపీవోతో బహుళ మార్కెట్ పెట్టుబడులను ఆకర్షించగలదు. ఇండియన్ స్టాక్ మార్కెట్‌లో ఇప్పటికే ఎంతో మంది పెద్ద సంస్థలు ప్రాముఖ్యమైన స్థానాన్ని సంపాదించాయి. బోట్ కూడా ఈ ఐపీవోతో ఇప్పుడు ఒక ప్రధాన చర్చనీయాంశంగా మారింది. సంస్థ ఈ ఐపీవోను 2025లో ప్రారంభిం చవచ్చని తెలుస్తోంది. ఈ ఐపీవో ద్వారా వచ్చిన నిధులు అనేక వ్యాపార విస్తరణ ప్రణాళిక లకు ఉపయోగపడతాయని తెలుస్తోంది. మొట్టమొదటి దశలోనే తన వినియోగదారులకు అనేక ట్రెండ్‌స్టింగ్ ఉత్పత్తులను అందించింది. తక్కువ ధరలో ఉన్న ఉత్పత్తులు, అధిక నాణ్యతతో కూడుకున్న వినియోగదారుల అవసరాలను తీర్చింది. ఈక్రమంలోనే బ్రాండ్ తన వినియోగదారులకు హైఫై ఆడియో ఉత్పత్తులను, సమర్థవంతమైన ధరల్లో అందిస్తూ చరిత్ర సృష్టించింది. 2023-24లో బోట్ 60శాతం నికర లాభాన్ని నమోదు చేసింది.




# ఎల్‌ఐసిలో వాటా విక్రయానికి కేంద్రం రెడీ!

**ముంబై, మార్చి 12:** ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్‌ఐసిలో వాటాను విక్రయించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సంస్థలో 2-3శాతం వాటాను విక్రయించాలని యోచిస్తోంది. 2027 నాటికి పబ్లిక్ షేర్ హోల్డింగ్‌ను 10శాతానికి చేర్చాలని ప్రణాళికలో భాగంగా ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. సెబి నిబంధనల ప్రకారం, 2027 నాటికి ఎల్‌ఐసి తప్పనిసరిగా పబ్లిక్ షేర్ హోల్డింగ్‌ను 10 శాతానికి చేర్చాల్సి ఉంది. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే సంస్థలో 2-3శాతం వాటాను విక్రయించాల్సి ఉంటుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్‌లో సానుకూల పరిస్థితులను బట్టి బీమా సంస్థలో వాటాను విక్రయించేందుకు కేంద్రం భావిస్తోందని తెలిసింది. ఈ వాటా విక్రయాన్ని బహుళ చిన్న విడతలుగా అమలు చేయొచ్చని పలు నివేదికలు పేర్కొంటు న్నాయి. 2022 మే నెలలో ఎల్‌ఐసి లిస్టింగ్‌కు వచ్చిన విషయం విదితమే. ఎల్‌ఐసిలో 3.5శాతం వాటాకు సమానమైన రూ.22.13కోట్ల షేర్లనుప్రభుత్వం ఐపిఒ రూపంలో విక్రయించింది. ప్రస్తుతం ప్రభుత్వానికి ఎల్‌ఐసి 96.5 శాతం వాటా ఉంది. 2-3శాతం వాటా విక్రయం ద్వారా రూ.9,500 కోట్ల నుంచి రూ.14,500 కోట్ల వరకు నిధుల్ని సమకూర్చుకొనే అవకాశం ఉంది. 2024 మే నాటికి ఎల్‌ఐసి కనీస పబ్లిక్ వాటా 10శాతానికి చేర్చాలని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) ఆదేశించింది. ఆ తర్వాత ఆ గడువును 2027 మే 16కి పొడిగించింది. ప్రస్తుతం ఎల్‌ఐసి మార్కెట్ విలువ సుమారు రూ.4.8లక్షల కోట్లుగా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps